




సమాజ హితం - మా అభిమతం

www.arunaprabha.com

# అరుణ ప్రభ

ARUNAPRABHA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

RNI NO. TEL TEL/2023/89778








రంగారెడ్డి - హైదరాబాద్ సంపుటి : 04 సంచిక : 196 పేజిలు : 12, వెల రూ. 5/- సోమవారం, సెప్టెంబరు 7, 2026

PUBLISHED FROM RANGAREDDY, HYDERABAD. CIRCULATED BY : RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD, CHITTOOR, VISAKHAPATNAM, SRIKAKULAM, ELURU, ONGOLE, VIJAYAWADA, SPSR NELLORE, PRAKASHAM, GUNTUR, KURNOOL, KADAPA


# పోరాటాలకు బీఆర్ఎస్ సిద్ధం

కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై ప్రజల్లో అసంతృప్తి ఉందని కేసీఆర్ వ్యాఖ్య

బీఆర్ఎస్ బలంగా తిరిగి వస్తుందంటూ ధీమా

నేతలు, కార్యకర్తలు నిరంతరం ప్రజల్లో ఉండాలని అధినేత దిశానిర్దేశం

సాగునీటి సమస్యలపై భారీ ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపు

కాళేశ్వరం, పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టులపై ప్రభుత్వాన్ని నిలదీయాలని సూచన

ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉద్యోగాలు, తాగునీరు, ఉద్యోగుల సమస్యలపై పోరాటం

అసెంబ్లీ, మండలిలో ప్రజా సమస్యలపై బలంగా గళం వినిపించాలని ఆదేశం



హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ తిరిగి బలమైన శక్తిగా ఎదుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. అయితే ఈ పరిస్థితులను చూసి పార్టీ నేతలు, కార్యకర్తలు విశ్రాంతి తీసుకోకుండా నిరంతరం ప్రజల్లో ఉండాలని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై పోరాటాలను మరింత ఉధృతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఎర్రవెల్లిలో నిర్వహించిన బీఆర్ఎస్ఎల్పీ సంయుక్త సమావేశంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. దాదాపు 3 గంటలపాటు సాగిన సమావేశంలో అసెంబ్లీ వర్షాకాల సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంతో పాటు రాష్ట్రంలోని ప్రధాన సమస్యలపై చర్చించారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ అభివృద్ధి ముందుకు సాగడం లేదని కేసీఆర్ విమర్శించారు. రాష్ట్రం ప్రగతి బాటలో కాకుండా వెనుకబడే దిశగా వెళ్తోందని ఆరోపించారు. ప్రజా సమస్యలపై చర్చించాల్సిన శాసనసభలో నిర్మాణాత్మక చర్చలకు బదులుగా వ్యక్తిగత విమర్శలకు ప్రాధాన్యం పెరిగిందని వ్యాఖ్యానించారు. ప్రతిపక్షంగా బీఆర్ఎస్ ప్రజల తరఫున బలంగా నిలవాలని, శాసనసభతో పాటు శాసనమండలిలో ప్రతి అంశంపై పార్టీ సభ్యులు చురుగ్గా పాల్గొనాలని సూచించారు. ప్రజల సమస్యలే పార్టీ ప్రధాన ఎజెండాగా ఉండాలని స్పష్టం చేశారు. సాగునీటి అంశాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని కేసీఆర్ పార్టీ నేతలకు సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో జాతీయ డ్యామ్ భద్రతా సంస్థ సూచనలు ఉన్నప్పటికీ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదని ఆయన ఆరోపించారు. మేడిగడ్డ వద్ద అవసరమైన మరమ్మతులు చేపట్టి ప్రాజెక్టును వినియోగంలోకి తీసుకొస్తే అనేక జిల్లాల రైతాంగానికి ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల్లో నీటి లభ్యత ఉన్నప్పటికీ తెలంగాణ పంటలకు నీటిని విడుదల చేయడం లేదని విమర్శించారు. పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని కూడా ప్రభుత్వం ముందుకు తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. సాగునీటి విషయంలో ప్రభుత్వం ఇదే వైఖరిని కొనసాగిస్తే రైతులు, పార్టీ కార్యకర్తలతో కలిసి ప్రత్యక్ష ఉద్యమానికి దిగుతానని కేసీఆర్ హెచ్చరించారు. ఈ అంశంపై మరోసారి పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. దీంతో బీఆర్ఎస్ రాజకీయ కార్యక్రమాల్లో సాగునీటి సమస్యలు ప్రధాన అంశంగా మారనున్నాయి. విద్య, ఉద్యోగ రంగాలపైనా ప్రభుత్వాన్ని నిలదీయాలని కేసీఆర్ సూచించారు. పేద విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ అసెంబ్లీలో విద్యార్థుల తరఫున గళం వినిపించాలని ఆదేశించారు. పాలిటెక్నిక్ విద్యకు సంబంధించిన జీవో 97పై ప్రభుత్వ వైఖరిని ప్రశ్నించాలని సూచించారు. ఎన్నికల సమయంలో ఉద్యోగాల భర్తీపై ఇచ్చిన హామీలను గుర్తుచేస్తూ జాబ్ క్యాలెండర్, ఉద్యోగ నోటిఫికేషన్ల విషయంలో ప్రభుత్వం ఎందుకు వెనుకబడిందో నిలదీయాలని పార్టీ సభ్యులకు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల నిర్వహణ, విద్యార్థులు, బాలికలకు సంబంధించిన సమస్యలపైనా ప్రభుత్వం సమాధానం చెప్పేలా చేయాలని సూచించారు. పేదలు, మధ్యతరగతి ప్రజల పట్టా భూములను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చిన అంశాన్ని కూడా ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ప్రజలకు సంబంధించిన భూముల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. తాగునీరు, విద్యుత్, ఉద్యోగుల సమస్యలపైనా బీఆర్ఎస్ పోరాటం చేయాలని కేసీఆర్ సూచించారు. మిషన్ భగీరథ వ్యవస్థను ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, దీంతో తాగునీటి సమస్యలు పెరిగాయని

(మిగతా 2వ పేజీలో)



# పదవికి రాజీనామా చేయండి

## అసెంబ్లీకి రాని కేసీఆర్ ప్రధాన ప్రతిపక్ష నేతగా కొనసాగడం సరికాదు: మహేశ్‌గౌడ్

బాధ్యతాయుతమైన ప్రతిపక్ష నేత పదవిని అపహాస్యం చేయొద్దని హితవు

ప్రజల సొమ్ముతో జీతం తీసుకుంటూ ఫామ్‌హౌస్‌కే పరిమితం కావొద్దని విమర్శ

అధికారం, పదవులు శాశ్వతం కావని వ్యాఖ్య

తప్పులు జరిగితే సరిదిద్దుకుంటాం.. అసత్య ప్రచారం మాత్రం తగదని స్పష్టం

కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు కనిపిస్తోందని వెల్లడి

ఇందిరాపార్కు వద్ద టీపీసీసీ ఆధ్వర్యంలో మహాధర్నా

హైదరాబాద్: ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్న బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్‌రావు అసెంబ్లీకి హాజరు కాకుండా పదవిలో కొనసాగడం సరికాదని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బి. మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రధాన ప్రతిపక్ష నేత పదవికి ఎంతో ప్రాధాన్యం, గౌరవం ఉంటు ందని, ఆ బాధ్యతను అపహాస్యం చేయవద్దని సూచి ంచారు. ప్రభుత్వ జీతం తీసుకుంటూ ఫామ్‌హౌస్‌కే పరిమితం కావడం సరికాదని విమర్శించారు. కేసీఆర్ వెంటనే తన ప్రధాన ప్రతిపక్ష నేత పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్‌తో ఆదివారం టీపీసీసీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద మహాధర్నా నిర్వహించారు. బీసీ సంక్షేమ శాఖ సలహాదారు, మాజీ ఎంపీ వి. హనుమంతరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజహరుద్దీన్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, వివేక్, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, అనిల్‌కుమార్‌యాదవ్, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్లు జగ్గారెడ్డి, అంజన్‌కుమా ర్‌యాదవ్‌తో పాటు పలువురు డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మన్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు

(మిగతా 2వ పేజీలో)

# నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు



22ఏ భూముల అంశంపైనే అధికార, విపక్షాల మధ్య ప్రధాన పోరు

వెయ్యి రోజుల పాలనపై ప్రభుత్వాన్ని నిలదీయనున్న భారాస, భాజపా

సంక్షేమం, అభివృద్ధి గణాంకాలతో ఎదురుదాడికి కాంగ్రెస్ వ్యూహం

ఫీజు రీయింబర్స్‌మెంట్, సాగునీరు, నిరుద్యోగ సమస్యలపై విపక్షాల గళం

4 నుంచి 6 రోజుల పాటు సమావేశాలు జరిగే అవకాశం

# ధర్నాలు మాని అసెంబ్లీకి రండి.. సమాధానం చెప్పేందుకు మేం సిద్ధం: శ్రీధర్‌బాబు

ఎన్నికల్లో ఇచ్చిన ప్రతిఒక్క హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుంటోందని వెల్లడి

బీఆర్ఎస్ పాలనలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని విమర్శ





## ఢిల్లీలో కుప్పకూలిన ఐదంతస్తుల భవనం.. ముగ్గురి మృతి

ఢిల్లీలోని సత్య నికేతన్‌లో ఘోర ప్రమాదం

ఈ ప్రమాదంలో ముగ్గురు మరణించగా, పలువురిని కాపాడిన సహాయక బృందాలు

మరమ్మతు పనులు చేస్తుండగా పాత భవనం కూలిపోయినట్లు వెల్లడి

ప్రభుత్వ నిర్లక్ష్యంపై విపక్షాలు ఆగ్రహం, ఉన్నతస్థాయి విచారణకు డిమాండ్

శిథిలాల కింద పలువురు విద్యార్థులు చిక్కుకున్నట్లు అనుమానాలు



## హైదరాబాద్ విషప్రయోగం కేసు

# యూకే ఫార్మసిస్ట్ అప్పగింతకు లండన్ కోర్టు గ్రీన్ సిగ్నల్

మాజీ భార్య కుటుంబంపై విషప్రయోగం కేసులో కీలక పరిణామం

ప్రధాన నిందితుడు, యూకే ఫార్మసిస్ట్ అజిత్ కుమార్‌ను భారత్‌కు అప్పగించాలి

ఈ మేరకు లండన్‌లోని వెస్ట్‌మినిస్టర్ కోర్టు ఆదేశాలు జారీ

ఆహారంలో ఆర్సెనిక్ కలిపి అత్త మృతికి కారణమయ్యాడన్న ఆరోపణలు

హైదరాబాద్ : హైదరాబాద్‌లోని మియాపూర్‌లో మూడేళ్ల క్రితం జరిగిన సంచలన విషప్రయోగం కేసులో కీలక మలుపు చోటుచేసుకుంది. మాజీ భార్య కుటుంబాన్ని అంతమొందించేందుకు కుట్ర పన్ని, అత్త మృతికి కారణమయ్యాడన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న యూకే ఫార్మసిస్ట్ అజిత్ కుమార్ ముప్పారపు (46)ను భారత్‌కు అప్పగించేందుకు లండన్‌లోని వెస్ట్‌మినిస్టర్ మేజిస్ట్రేట్ కోర్టు అనుమతి ఇచ్చింది. భారత సంతతికి చెందిన యూకే పౌరుడైన అజిత్ కుమార్ నుంచి విడాకులు కోరుతూ అతడి భార్య

## హైదరాబాద్‌లో ట్రాన్స్‌జెండర్ల ఆగడాలపై

# డీజీపీ సీవీ ఆనంద్ సీరియస్

ట్రాన్స్‌జెండర్ల బలవంతపు వసూళ్లపై స్పెషల్ డ్రైవ్‌కు డీజీపీ ఆదేశం

గతంలోనూ ఇలాంటి దందాలను అరికట్టామని వెల్లడి

చింతల్‌లో గృహప్రవేశం వద్ద రూ. 50 వేలు డిమాండ్ చేసిన ఘటన వైరల్

ప్రభుత్వ ప్రోత్సాహంతో పలువురు ట్రాన్స్‌జెండర్లు మంచి పేరు తెచ్చుకున్నారని ప్రశంస

అన్ని కమిషనరేట్ల పరిధిలో తనిఖీలు చేపట్టాలని పోలీసులకు సూచన





# కవితపై సోషల్ మీడియాలో కానిస్టేబుల్ అనుచిత వ్యాఖ్యలు

కేవలం సస్పెండ్ చేసి సరిపెట్టారని కవిత మండిపాటు

కఠిన చర్యలు తీసుకోకపోతే ప్రభుత్వ పరువు తీస్తానని హెచ్చరిక

అరుణ ప్రభ
ARUNAPRABHA TELUGU DAILY
సోమవారం, సెప్టెంబరు 7, 2026

# నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు



హైదరాబాద్: తెలంగాణ శాసనసభ, శాసనమండలి సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. వెయ్యి రోజుల ప్రజాపాలన పూర్తయిన నేపథ్యంలో అధికార, ప్రతిపక్షాల మధ్య వాడీవేడి చర్చలకు సభ వేదిక కానుంది. ప్రభుత్వం తన పాలనలో సాధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించేందుకు సిద్ధమవుతుండగా.. భారాస, భాజపా మాత్రం ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు వ్యూహాలు సిద్ధం చేసుకుంటున్నాయి. ముఖ్యంగా ఇటీవల చర్చనీయాంశంగా మారిన 22ఏ నిషేధిత భూముల వ్యవహారమే సమావేశాల్లో కీలక అంశంగా మారే అవకాశముంది. ఈ అంశంపై అధికార, ప్రతిపక్షాలు ఇప్పటికే పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్న నేపథ్యంలో సభలో దీనిపై సుదీర్ఘ చర్చ జరిగే అవకాశం కనిపిస్తోంది. తొలిరోజు సమావేశాల ప్రారంభానికి ముందు కొత్తగా నిర్మించిన సెంట్రల్ హాల్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ఉదయం 9 గంటలకు ప్రారంభించనున్నారు. మాజీ స్పీకర్, దివంగత నేత దుద్దిళ్ల శ్రీపాదరావు పేరును దీనికి పెట్టారు. అనంతరం ఉదయం 10 గంటలకు శాసనసభ, శాసనమండలి సమావేశాలు ప్రారంభమవుతాయి. తొలి రోజు ఇరుసభల్లో ప్రశ్నోత్తరాల కార్యక్రమం నిర్వహించనున్నారు. తెలంగాణ సమగ్ర శిక్షణ, పీఎం స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా, మెట్రో రైలుకు సంబంధించిన ఆడిట్ నివేదికలను సభ ముందుంచనున్నారు. అనంతరం ఉభయసభలు వాయిదా పడతాయి. తర్వాత శాసనసభ, శాసనమండలికి సంబంధించిన బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశాలు విడివిడిగా జరగనున్నాయి. సభలను ఎన్ని రోజులు నిర్వహించాలి, ఏయే అంశాలను చర్చించాలి అనే విషయాలపై ఈ సమావేశాల్లో నిర్ణయం తీసుకోనున్నారు. ప్రస్తుత సమాచారం ప్రకారం సమావేశాలు 4 నుంచి 6 రోజుల పాటు జరిగే అవకాశం ఉంది. చర్చించాల్సిన అంశాల ప్రాధాన్యాన్ని బట్టి ఈ గడువును మరింత పొడిగించే అవకాశమూ ఉంటుంది.

### 22ఏపై కాంగ్రెస్ ఎదురుదాడి

ప్రభుత్వం ప్రధానంగా 22ఏ భూముల వ్యవహారంపైనే దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలకు వాస్తవాలు, గణాంకాలతో సమాధానం ఇవ్వాలని కాంగ్రెస్ వ్యూహం రూపొందిస్తోంది. ఈ సమస్య గత ప్రభుత్వ హయాంలోనే ఉందని ఆధారాలతో సహా సభలో వివరించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు సమాచారం. వెయ్యి రోజుల పాలనలో చేపట్టిన సంక్షేమ పథకాలు, వాటి ద్వారా ప్రజలకు కలిగిన ప్రయోజనాలు, నిధుల వినియోగం, అభివృద్ధి కార్యక్రమాలను కూడా సభ వేదికగా ప్రజలకు వివరించనున్నారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలను పార్టీలకు అతీతంగా అర్హులైన పేదలకు అందిస్తున్నామని ప్రధానంగా ప్రస్తావించనున్నట్లు తెలుస్తోంది.

### వైఫల్యాలే భారాస అస్త్రాలు

మరోవైపు వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలకూ అన్యాయం జరిగిందనే అంశాన్ని భారాస ప్రధాన అస్త్రంగా చేసుకోనుంది. విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, రైతులు, మహిళలు, దళితులు, గిరిజనులు, బీసీలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీయాలని నిర్ణయించింది. ప్రజా సమస్యలపై సమగ్ర చర్చకు ఎక్కువ రోజుల పాటు సభను నిర్వహించాలని డిమాండ్ చేయనుంది. సాగునీటి ప్రాజెక్టులు, 22ఏ భూముల నిషేధం, నిరుద్యోగం, విద్యార్థుల సమస్యలు తదితర అంశాలను సభలో ప్రస్తావించేందుకు ఆ పార్టీ సభ్యులు సిద్ధమవుతున్నారు.

### ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై భాజపా

భాజపా కూడా 22ఏ నిషేధిత భూముల సమస్యతో పాటు ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశాన్ని ప్రధానంగా లేవనెత్తనుంది. నిషేధిత జాబితాలో భూములు చేరడంతో రైతులు, సామాన్యులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సభ దృష్టికి తీసుకురావాలని పార్టీ సభ్యులు భావిస్తున్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ సకాలంలో అందకపోవడంతో వారి కుటుంబాలపై ఆర్థిక భారం పడుతోందని ప్రభుత్వాన్ని ప్రశ్నించనున్నారు. ఆరు గ్యారంటీల అమలు తీరుపైనా నిలదీయాలని నిర్ణయించారు. కనీసం 15 రోజులపాటు సమావేశాలు నిర్వహించాలని భాజపా డిమాండ్ చేయనుంది. మొత్తంగా ఈ సమావేశాల్లో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం తీవ్రస్థాయికి చేరే అవకాశం ఉంది. ఒకవైపు వెయ్యి రోజుల పాలనలో సాధించిన ప్రగతిని ప్రజల ముందు ఉంచేందుకు ప్రభుత్వం సిద్ధమవుతుండగా.. మరోవైపు అదే కాలంలో జరిగిన వైఫల్యాలను ఎత్తిచూపుతూ భారాస, భాజపా ఎదురుదాడికి సిద్ధమవుతున్నాయి. దీంతో 22ఏ భూముల వ్యవహారం, సంక్షేమ పథకాల అమలు, హామీలు, సాగునీరు, విద్యార్థులు, నిరుద్యోగులు, రైతుల సమస్యలపై సభలో కీలక చర్చ జరిగే అవకాశముంది.

## హైదరాబాద్ మెట్రోకు కొత్త కోచ్‌లు.. తెరపైకి వచ్చిన సాంకేతిక సమస్య

హైదరాబాద్ నగరంలో రోజురోజుకూ పెరుగుతున్న ప్రయాణికుల రద్దీని తట్టుకునేందుకు మెట్రో రైలు వ్యవస్థలో అదనపు కోచ్‌లను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావిస్తుండగా, ఈ ప్రక్రియలో ఒక కీలకమైన సాంకేతిక సవాలు ఎదురైంది. కొత్తగా కొనుగోలు చేసే కోచ్‌లను పాత సిగ్నలింగ్ వ్యవస్థకు అనుగుణంగా తయారు చేయాలా? లేక మొత్తం సిగ్నలింగ్, ట్రైన్ కంట్రోల్ వ్యవస్థనే ఆధునికీకరించాలా? అనే అంశంపై తీవ్రంగా చర్చ జరుగుతోంది. అయితే, ప్రస్తుత వ్యవస్థను పూర్తిగా ఆధునికీకరించడమే దీర్ఘకాలంలో ప్రయోజనకరమని ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ (డీఎంఆర్‌సీ) నిపుణులు సూచించినట్లు తెలిసింది. ప్రస్తుతం హైదరాబాద్ మెట్రోలో 57 రైలు సెట్లు అందుబాటులో ఉన్నాయి. ఒక్కో రైలులో మూడు కోచ్‌లు ఉంటాయి. ఉదయం, సాయంత్రం వేళల్లో కార్యాలయాలకు వెళ్లే వారి సంఖ్య భారీగా పెరగడంతో ఈ రైళ్లు ఏమాత్రం సరిపోవడం లేదు. ఈ నేపథ్యంలో ప్రయాణికుల ఇబ్బందులను తగ్గించేందుకు 60 కొత్త కోచ్‌లు, అంటే 10 కొత్త మూడు కోచ్‌ల ట్రైన్ సెట్లను కొనుగోలు చేయాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది.

## హైదరాబాద్ విషప్రయోగం కేసు
## యూకే ఫార్మసిస్ట్ అప్పగింతకు లండన్ కోర్టు గ్రీన్ సిగ్నల్

చెందిన యూకే పౌరుడైన అజిత్ కుమార్ నుంచి విడాకులు కోరుతూ అతడి భార్య శిరీష 2023లో న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఆ తర్వాత హైదరాబాద్‌లోని మియాపూర్‌లో జరిగిన ఓ వివాహానికి శిరీష కుటుంబ సభ్యులంతా హాజరయ్యారు. ఇదే అదనుగా భావించిన అజిత్, వారిని హతమార్చేందుకు పథకం పన్నినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇంట్లో వాడే ఉప్పు, కారంలో ఆర్సెనిక్ విషాన్ని కలిపాడని, ఆ ఆహారం తిన్న శిరీష తల్లి ఉమామహేశ్వరి తీవ్ర అస్వస్థతకు గురై 2023 జులై 5న మరణించారు. వైద్య పరీక్షల్లో ఆమె శరీరంలో సాధారణ స్థాయి కంటే అత్యధికంగా ఆర్సెనిక్ ఉన్నట్లు తేలడంతో ఇది హత్యేనని నిర్ధారణ అయింది. కేవలం విషప్రయోగమే కాకుండా, శిరీష తండ్రి హనుమంతరావును హత్య చేసేందుకు అజిత్ పలుమార్లు ప్రయత్నించాడని పోలీసులు ఆరోపిస్తున్నారు. రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించేందుకు కిరాయి హంతకులకు సుపారీ ఇవ్వడం, కండరాలను పనిచేయకుండా చేసే ఇంజెక్షన్ ద్వారా చంపేందుకు ప్లాన్ చేయడం వంటి అభియోగాలు కూడా ఉన్నాయి.

## హైదరాబాద్‌లో ట్రాన్స్‌జెండర్ల ఆగడాలపై డీజీపీ సీవీ ఆనంద్ సీరియస్

**ట్రాన్స్‌జెండర్ల బలవంతపు వసూళ్లపై స్పెషల్ డ్రైవ్‌కు డీజీపీ ఆదేశం**

**గతంలోనూ ఇలాంటి దందాలను అరికట్టామని వెల్లడి**

**చింతల్‌లో గృహప్రవేశం వద్ద రూ. 50 వేలు డిమాండ్ చేసిన ఘటన వైరల్**

**ప్రభుత్వ ప్రోత్సాహంతో పలువురు ట్రాన్స్‌జెండర్లు మంచి పేరు తెచ్చుకున్నారని ప్రశంస**

**అన్ని కమిషనరేట్ల పరిధిలో తనిఖీలు చేపట్టాలని పోలీసులకు సూచన**

కొందరు ట్రాన్స్‌జెండర్లు శుభకార్యాల వద్ద బలవంతంగా డబ్బులు వసూలు చేస్తున్న ఘటనలపై తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ తీవ్రంగా స్పందించారు. ఇలాంటి బెదిరింపులు, దోపిడీలను అరికట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా మరోసారి ప్రత్యేక డ్రైవ్ (స్పెషల్ డ్రైవ్) చేపట్టాలని అన్ని కమిషనరేట్ల సీపీలను ఆదేశించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఇటీవల హైదరాబాద్‌లోని చింతల్‌లో ఓ గృహప్రవేశ వేడుకలో ట్రాన్స్‌జెండర్లు రూ. 50,000 డిమాండ్ చేసిన ఘటన సోషల్ మీడియాలో వైరల్ అయిన నేపథ్యంలో డీజీపీ ఈ ప్రకటన చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. సెప్టెంబర్ 4న చింతల్ ప్రాంతంలో ఓ కుటుంబం తమ నూతన గృహంలోకి ప్రవేశించేందుకు రాగా, కొందరు ట్రాన్స్‌జెండర్లు వారిని అడ్డుకున్నారు. ఇంట్లోకి వెళ్లాలంటే రూ. 50,000 ఇవ్వాల్సిందేనని పట్టుబట్టారు. అంత మొత్తం ఇచ్చుకోలేమని బాధితులు చెప్పినా వినకుండా అసభ్యంగా ప్రవర్తించి, శాపనార్థాలు పెట్టారని బాధితురాలు వీడియో ద్వారా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా వ్యాపించడంతో, ఇలాంటి వసూళ్ల దందాలపై కఠిన చర్యలు తీసుకోవాలని నెటిజన్లు పోలీసులను కోరారు. ఈ ఘటనపై స్పందించిన డీజీపీ సీవీ ఆనంద్, ఇటీవల కాలంలో ఇలాంటి ఫిర్యాదులు తన దృష్టికి వస్తున్నాయని అంగీకరించారు. తాను హైదరాబాద్ సీపీగా ఉన్నప్పుడు కూడా ఇలాంటి బెగ్గింగ్ రాకెట్లు, బలవంతపు వసూళ్లపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి నియంత్రించినట్లు గుర్తుచేశారు. ఇప్పుడు మళ్లీ అదే తరహా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. అదే సమయంలో, ట్రాన్స్‌జెండర్ల జీవనోపాధికి తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని డీజీపీ ప్రస్తావించారు. ప్రభుత్వ చొరవతో ఎందరో ట్రాన్స్‌జెండర్లు ట్రాఫిక్ అసిస్టెంట్లుగా, ఇతర విభాగాల్లో ఉద్యోగాలు పొంది ఎలాంటి ఫిర్యాదులు లేకుండా మంచి పేరు తెచ్చుకుంటున్నారని ఆయన వివరించారు.

# ఢిల్లీలో కుప్పకూలిన ఐదంతస్తుల భవనం.. ముగ్గురి మృతి

## ఢిల్లీలోని సత్య నికేతన్‌లో ఘోర ప్రమాదం

**ఈ ప్రమాదంలో ముగ్గురు మరణించగా, పలువురిని కాపాడిన సహాయక బృందాలు**

**మరమ్మతు పనులు చేస్తుండగా పాత భవనం కూలిపోయినట్లు వెల్లడి**

**ప్రభుత్వ నిర్లక్ష్యంపై విపక్షాలు ఆగ్రహం, ఉన్నతస్థాయి విచారణకు డిమాండ్**

**శిథిలాల కింద పలువురు విద్యార్థులు చిక్కుకున్నట్లు అనుమానాలు**



దేశ రాజధాని ఢిల్లీలో ఆదివారం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. సౌత్ ఢిల్లీలోని సత్య నికేతన్ ప్రాంతంలో మరమ్మతు పనులు జరుపుకుంటున్న ఐదంతస్తుల భవనం ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో ముగ్గురు మృతి చెందగా, ఇప్పటివరకు ఆరుగురిని సహాయక బృందాలు సురక్షితంగా వెలికితీశాయి. శిథిలాల కింద మరికొంతమంది చిక్కుకుని ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఉన్నతస్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, కూలిపోయిన భవనం సుమారు 40-50 ఏళ్ల నాటిది. బేస్‌మెంట్‌తో కలిపి మొత్తం ఐదు అంతస్తులున్న ఈ భవనాన్ని పేయింగ్ గెస్ట్ (పీజీ) వసతి గృహంగా ఉపయోగిస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో బేస్‌మెంట్‌లో మరమ్మతు పనులు జరుగుతున్నాయి. శిథిలాల కింద నుంచి వెలికితీసిన ఒక వ్యక్తిని ఎయిమ్స్ ట్రామా సెంటర్‌కు తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ ఘటనపై కాంగ్రెస్ ఎంపీ దీపేందర్ సింగ్ హుడా మాట్లాడుతూ, ఇది రాజకీయ విమర్శలు చేసే సమయం కానప్పటికీ, జవాబుదారీతనం ఎక్కడ అని ప్రశ్నించారు. "ఈ ప్రాంతంలో పీజీలు ఏ పరిస్థితుల్లో నడుస్తున్నాయో అందరికీ తెలుసు. వాటికి లేఅవుట్ ప్లాన్లను ఎవరు మంజూరు చేస్తున్నారు? అగ్నిమాపక భద్రతను ఎవరు ధ్రువీకరిస్తున్నారు? మున్సిపల్ కార్పొరేషన్, ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యేల పాత్ర ఏమిటి? ఎవరో ఒకరు బాధ్యత వహించాలి" అని ఆయన నిలదీశారు. విద్యార్థులే శిథిలాల నుంచి ముగ్గురిని బయటకు లాగారని, ప్రభుత్వం దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆప్ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఈ ఘటనను అత్యంత విషాదకరమని అభివర్ణించారు. "ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఢిల్లీలో ఇలాంటి ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయి. ప్రభుత్వం ఇకనైనా నిద్రమత్తు వీడి పౌరుల భద్రతకు చర్యలు తీసుకోవాలి" అని ఆయన 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ఢిల్లీ అసెంబ్లీ ప్రతిపక్ష నేత, మాజీ సీఎం అతిషి కూడా ఈ ఘటనపై ఉన్నతస్థాయి విచారణకు డిమాండ్ చేశారు. నిర్లక్ష్యానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటేనే భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కావని ఆమె పేర్కొన్నారు. సమీపంలోనే ప్రచారం చేస్తున్న ఎన్ఎస్‌యూఐ జాతీయ అధ్యక్షుడు వినోద్ జాఖర్, తాము ఘటనాస్థలికి చేరుకుని ముగ్గురిని కాపాడామని తెలిపారు. ప్రమాద స్థలంలో విద్యార్థులకు చెందిన పుస్తకాలు కనిపించాయని, ప్రభుత్వ వైఫల్యమే ఈ దుర్ఘటనకు కారణమని ఆరోపించారు. ప్రమాదం జరిగిన భవనం పక్కనే ఉన్న పీజీలో నివసించే ఓ విద్యార్థి మాట్లాడుతూ, "భోజనం చేశాక ఒక్కసారిగా భూకంపం వచ్చినట్లు భవనం కంపించింది. బాల్కనీలోకి వచ్చి చూస్తే అంతా దుమ్ముతో నిండిపోయింది. కిందకు దిగాక భవనం కూలిందని అర్థమైంది. అధికారుల కంటే ముందే మేం ఒకరిని శిథిలాల నుంచి బయటకు లాగాం" అని తెలిపారు. మరో ప్రత్యక్ష సాక్షి మాట్లాడుతూ, ఇంకా 20-30 మంది శిథిలాల కింద చిక్కుకొని ఉండవచ్చని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ఘటనతో స్థానికంగా భయాందోళనలు నెలకొన్నాయి.

## పోరాటాలకు బీఆర్ఎస్ సిద్ధం

ఆయన ఆరోపించారు. విద్యుత్ రంగంలో తీసుకొస్తున్న నిర్ణయాలపై కూడా ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని చెప్పారు. రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు, పీఆర్సీ, ఉద్యోగుల సమస్యలను అసెంబ్లీ, మండలిలో ప్రస్తావించాలని సూచించారు. ఫార్మాసిటీ, ఫ్యూచర్ సిటీ, సింగరేణి, ప్రభుత్వ భూములు, మెట్రో నిర్వహణ, గోదావరి--కావేరి నదుల అనుసంధానం వంటి అంశాలపై కూడా ప్రభుత్వాన్ని నిలదీయాలని కేసీఆర్ పార్టీ నేతలకు సూచించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు, మహిళల భద్రత, అవినీతి, బంధుప్రీతి వంటి అంశాలను ప్రజల ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, గ్యారంటీలను 1000 రోజుల పాలనలో ఎంతవరకు అమలు చేశారో ప్రజలకు వివరించాలని సూచించారు. ఇక బీఆర్ఎస్ చేపట్టిన 1000 రోజుల కాంగ్రెస్ పాలన వ్యతిరేక కార్యక్రమాలపై కేసీఆర్ సంతృప్తి వ్యక్తం చేశారు. వాటిని విజయవంతం చేసిన కేటీఆర్, పార్టీ ముఖ్య నేతలు, జిల్లా నాయకత్వం, కార్యకర్తలను అభినందించారు. రానున్న రోజుల్లోనూ ఇదే దూకుడుతో ప్రజా సమస్యలపై పోరాడాలని పార్టీ శ్రేణులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.

## పదవికి రాజీనామా చేయండి

పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రతిపక్ష నేత కేసీఆర్‌కు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ప్రభుత్వం తప్పు చేస్తే ప్రతిపక్షాలు ప్రశ్నించడం ప్రజాస్వామ్యంలో సహజమేనని, అయితే ఆధారాలు లేని ఆరోపణలు, అసత్య ప్రచారాలకు పాల్పడటం సమంజసం కాదన్నారు. ప్రభుత్వం చేసిన తప్పిదాలు తమ దృష్టికి వస్తే వాటిని సరిదిద్దుకునేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని బాధ్యతగా ఉపయోగించుకుంటున్నామని తెలిపారు. అధికారం, ప్రభుత్వాలు, పదవులు ఎప్పటికీ శాశ్వతం కావని, ప్రజలే వాటిని ప్రసాదిస్తారని వ్యాఖ్యానించారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత అధికార, ప్రతిపక్ష పార్టీలపై ఉంటుందని పేర్కొన్నారు. కేసీఆర్ ప్రధాన ప్రతిపక్ష నేతగా కొనసాగుతూ అసెంబ్లీకి హాజరు కాకపోవడంపై మహాధర్నాలో కాంగ్రెస్ నేతలు తీవ్రంగా విమర్శలు చేశారు. ప్రజా సమస్యలపై శాసనసభలో చర్చించాల్సిన బాధ్యత ప్రతిపక్ష నేతపై ఉందని, ఆ బాధ్యతను నిర్వర్తించలేని పరిస్థితిలో పదవిలో కొనసాగడం ఎందుకని ప్రశ్నించారు. అసెంబ్లీకి రావడం లేదా పదవికి రాజీనామా చేయడంపై కేసీఆర్ స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. మంత్రి మహ్మద్ అజహరుద్దీన్, మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్ కూడా కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ప్రజల నుంచి లభించిన అధికార హోదాను కొనసాగిస్తూ అసెంబ్లీకి దూరంగా ఉండటం సరికాదన్నారు. కేసీఆర్ అసెంబ్లీకి వస్తారా.. లేక తన పదవికి రాజీనామా చేస్తారా అని ప్రశ్నించారు. రాజీనామా చేయకుండా, సభకు హాజరు కాకుండా కొనసాగితే స్పీకర్ తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ప్రజల్లో ఆదరణ పెరుగుతోందని మహేశ్‌కుమార్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లోనూ ప్రజా సంక్షేమాన్ని కేంద్రంగా చేసుకుని ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. మరోసారి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

## ధర్నాలు మాని అసెంబ్లీకి రండి.. సమాధానం చెప్పేందుకు మేం సిద్ధం: శ్రీధర్‌బాబు

**ఎన్నికల్లో ఇచ్చిన ప్రతిఒక్క హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుంటోందని వెల్లడి**

**బీఆర్ఎస్ పాలనలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని విమర్శ**

తెలంగాణలో ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకత్వం పూర్తిగా దిశానిర్దేశం కోల్పోయి పక్కదారి పడుతోందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు విమర్శించారు. రోడ్లపై అనవసర ధర్నాలు, మీడియా ముందు మాట్లాడటం మాని నేరుగా అసెంబ్లీ సమావేశాలకు వచ్చి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే తాము ప్రతీదానికీ సమాధానం చెబుతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత జవాబుదారీతనంతో పనిచేస్తోందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నిలబెట్టుకుంటోందని ఆయన స్పష్టం చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరికీ కొత్తగా రేషన్ కార్డులు ఇవ్వలేకపోయారని, కానీ తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే పార్టీలతో సంబంధం లేకుండా అర్హులందరికీ రేషన్ కార్డులతో పాటు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తోందని గుర్తుచేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళల ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని బీఆర్ఎస్, బీజేపీ నేతల కుటుంబ సభ్యులు కూడా వినియోగించుకోవడం లేదా? అని శ్రీధర్‌బాబు నిలదీశారు. బీఆర్ఎస్, బీజేపీలు కావాలనే కాంగ్రెస్‌పై విషం చిమ్ముతున్నాయని, ఈ దుష్ప్రచారాన్ని తెలంగాణ ప్రజలు తిప్పి కొడతారని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్వయంగా అసెంబ్లీకి వచ్చి చర్చల్లో పాల్గొనాలని హితవు పలికారు. రేవంత్ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న కేటీఆర్, హరీశ్‌రావులు.. గతంలో వారి ప్రభుత్వ హయాంలో ఇవే హామీలపై కేసీఆర్‌ను ఎందుకు ప్రశ్నించలేకపోయారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలు ఇప్పటికైనా వైఖరి మార్చుకోకపోతే, భవిష్యత్తులోనూ వీధుల్లోనే మిగిలిపోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## హైదరాబాద్‌లో ట్రాన్స్‌జెండర్ల ఆగడాలపై డీజీపీ సీవీ ఆనంద్ సీరియస్

తనపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన కానిస్టేబుల్‌ను కేవలం సస్పెండ్ చేసి సరిపెట్టారంటూ తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలను దూషిస్తే మూడేళ్ల జైలు శిక్ష పడే చట్టాలు ఉన్నప్పటికీ పోలీసు యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని, సదరు కానిస్టేబుల్‌పై కఠిన చర్యలు తీసుకోకపోతే అంతర్జాతీయ స్థాయిలో ఈ ప్రభుత్వ పరువు తీస్తానని హెచ్చరించారు. బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన కవిత, "డీజీపీ గారికి ఇద్దరు కోడళ్లు ఉన్నారు. వారిపై ఇలాగే కామెంట్లు చేస్తే ఊరుకుంటారా? నాలాంటి ప్రజాప్రతినిధికే రక్షణ లేకపోతే సాధారణ మహిళల పరిస్థితి ఏమిటి?" అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఈ డీజీపీ బాధ్యతలు స్వీకరించాకే క్రైమ్ రేటు పెరిగిందని, గంజాయి విక్రయాలపై సిగ్గుచేటు వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికలకు ముందు తెలంగాణ ఉద్యమకారుల కాళ్లు పట్టుకున్న రేవంత్ రెడ్డి, అధికారంలోకి వచ్చాక మూడేళ్ల పాలనలో వారిని పూర్తిగా విస్మరించారని కవిత ధ్వజమెత్తారు. ఉద్యమకారుల్లో ఉన్న నమ్మకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వమ్ము చేసిందని, ఇక మిగిలింది ఆమరణ దీక్ష మాత్రమేనని స్పష్టం చేశారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లోనే ఉద్యమకారుల సంక్షేమంపై స్పష్టమైన గడువుతో కూడిన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని తప్పుడు లెక్కలు చూపిన కాంగ్రెస్, ఇప్పుడు బీసీల కోసం ధర్నాలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

### కవితపై సోషల్ మీడియాలో కానిస్టేబుల్ అనుచిత వ్యాఖ్యలు

తనపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన కానిస్టేబుల్‌ను కేవలం సస్పెండ్ చేసి సరిపెట్టారంటూ తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలను దూషిస్తే మూడేళ్ల జైలు శిక్ష పడే చట్టాలు ఉన్నప్పటికీ పోలీసు యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని, సదరు కానిస్టేబుల్‌పై కఠిన చర్యలు తీసుకోకపోతే అంతర్జాతీయ స్థాయిలో ఈ ప్రభుత్వ పరువు తీస్తానని హెచ్చరించారు. బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన కవిత, "డీజీపీ గారికి ఇద్దరు కోడళ్లు ఉన్నారు. వారిపై ఇలాగే కామెంట్లు చేస్తే ఊరుకుంటారా? నాలాంటి ప్రజాప్రతినిధికే రక్షణ లేకపోతే సాధారణ మహిళల పరిస్థితి ఏమిటి?" అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఈ డీజీపీ బాధ్యతలు స్వీకరించాకే క్రైమ్ రేటు పెరిగిందని, గంజాయి విక్రయాలపై సిగ్గుచేటు వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికలకు ముందు తెలంగాణ ఉద్యమకారుల కాళ్లు పట్టుకున్న రేవంత్ రెడ్డి, అధికారంలోకి వచ్చాక మూడేళ్ల పాలనలో వారిని పూర్తిగా విస్మరించారని కవిత ధ్వజమెత్తారు. ఉద్యమకారుల్లో ఉన్న నమ్మకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వమ్ము చేసిందని, ఇక మిగిలింది ఆమరణ దీక్ష మాత్రమేనని స్పష్టం చేశారు.

## సంపాదకీయం




# 'డిజిటల్' భారం సరికాదు!

**ప్రారంభమై పదేళ్లు గడిచాక యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ద్వారా సాగే డిజిటల్ లావాదేవీలకు వడ్డింపు మొదలుకాబోతోంది. లోక్‌సభలో గురువారం గందర గోళం నెలకొన్నప్పుడు, ఎలాంటి చర్చా లేకుండా ఇందుకు సంబంధించిన బిల్లుఆమోదం పొందిందని మీడియా కథనాలు చెబుతున్నాయి. తక్షణమే వర్తించకపోయినా భవిష్యత్తులో ఎప్పుడైనా యూపీఐ లావాదేవీలపై రుసుము వసూలు చేసేందుకు ఈ బిల్లు అధికారమిస్తోంది. ఫీజంటూ వసూలు చేస్తే రూ. 2,000కు మించిన లావాదేవీలపై, అది కూడా వార్షిక టర్నోవర్ కోటిన్నర మించే వ్యాపారులకే వర్తిస్తుందని సన్నాయినొక్కులు నొక్కుతున్నారు. విధించబోయే ఫీజు కూడా ఒక్కో లావాదేవీకి 0.25 శాతం లేదా 0.5 శాతం ఉండొచ్చన్నది మరో మాట. సాధారణ యూపీఐ వినియోగదారులు సాగించే లావాదేవీలన్నీ ఎప్పటిలా యధాతథంగా ఉంటాయని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. దీన్ని విశ్వసించలేం. ఆదాయం పెంచుకునేందుకు అవకాశం ఉన్నప్పుడు ఆ చట్టానికి ముందూ మునుపూ సవరణలు రాబోవని చెప్పలేం. ఆ సంగతలావుంచి తమపై రుద్దే ఈ చార్జీల్ని వ్యాపారులు వినియోగదారుకే బదిలీ చేస్తారు. ఆ అవకాశం లేకుండా తగిన నియంత్రణలు విధిస్తామని ప్రభుత్వం హామీ ఇవ్వగలదా?**

దేశంలో ఆర్థిక సంస్కరణల ఆగమనంతోపాటే పాలకులు కొత్త రాగం అందుకున్నారు. ప్రభుత్వాలు పాలించాలి తప్ప వ్యాపారం చేయడమేమిటన్నదే దాని సారాంశం. ఆ వంకన లక్షలాదిమంది సిబ్బంది పనిచేసే దిగ్గజ పబ్లిక్ రంగ సంస్థలు అనేకం కనుమరుగయ్యాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణకు గర్వకారణంగా నిలిచి, ఆసియాలోనే అతిపెద్దదైన నిజాం షుగర్స్ కాస్తా ఆనాటి సీఎం చంద్రబాబు పుణ్యమా అని మూతబడింది. కోట్లాది రూపాయల విలువైన దాని ఆస్తుల్ని కారుచవగ్గా ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టారు. నిజాం షుగర్స్ మాదిరిగా మరెన్నో పబ్లిక్ రంగసంస్థలకు తాళాలుపడ్డాయి. వ్యాపారమంటే వదులుకున్నాయిగానీ... ప్రభుత్వాలకు వ్యాపార దృక్పథం పోలేదని యూపీఐ లావాదేవీలపై ఫీజు వసూలు ఆలోచన నిరూపిస్తోంది. యూపీఐ, రూపే వంటివి ఉచిత సేవలు అందించటంవల్ల తమవీసా, మాస్టర్‌కార్డ్ వగైరా ప్లాట్‌ఫాంలు ఎదగటంలేదన్న అమెరికా ఆక్రోశమే తాజా నిర్ణయానికి కారణమని కొందరి ఆరోపణ. బ్రెజిల్‌పై సైతం అమెరికా ఈ మాదిరి ఒత్తిడే తెచ్చినా అది అంగీకరించలేదని కూడా చెబుతున్నారు. వాటి నిజానిజాల సంగతలావుంచి, ప్రభుత్వం చెప్పే కారణాలు మాత్రం ఎప్పటినుంచో వింటున్నవే. యూపీఐ వ్యవస్థ నిర్వహణ తడిసిమోపెడు భారమవుతున్నదని బ్యాంకులూ, పేమెంట్ ప్రాసెసర్లూ గగ్గోలు పెడుతుండటంవల్ల ఇది తప్పడం లేదట! లావాదేవీల నిర్వహణ భారంలోకొంతమేర ప్రభుత్వం సబ్సిడీ ఇస్తోంది. దాంతోపాటు ఈ లావాదేవీలు పెరిగాకబ్యాంకులు తమ సిబ్బందిని తగ్గించుకోలేదా? ఆమేరకు వాటి ఖర్చు తగ్గలేదా? అదీగాక గత దశాబ్దకాలంలో బ్యాంకింగ్ సేవల చార్జీలు, కనీస మొత్తం ఖాతాలో లేదన్న కారణంతో వసూలు చేసే పెనాల్టీ, పరిమితికి మించిన లావాదేవీలపై చార్జీలు, ఎస్ఎంఎస్‌సందేశాలకని, డెబిట్ కార్డు నిర్వహణ వ్యయమని బ్యాంకులు వసూలు చేస్తున్నాయి. ఇవన్నీ చాలకనా ఈ కొత్త ఆలోచనలు! ఈ పదేళ్లలో డిజిటల్ లావాదేవీలు అపారంగా పెరిగాయి. అయినా ఈ పెరుగుదల తగినంతగా లేదని ఆర్థిక నిపుణులంటున్నారు. గూగుల్ పే, పేటీఎం, ఫోన్ పే వగైరాలు వినియోగిస్తున్నవారు వాటిని బ్యాంకింగ్ సేవలుగా చూడటం లేదు... ఆ యాప్‌లను పర్స్‌గా పరిగణించి లావాదేవీలు జరుపుకొంటున్నారు. అలవాటు చేసినట్టే చేసి,దాన్నుంచి కూడా ఆదాయం పొందాలనుకోవటం సరికాదు. ప్రస్తుతం దేశంలో డిజిటల్ లావాదేవీల వినియోగదారుల సంఖ్య 50 కోట్లని చెబుతున్నారు. అయితే ఒక వినియోగదారు సగటున చేసే లావాదేవీలు చూస్తే ప్రపంచ స్థాయికన్నా తక్కువే. అలాగే లావాదేవీల్లో 86 శాతం రూ.500, అంతకన్నా తక్కువ మొత్తాలేనని అంటారు. మొదట్లో ఉన్నంత వృద్ధి ఇటీవలి సంవత్సరాల్లో కనబడటం లేదని కూడా అంటున్నారు. ఇదంతా ఏం చెబుతోంది? ఎంతో వెసులుబాటుగా, ఉపయోగకరంగా ఉన్న ఈ లావాదేవీలు మరింత విస్తరించాల్సిన తరుణంలో వాటిని నిరుత్సాహపరిచేలా, జనం మళ్లీ నగదు వైపు మొగ్గేలా చేయటం వింతకాదా? ప్రభుత్వం ఆలోచించాలి.డిజిటల్ లావాదేవీలు మరింత భద్రం కానున్నాయి. మోసాలను అరికట్టేందుకు ఆర్‌బీఐ మార్గదర్శకాలు అనుసరించి నేటి నుంచి (ఏప్రిల్ 1 నుంచి) అన్ని డిజిటల్ లావాదేవీలకు 2-ఫ్యాక్టర్ అథంటికేషన్ అందుబాటులోకి వచ్చింది. యూపీఐ సహా నెట్ బ్యాంకింగ్, వాలెట్లకు ఈ నిబంధన వర్తిస్తుంది. అంటే ఇకపై లావాదేవీ పూర్తి చేయాలంటే రెండు వెరిఫికేషన్ అంచెలను పూర్తి చేయాల్సి ఉంటుందన్నమాట. దీనివల్ల ఎవరైనా మీ పిన్ తెలుసుకున్నా మీకు తెలీకుండా అనధికారికంగా లావాదేవీ పూర్తి చేయడం సాధ్యం కాదన్నమాట.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం.. 2026 ఏప్రిల్ 1 నుంచి చేసే అన్ని లావాదేవీలూ టు- ఫ్యాక్టర్ అథంటికేషన్‌కు లోబడి జరగాలి. యూపీఐ లావాదేవీ పూర్తి చేయాలంటే కేవలం యూపీఐ పిన్ ఎంటర్ చేస్తే సరిపోదు. ఆ లావాదేవీ పూర్తి కావాలంటే అదనంగా మరో వెరిఫికేషన్ యాడ్ చేయాలి. అది ఓటీపీ, ఫింగర్‌ప్రింట్, లేదా ఫేసియల్ రికగ్నిషన్‌లో ఏదో ఒకటి అయ్యుండాలి. అదనపు వెరిఫికేషన్ స్టెప్ ఉండటం వల్ల లావాదేవీ పూర్తి కావడానికి కొన్ని సెకన్ల సమయం ఎక్కువ పట్టొచ్చు. దీంతో పాటు భద్రత దృష్ట్యా బ్యాంకింగ్ యాప్స్‌లో స్క్రీన్ షాట్లు తీయడం లేదా స్క్రీన్ రికార్డింగ్ చేయడంపైనా పూర్తి నిషేధం విధించారు.



-గుర్రం పాపిరెడ్డి
ఎడిటర్

# యువ ఉద్యమంతో ప్రభుత్వానికి షాక్

**జీవితంలో వైఫల్యాలు అందరికీ ఉంటాయి. పెద్దదో, చిన్నదో అవి ఎదుర్కొంటారు. కానీ ఒక అఖండ విజయాన్ని పొందినప్పుడే సంయమనం అవసరం. జంతర్ మంతర్‌లో యువ బొద్దింకలది ఒక రకంగా అఖండ విజయమే. గత 12 ఏండ్ల నుంచి వ్యవస్థలను, వార్తా మాధ్యమాలను చేజిక్కించుకుని ప్రజలతో, వారి సంక్షేమంతో సంబంధం లేకుండా పరస్పర సంబంధాలు తుడిచేసి, ఏకాంకిక (ఏకపాత్రాభినయంలా) కేంద్రం పరిపాలన చేస్తున్న సమయంలో ప్రజల వ్యతిరేకతను ఇంత బాగా చూపించిన ఘనత మన వారసులదే! అయితే పైకి ఇది 'కంస సంహారం'లాగా కనిపించినా ఇక్కడ వైరిబలం తెలుసుకోవటం చాలా ముఖ్యం.**



జంతర్ మంతర్ వద్ద ఉద్యమించిన కాక్రోచ్ పార్టీ ఆందోళనకారులపై పోలీసులు విరుచుకుపడ్డారు. మేకులు బిగించిన లాఠీలతో దాడి చేశారు. అక్కడ మోహరించిన బీజేపీ అనుకూల గుంపులు, గూండాలు నిరసనకారులను చితకబాదారు. ఇలాంటి వీడియోలు సోషల్ మీడియాలో పెద్దఎత్తున కనిపించాయి. పశుబలంతో, భయభ్రాంతులను చేసి, ప్రజలను పీడించిన వాళ్లు దేశభక్తులా? వీరి నాయకుడు విశ్వగురువా? మణిపూర్ మారణహోమం, క్రీడాకారిణులు చేసిన నిరసన ఎట్లా ముగిసింది? ఆరోపణలు ఎదుర్కొంటున్న బ్రిజ్‌భూషణ్‌కు పదవులు, అధికారం, సత్కారాలా? పూర్తి ఏడాదిపాటు రోడ్ల మీదే బతికి వ్యవసాయ నల్ల చట్టాలు వద్దని నిరసన తెలిపిన అన్నదాతలను బీజేపీ ఎట్లా పీడించింది? అన్నం తినేటప్పుడైనా రైతు విలువ గుర్తురావాలి కదా! ఇవన్నీ పైకి కనిపించిన ఘటనలు. చాపకింద నీరులా దేశ సంపద సంపన్నుల వైపు ప్రవహిస్తుంటే, నిరసన తెలిపేవారి గతి రోజూ చూస్తున్నాం. ఇవన్నీ ఎందుకు చెప్పాల్సి వచ్చిందంటే, ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ అరాచకాలను ఏ స్థాయి వరకూ తీసుకెళ్తున్నదో అర్థం చేసుకోవడానికి. అందుకే ప్రస్తుతం ప్రభుత్వానికి ఎదురొడ్డి నిలుస్తున్న యువతకు వైరిబలం, వారి ప్రవర్తన అర్థం చేసుకోవడం చాలా అవసరం. యువత ఒక విషయం జాగ్రత్తగా గమనించాలి. ఏ ఉద్యమంలోనైనా ఒకే రకమైన ప్రణాళిక పాటించడం శ్రేయస్కరం కాదు. కష్టనష్టాలకోర్చి మొన్నటి నిరసనలాంటిది మళ్లీ చేస్తే దానిని చూడటం ప్రజలకు అలవాటయిపోతుంది.

ఏదైనా అలవాటయిపోయిన దాన్ని ప్రజలు పట్టించుకోరు. కాబట్టి జెన్-జీ సమయం, ధనం వెచ్చించాల్సింది కేంద్రానికి బలమున్న ఢిల్లీలో కాదు. ఎవరి రాష్ట్రంలో వారు ఆ రాష్ట్ర ప్రభుత్వ పాలనను ఎండగట్టాలి. అన్ని ఆన్‌లైన్ వేదికల మీద కూడా చర్చించుకోవచ్చు. రాష్ట్ర రాజధానులు, వివిధ నగరాల్లోనూఆందోళన కార్యక్రమాలు సాగించాలని యువతకు సూచన. ముఖ్యంగా అక్కడి సామాన్య ప్రజలను చైతన్యపర్చండి. ఇంకా ముఖ్యమైన విషయం. మీ రాష్ట్రంలో ఉన్నత విద్యావంతులు ప్రభుత్వంలో రిటైరైనవారు, విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్లు, డాక్టర్లు, లాయర్లు, ఇంకెవరైనా రాజకీయ అవగాహన ఉండి, ప్రజాహితం కోరే ఒక పదిమంది పెద్దవయసు వారిని మీ గ్రూపులకు ప్రత్యేక అతిథులుగా నియమించుకోండి. ఎందుకంటే, ఏ ఉద్యమానికైనా మీకున్న శక్తి, చైతన్యం, ఉత్సాహం, ధైర్యం ఎంత ముఖ్యమో, పెద్ద వయసువారికున్న జీవితానుభవం, రాజకీయ అవగాహన, పూర్వచరిత్ర జ్ఞానం, సంయమనం, సంతులత అంతే అవసరం. అయితే ముఖ్యంగా అందరూ పాటించవలసినది పరస్పర గౌరవం, అభిమానం, సమానత. అప్పుడు అది నిజమైన ప్రజాస్వామ్య సంస్థ అవుతుంది. ఎవరికి వారు తమ రాష్ట్రాల్లో నిరసన కార్యక్రమాలు చేయండి. ప్రతీ రాష్ట్రంలో తప్పక జరిగేటట్టు చూడండి.

ఇప్పుడు మీ ముందున్నది ఒక్క అంశం కాదు. ప్రతీ రాష్ట్రంలోని ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు, చర్యలను ఎండగట్టండి. ముఖ్యమైన రంగాలు విద్య, వైద్య, వ్యవసాయ, ఉద్యోగ, ఉపాధి కల్పన రంగాల గురించి క్షుణ్ణంగా అర్థం చేసుకోండి. వీలైనంత వరకు కార్పొరేట్, ప్రైవేట్ సంస్థలను విసర్జించండి. దేశంలో అన్ని రాష్ట్రాల్లో అలజడి వస్తే అన్నింటినీ నియంత్రించటం కేంద్రానికి కష్టమవుతుంది. ప్రభుత్వాలను, పార్టీలను దేశమంతా వ్యతిరేకిస్తున్నట్టు ఇతర దేశాలకు తెలుస్తుందనే భయముంటుంది. ఈ నిరసన కార్యక్రమాలు అంతర్జాతీయ పత్రికల్లో రిపోర్టు చేయండి. ఎనభై ఏండ్ల అవినీతి పాలనలో ఈ దేశానికి ఈ గతి పట్టించిన రెండు జాతీయ పార్టీలను దగ్గరకు రానియ్యవద్దు. అక్కడ నాయకులు లేరు, అవినీతి మార్గంలో లక్షల కోట్ల రూపాయలు వెనుకేసుకున్నవాళ్లు తప్ప. ఈ చివరి విషయం అతి ముఖ్యమైనది. ముఖ్యంగా యువత పోరాడవలసినది భవిష్యత్తుకు సంబంధించినది. విదేశీయులు, ముఖ్యంగా మొఘల్ రాజులు, బ్రిటిష్ వారు పాలించినప్పుడే భారతదేశం ఒక దేశమయింది. రామాయణ, భారత కాలం నుంచీ ఆర్యావర్తమంతా చిన్న చిన్న దేశాలుగా వివిధ వంశాల రాజులతో పాలనలో ఉన్నాయి. అందుకే యూరప్ ఖండంలో వివిధ దేశాలలాగా భాషలు, ఆచార వ్యవహారాలు, సంస్కృతి, అన్నీ వైవిధ్యం కలిగి ఉంటాయి. ఒకే దేశం, ఒకే ఎన్నిక, ఒకే విశ్వగురు ఈ దేశానికి పనికిరాని సిద్ధాంతాలు. అమెరికా లాగ ఏ రాష్ట్ర పరిస్థితిని బట్టి ఆ రాష్ట్ర వ్యవహారాలు ఉండాలి. రాష్ట్రాలకు పూర్తి స్వేచ్ఛ, స్వతంత్ర ప్రతిపత్తి ఉండాలి. రాష్ట్రాల ఆదాయంలో కేవలం 10 శాతం మాత్రమే కేంద్రానికి పంపి, ఏ రాష్ట్ర అభివృద్ధి ఆ రాష్ట్రమే చూసుకోవాలి. సైన్యం గురించి, రాష్ట్రాల మధ్య ఏవైనా సమస్యలు వస్తే అవి మాత్రం కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవాలి. ఒక్క నీట్ పేపర్ మాత్రమే కాదు, డిగ్రీ వరకు విద్యారంగం కేవలం రాష్ట్రం చేతుల్లోనే ఉండాలి. రాష్ట్రాలు ఒక సంయుక్త సమాఖ్య (ఫెడరల్) లాగ ఉండాలి. వైవిధ్యభరితమైన ఇటువంటి దేశానికి ఏకీకరణ కాదు, వికేంద్రీకరణ కావాలి.

# ప్రైవేటీకరణ అంటూ కథనాలు.. క్లారిటీ ఇచ్చిన ఇస్రో

ప్రైవేటీకరణ వార్తలను ఖండించిన భారత అంతరిక్ష సంస్థ

మా పాత్ర తగ్గదు, మరింత కీలకమవుతుందని స్పష్టీకరణ

అధునాతన పరిశోధనలపై దృష్టి పెడతామన్న ఇస్రో

ప్రైవేట్ రంగ భాగస్వామ్యం సామర్థ్యాన్ని పెంచడానికేనని వెల్లడి

2035 నాటికి భారతీయ అంతరిక్ష్ స్టేషన్ ఏర్పాటు లక్ష్యం




భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)ను ప్రైవేటీకరిస్తున్నారంటూ గత కొద్ది రోజులుగా మీడియాలో వస్తున్న ఊహాగానాలకు సంస్థ ఆదివారం పూర్తిస్థాయిలో తెరదించింది. ఇస్రోను ప్రైవేటీకరించే ఆలోచన లేదని, దేశ అంతరిక్ష ప్రయోగాలలో దాని ప్రాధాన్యం ఎప్పటికీ తగ్గదని స్పష్టం చేసింది. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ఒక సుదీర్ఘ ప్రకటన విడుదల చేసింది. ఇస్రో భవిష్యత్ పాత్రపై కొన్ని మీడియా సంస్థలు అసత్యాలు, తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నాయని, ఈ కథనాలు పూర్తిగా నిరాధారమైనవని ఇస్రో పేర్కొంది. "ఇస్రోను ప్రైవేటీకరించరు, దాని ప్రాముఖ్యాన్ని తగ్గించరు. అత్యాధునిక అంతరిక్ష పరిశోధనలు, సాంకేతిక అభివృద్ధి, వ్యూహాత్మక ప్రయోగాలు, అంతరిక్ష విజ్ఞానం, అన్వేషణ వంటి కీలక రంగాలలో ఇస్రో దేశానికి ప్రధాన సంస్థగా కొనసాగుతుంది" అని ఆ ప్రకటనలో తేల్చిచెప్పింది. అంతరిక్ష రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం వెనుక ఉద్దేశం ఇస్రో పాత్రను తగ్గించడం కాదని, మరింత ఉన్నతమైన లక్ష్యాలపై దృష్టి సారించేలా చేయడమేనని వివరించింది. 2020లో ప్రారంభమైన సంస్కరణలు, 2023 భారత అంతరిక్ష విధానం ద్వారా దేశంలో బలమైన, ప్రపంచంతో పోటీపడగల అంతరిక్ష పర్యావరణ వ్యవస్థను నిర్మించడమే లక్ష్యమని తెలిపింది. దీనివల్ల ఇస్రో ప్రాధాన్యం తగ్గదని, భారత అంతరిక్ష పర్యావరణ వ్యవస్థ స్వరూపం, సామర్థ్యం విస్తరిస్తాయని పేర్కొంది. సాంకేతికంగా అభివృద్ధి చెందిన, పునరావృతమయ్యే పనులను పరిశ్రమలకు అప్పగించడం ద్వారా ఇస్రో శాస్త్రవేత్తలు, సిబ్బంది తమ సమయాన్ని అధునాతన పరిశోధనలు (ఆర్ అండ్ డీ), కొత్త తరం టెక్నాలజీలు, సంక్లిష్టమైన జాతీయ ప్రాజెక్టులపై కేంద్రీకరించగలరని ఇస్రో తెలిపింది. ఇది "ఇస్రో నేతృత్వంలోని జాతీయ అంతరిక్ష పర్యావరణ వ్యవస్థ"కు నాంది పలుకుతుందని వివరించింది.

**భవిష్యత్ లక్ష్యాలు ఇవే..**

భవిష్యత్తులో ఇస్రో పాత్ర మరింత బలోపేతం కానుంది. ముఖ్యంగా, మానవసహిత అంతరిక్ష యాత్రలు (గగన్‌యాన్), కొత్త తరం ప్రయోగ వాహనాలు, చంద్రుడు, ఇతర గ్రహాలపై పరిశోధనలు, 2035 నాటికి 'భారతీయ అంతరిక్ష్ స్టేషన్' ఏర్పాటు, 2040 నాటికి చంద్రుడిపైకి భారతీయుడిని పంపడం వంటి భారీ లక్ష్యాలపై ఇస్రో దృష్టి పెడుతుంది. ప్రస్తుతం 8.4 బిలియన్ డాలర్లుగా ఉన్న భారత అంతరిక్ష ఆర్థిక వ్యవస్థను 2033 నాటికి 44 బిలియన్ డాలర్లకు పెంచడమే లక్ష్యం. ఈ స్థాయి వృద్ధిని కేవలం ప్రభుత్వ వనరులతో సాధించడం అసాధ్యమని, దీనికి ప్రైవేట్ పెట్టుబడులు, పారిశ్రామిక సామర్థ్యం, ప్రపంచ మార్కెట్ అవసరమని ఇస్రో స్పష్టం చేసింది. 2020లో కొన్ని మాత్రమే ఉన్న స్పేస్ స్టార్టప్‌లు, నేడు 450కి పైగా పెరగడమే ఈ సంస్కరణల విజయానికి నిదర్శనమని పేర్కొంది.



# తిరుమలలో భక్తుల వెల్లువ.. దర్శనానికి 20 గంటల నిరీక్షణ

**వారాంతం కావడంతో తిరుమలకు పోటెత్తిన భక్తులు**

**నిండిపోయిన వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు**

**శుక్రవారం రోజు హుండీ ఆదాయం రూ.4.03 కోట్లు**

**క్యూలైన్లలో భక్తులకు ఆహారం, తాగునీరు అందిస్తున్న టీటీడీ**

వారాంతం కావడంతో తిరుమల గిరులు భక్తులతో కిక్కిరిశాయి. దేశం నలుమూలల నుంచి శ్రీవారి దర్శనం కోసం యాత్రికులు భారీ సంఖ్యలో తరలిరావడంతో కొండపై తీవ్ర రద్దీ నెలకొంది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు నిండిపోవడంతో, క్యూలైన్లు వెలుపలికి విస్తరించాయి. ప్రస్తుతం టోకెన్లు లేని సాధారణ సర్వదర్శనం భక్తులకు శ్రీవారి దర్శనం కోసం సుమారు 20 గంటల సమయం పడుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. కంపార్ట్‌మెంట్లు నిండిపోవడంతో భక్తులు కాలినడక మార్గాలు, బయట రింగు రోడ్డు వరకు ఉన్న క్యూలైన్లలో గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా టీటీడీ అధికారులు నిరంతరం పాలు, తాగునీరు, అల్పాహారం అందజేస్తూ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఇక శుక్రవారం ఒక్కరోజే 68,374 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకోగా, 35,241 మంది తలనీలాలు సమర్పించారు. హుండీ ద్వారా రూ.4.03 కోట్ల ఆదాయం లభించినట్లు టీటీడీ వెల్లడించింది. రద్దీని దృష్టిలో ఉంచుకుని వృద్ధులు, చంటి పిల్లల తల్లిదండ్రులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు తమ ప్రయాణాన్ని, దర్శనాన్ని తగిన జాగ్రత్తలతో ప్లాన్ చేసుకోవాలని అధికారులు సూచించారు.

# ఉద్యోగం చేస్తాం.. ఊడిగం చేయం

**అంటున్న సచివాలయ ఉద్యోగులు**

**విశాఖ ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రధాన కూడలి దిగ్బంధం చేసిన సచివాలయ ఉద్యోగులు**

**బాటిళ్ల శబ్దాలతో హోరెత్తిన నగరం నడిబొడ్డు**



విశాఖపట్నం: అరుణ ప్రభ న్యూస్ తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు చేపట్టిన ఆందోళన మరింత ఉధృతమైంది. గత మూడు రోజులుగా జీవీఎంసీ ప్రధాన కార్యాలయం ఎదుట గాంధీ విగ్రహం వద్ద కొనసాగుతున్న నిరసనకు ముగింపు రోజైన ఆదివారం ఉద్యోగులు రోడ్డుపై బైఠాయించి తమ నిరసనను తీవ్రతరం చేశారు. జోన్--1 పరిధిలోని ఉత్తరాంధ్ర ఆరు జిల్లాలకు చెందిన గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో ఆందోళనలో పాల్గొన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఆందోళనలో భాగంగా ఉద్యోగులు విశాఖ ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రధాన కూడలి వద్దకు చేరుకుని రోడ్డుపై బైఠాయించడంతో కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ఉద్యోగుల నినాదాలు, బాటిళ్ల శబ్దాలతో నగరం నడిబొడ్డు హోరెత్తింది. "ఉద్యోగం చేస్తాం.. ఊడిగం చేయం" అంటూ ఉద్యోగులు నినాదాలు చేస్తూ తమ సమస్యలపై ప్రభుత్వ దృష్టిని ఆకర్షించే ప్రయత్నం చేశారు. ఆందోళన నేపథ్యంలో పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఉద్యోగులు, పోలీసుల మధ్య తోపులాట చోటుచేసుకున్నట్లు తాజా వార్తా కథనాలు వెల్లడించాయి. ఉత్తరాంధ్రలోని విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు చెందిన ఉద్యోగులు ఈ ఉద్యమంలో పాల్గొంటున్నారు. తమ సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, పెండింగ్ డిమాండ్లను పరిష్కరించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఉద్యోగ సంఘాల ప్రతినిధులు స్పష్టం చేశారు.

# సబియాకు ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డు

**గురుపూజోత్సవంలో ఉపాధ్యాయుల సేవలను**

**కొనియాడిన మున్సిపల్ చైర్‌పర్సన్ చందన రవీందర్**

**వాణి విద్యాలయం ప్రిన్సిపాల్ సంగని సరళ, కరస్పాండెంట్ సంగని మధుబాబు**





గజ్వేల్ అరుణ ప్రభ : గజ్వేల్ పట్టణంలోని కెఎంఆర్ కన్వెన్షన్‌లో తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) ఆధ్వర్యంలో గురుపూజోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాణి విద్యాలయానికి చెందిన ఉపాధ్యాయురాలు సబియాకు ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డును అందజేసి సత్కరించారు. కార్యక్రమానికి ఎంపీ మాధవనేని రఘునందన్ రావు, ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి, మాజీ ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, ఎస్సీ/ ఎస్ టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, గజ్వేల్ మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్, వైస్ చైర్‌పర్సన్ కళ్యాణ్కర్ పద్మాబాయి నర్సింగ్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ చందన రవీందర్ మాట్లాడుతూ, తాను కూడా గతంలో ఉపాధ్యాయురాలిగా పనిచేసిన అనుభవం ఉందని తెలిపారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉండే బాధ్యతలు, కష్టాలు, సవాళ్లు తనకు ప్రత్యక్షంగా తెలుసునన్నారు. విద్యార్థులకు పాఠాలు బోధించడంతో పాటు వారి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దడం, ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపించడం, వారి సమస్యలను అర్థం చేసుకుని సరైన మార్గంలో నడిపించడం ఉపాధ్యాయులపై ఉన్న గొప్ప బాధ్యత అని పేర్కొన్నారు. తాను విద్యార్థిగా ఉన్న రోజుల్లో ఎదుర్కొన్న కష్టాలు, ఆ సమయంలో ఉపాధ్యాయులు అందించిన ప్రోత్సాహాన్ని ఆమె ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఒక ఉపాధ్యాయుడు తరగతి గదిలో బోధించే పాఠం విద్యార్థి జీవితాన్ని మార్చగలదని, ఉపాధ్యాయులు తమ వ్యక్తిగత సమస్యలను పక్కనపెట్టి విద్యార్థుల భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమిస్తారని అన్నారు. ఉపాధ్యాయుల సేవలకు ఎంత గౌరవం ఇచ్చినా తక్కువేనని కొనియాడారు. అనంతరం ఉత్తమ సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి గురుపూజోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వాణి విద్యాలయం ప్రిన్సిపాల్ సంగని సరళ, కరస్పాండెంట్ సంగని మధుబాబు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రొట్టెల శ్రీనివాస్, ట్రస్మా ప్రతినిధులు, వివిధ పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్ ఆర్‌బిఎం హాస్పిటల్లో ఉచిత మెగా వైద్య శిబిరం

**పేద,మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ వైద్య సేవలు**

**సీజనల్ వ్యాధులు, పౌష్టికాహారం వాటి**

**పోషక విలువలపై ప్రజలకు ప్రత్యేక అవగాహన**





సెప్టెంబర్ 06,అరుణ ప్రభ : మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్లో అనుభవజ్ఞులైన వైద్య నిపుణుల పర్యవేక్షణలో పేద మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్యసేవలందిస్తూ విశేష ప్రజాదరణ పొందిన ఆర్బిఎం హాస్పిటల్లో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ సప్పిడి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో రక్త పరీక్షలు, బిపి,ఈసీజీ, మధుమేహ, కాలేయ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. అంతేకాకుండా సుమారు 200 మందికి సాధారణ ఆరోగ్య సమస్యలతో పాటు, ఎముకలు ,కీళ్ల సమస్యలు, దంత పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ అనుభవజ్ఞులైన ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ కారుణ్య, ప్రముఖ న్యూట్రిషనీస్ట్ డాక్టర్ మమత, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ కౌశిక్, ఆర్థోపెడిషన్ డాక్టర్ జగదీష్, దంత వైద్య నిపుణులు డాక్టర్ దినేష్, మొదలైన వైద్యుల పర్యవేక్షణలో 24 గంటలు బోడుప్పల్ పరిసర ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని, ప్రజలకు పౌష్టిక ఆహారం ప్రాముఖ్యత, వాటిలోని పోషక విలువలు, సీజనల్ వ్యాధుల పట్ల ప్రత్యేక అవగాహన కల్పిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ వైద్యులు, వైద్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# మద్యం తాగి వాహనాలు నడపరాదు

**ట్రాఫిక్ నిబంధనలు**

**ప్రతి ఒక్కరూ పాటించాలి: ఎస్సై ఎన్. రమేష్ గౌడ్**



ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 6 (అరుణప్రభ న్యూస్): మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా ప్రాణాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని, మద్యం తాగి వాహనాలు నడపరాదని ఎల్లారెడ్డిపేట ఎస్సై ఎన్. రమేష్ గౌడ్ సూచించారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఆయన తెలిపారు. ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామ శివారులో ఆదివారం సాయంత్రం ఎస్సై ఎన్. రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి, వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. కార్లు, ఇతర మోటారు వాహనాలు నడిపే వారు సీటు బెల్ట్ ధరించడం తప్పనిసరి అని తెలిపారు. అతివేగంగా వాహనాలు నడపడం ప్రమాదకరమని, వేగాన్ని నియంత్రించుకుని ప్రయాణించాలని సూచించారు. అలాగే మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు సూచించారు. వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ తదితర ధ్రువపత్రాలను తప్పనిసరిగా కలిగి ఉండాలని, వాహనదారులు చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల డ్రైవర్‌తో పాటు రోడ్డుపై ప్రయాణించే ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదం ఏర్పడుతుందని ఎస్సై రమేష్ గౌడ్ హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు చేపడుతున్న తనిఖీలకు వాహనదారులు సహకరించాలని కోరారు. ఈ డ్రంక్ అండ్ డ్రైవ్ వాహన తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం.. గుర్తింపు కోసం పోలీసుల విజ్ఞప్తి



ధర్మవరం, సెప్టెంబరు 6; (అరుణ ప్రభ న్యూస్): ధర్మవరం పట్టణంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. పాలిటెక్నిక్ కళాశాల సమీపంలోని హనుమంతరెడ్డి వ్యవసాయ భూమిలో సుమారు 45-50 ఏళ్ల వయస్సు కలిగిన ఓ వ్యక్తి అచేతనంగా పడి ఉండటాన్ని గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అతడిని ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడి ఆనవాళ్లు: సుమారు 45-50 ఏళ్ల వయస్సు, పర్పుల్ రంగు షర్ట్, నీలం రంగు లుంగీ/బ్రరిడి, గ్రే రంగు అండర్‌వేర్ ధరించి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అండర్‌వేర్‌పై "ఎంఎస్ఎఫ్ స్కోప్" అని ముద్ర ఉన్నట్లు పేర్కొన్నారు. మృతుడి వివరాలు తెలిసిన వారు, లేదా తమ కుటుంబ సభ్యులు, బంధువుల్లో ఎవరైనా ఇటీవల కనిపించకుండా పోయినట్లయితే ధర్మవరం 2 టౌన్ సీఐ - 6305800429, ఎస్సై -9848424349 నంబర్లను సంప్రదించాలని పోలీసులు కోరారు.

## 30 ఏళ్ల అనుభవానికి దక్కిన గౌరవం

**రంగారెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న రుద్రాణి**




అరుణప్రభ ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం విజ్ఞాన్ హై స్కూల్ ప్రిన్సిపల్ గత 30 ఏళ్లుగా ఉపాధ్యాయ వృత్తినీ ఎంచుకొని తమకంటూ ఒక గౌరవం సంపాదించుకొని స్కూల్ ని స్థాపించి ఇబ్రహీంపట్నం ని యోజకవర్గం స్థాయిలో అతి తక్కువ ఫీజులతో ఉత్తమ ఫలితాలను సాదిస్తూ స్కూలుని నడుపుతున్నారు.. 30 ఏళ్లుగా ఎన్నో ఆటుపోటులు, అడ్డంకులు, అవరోధాలు దాటుకొని ఈ రోజు రంగారెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును డీఈవో చేతుల మీదుగా అందుకున్నారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు పొందినందుకు సంతోషంగా ఉంది. ఎల్లప్పుడూ విద్యార్థులను తీర్చిదిద్దుతూ విద్యార్థులను మంచి మార్గంలో నడపడం కోసం నిరంతరం కృషి చేస్తాను.. అదేవిధంగా విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించేటట్టు కృషి చేస్తానని తెలిపారు ఈ అవార్డు నన్ను వరించినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నాను అని ఈ సందర్భంగా తెలిపారు.



## మీడియా మిత్రులకు జీఎంఆర్ ఫౌండేషన్ చేయూత

**పత్రికా, మీడియా ప్రతినిధులకు ప్రత్యేకంగా బ్యాగుల పంపిణీ**

**మీడియా సేవలను గుర్తిస్తూ కార్యక్రమం నిర్వహణ**

**ప్రజా సమస్యలను వెలుగులోకి తేవడంలో మీడియా పాత్ర కీలకం**

**మీడియా మిత్రులతో ఆత్మీయంగా మమేకమైన జీఎంఆర్ ప్రతినిధులు**

**సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ**

కంగ్టి: పత్రికా, మీడియా మిత్రుల సేవలను గుర్తిస్తూ జీఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారికి బ్యాగులను పంపిణీ చేశారు. జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుళ్లపు మచ్చేందర్ ఆదేశాల మేరకు మీడియా ప్రతినిధులకు ప్రత్యేకంగా బ్యాగులను అందజేశారు. ఈ సందర్భంగా మీడియా మిత్రులతో ఫౌండేషన్ ప్రతినిధులు ఆత్మీయంగా మమేకమై వారి సేవలను అభినందించారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం, ప్రజల దృష్టికి తీసుకురావడంలో పత్రికా, మీడియా ప్రతినిధుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. సమాజంలో ప్రజలకు, పాలకులకు మధ్య వారధిగా మీడియా పనిచేస్తోందని అన్నారు. మీడియా రంగంలో పనిచేస్తున్న ప్రతినిధుల సంక్షేమానికి జీఎంఆర్ ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. భవిష్యత్తులోనూ మీడియా మిత్రులకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ అనుముల మారుతి, కంగ్టి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గంగారం, నాగలిగిద్ద మండల మాజీ వైస్ ఎంపీపీ పండరి యాదవ్‌తో పాటు పలువురు నాయకులు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.



## గోవిందరాజుల స్వామివారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

ఎల్లారెడ్డి పేట (అరుణప్రభ న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం చందుర్తి మండలం సనుగుల గ్రామంలోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత గోవిందరాజుల స్వామివారిని ఆదివారం ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వేదపండితుల ఆశీర్వచనాలు స్వీకరించారు. ఆలయ సంప్రదాయాల ప్రకారం పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి, భక్తులకు అందుతున్న సౌకర్యాలపై కమిటీ సభ్యులతో ఆయన మాట్లాడినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీ శ్రీదేవి భూదేవి సమేత గోవిందరాజుల స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులకు మేలు జరగాలని, పాడిపంటలతో రైతు కుటుంబాలు సంతోషంగా ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

అరుణ ప్రభ
ARUNAPRABHA TELUGU DAILY
సోమవారం, సెప్టెంబరు 7, 2026

# ఎల్లారెడ్డిపేటలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

## పద్మశాలి ఉపాధ్యాయులకు ఘన సన్మానం





ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 6 (అరుణప్రభ): రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రానికి చెందిన పద్మశాలి కులబాంధవులైన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఎల్లారెడ్డిపేట మండల పరిధిలోని రాచర్ల గొల్లపల్లి జడ్పీహెచ్ఎస్‌లో పనిచేస్తున్న డి. సంజీవ్ కుమార్, వెంకటాపూర్ జడ్పీహెచ్ఎస్‌లో పనిచేస్తున్న మ్యాన రవి ఉపాధ్యాయులను మండల పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు వనం రమేష్, కార్య నిర్వాహక కమిటీ సభ్యులు, కులబాంధవులు శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సం దర్భంగా పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు వనం రమేష్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్య త్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. విద్యార్థులకు కేవలం విద్యాబోధన చేయడమే కాకుండా, వారిలో క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్య తలను పెంపొందించడంలో ఉపాధ్యాయులు చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులని, వారి సేవలను గుర్తించి గౌరవించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వనం రమేష్ తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పద్మశాలి సమాజానికి చెందిన ఉపాధ్యాయులను సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. సన్మాన కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం కార్యనిర్వాహక కమిటీ సభ్యులు, కులబాంధవులు తదితరులు పాల్గొని ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# రాష్ట్ర మహాసభలకు బస్సుల్లో బయలుదేరిన ఏఐటీయూసీ నేతలు కార్మికులు




అరుణప్రభ 6 సెప్టెంబర్ మహబూబాబాద్ అర్బన్ : కరీంనగర్ లో నేటినుండి సెప్టెంబర్ 6 7 8 న జరుగుతున్న ఏఐటీయూసీ నాలుగవ తెలంగాణ రాష్ట్ర మహాసభలకు మానుకోట జిల్లా నుండి వందలాదిమంది నేతలు కార్మికులు బస్సుల్లో కదిలి వెళ్లారు ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బి అజయ్ సారధి రెడ్డి ప్రధాన కార్యదర్శి రేషపల్లి నవీన్ లు మాట్లాడుతూ లక్షలాదిమందితో నేడు 6 తేదీన మొదటిరోజు బహిరంగ సభ జరుగుతుందన్నారు ఈ బహిరంగ సభకు ఏఐటీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అమరజిత్ కౌర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తారన్నారు దేశంలో కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై మూడు రోజులపాటు జరిగే రాష్ట్ర మహాసభలో చర్చించి భవిష్యత్తు ఆందోళనలు చేస్తామన్నారు మానుకోట జిల్లా నుండి వందలాదిమంది మహాసభలో పాల్గొంటారని ఈ మహాసభల్లో సంఘటిత అసంఘటిత కార్మికుల సమస్యల చర్చిస్తారన్నారు ఈ సందర్భంగా కార్మికులకు అండగా ఏఐటీయూసీ భవిష్యత్తులో కార్మికుల పక్షాన పోరాటాలు చేస్తుందని తెలిపారు ఈ సందర్భంగా ఏఐటీయూసీ నేతలు వెలుగు శ్రావణ్ మంద శంకర్ తండా శ్రీనాథ్ కొండమీది రవి చిర్రా లక్ష్మీనరసమ్మ ఎండి మహమూద్ జాక్కరయ్య రాము నాగరాజ, ఉప్పలయ్య, ముత్యాలు, వందలాది మంది కార్మికులు పాల్గొన్నారు

# వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలన అంత శూన్యం





అరుణ ప్రభ పాలకుర్తి సెప్టెంబర్ : పాలకుర్తి మండలం మాజీ జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో పాలకుర్తిలో మిషన్ భగీరథ ట్యాంకులను పరిశీలించి, పల్లెల్లో తాగునీరు, పారిశుద్ధ్య సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సారథ్యంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పాలకుర్తిని టూరిజం హబ్‌గా అభివృద్ధి చేసేందుకు ?25 వేల కోట్లతో హరిత హోటల్స్‌కు నిధులు మంజూరు చేసి భూమిపూజ చేసినా, కాంగ్రెస్ ప్రభుత్వం ఆ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడం లేదని ఆరోపించారు. పాలకుర్తి, బొమ్మెర, వల్మీడి గ్రామాలను ఆధ్యాత్మిక కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు చేపట్టిన అభివృద్ధి పనులను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మధ్యలోనే వదిలేసిందని విమర్శించారు. మిషన్ భగీరథ నీరు సక్రమంగా అందించాలి, హరిత హోటల్స్ పనులు కొనసాగించాలి, ఆధ్యాత్మిక అభివృద్ధి పనులు పూర్తి చేయాలి, పల్లెల్లో పారిశుద్ధ్య సమస్యలు పరిష్కరించాలిహామీలు ఇచ్చి వెయ్యి రోజులు గడిచినా అమలు లేదు గత ప్రభుత్వం ప్రారంభించిన అభివృద్ధి పనులకు దిక్కులేదు. ప్రజల కోసం బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుంది. మాజీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్ కుమార్. మాజీ ఎంపీపి నల్లా నాగిరెడ్డి, పాలకుర్తి సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న గౌడ్, జిల్లా నాయకులు మహేందర్ నాయక్, పాము శీను, మాచర్ల ఎల్లయ్య, కడుదుల కర్ణాకర్ రెడ్డి, రేపాల అశోక్, కోల నారాయణ గాధపాక కిరణ్, తదితరులు పాల్గొన్నారు

# బాల్య వివాహాల నిర్మూలనకు భువన్ రిభు పోరాటం.. అంతర్జాతీయ గుర్తింపు!

### నవంబర్ 27న అంతర్జాతీయ బాల్య వివాహాల నిర్మూలన దినోత్సవం

### జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ వ్యవస్థాపకుడు భువన్ రిభుకు అశ్రిత ప్రత్యేక ధన్యవాదాలు

### బాలల న్యాయమైన హక్కుల కోసం సాగిన ఉద్యమానికి ఐక్యరాజ్యసమితి గుర్తింపు





అరుణ ప్రభ -- శంషాబాద్, సెప్టెంబర్ 6: బాల్య వివాహాల నిర్మూలన, బాలల న్యాయమైన హక్కుల పరిరక్షణ కోసం జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ వ్యవస్థాపకుడు భువన్ రిభు సాగిస్తున్న నిరంతర పోరాటానికి అంతర్జాతీయ గుర్తింపు లభించడం పట్ల అశ్రిత సామాజిక సంస్కరణ, ఏకీకరణ ఉ ఆలోచన సంఘం హర్షం వ్యక్తం చేసింది. నవంబర్ 27ను అంతర్జాతీయ బాల్య వివాహాల నిర్మూలన దినోత్సవంగా గుర్తించే దిశగా ఐక్యరాజ్యసమితి తీసుకున్న నిర్ణయాన్ని సంఘం స్వాగతించింది. పిల్లల న్యాయమైన హక్కుల పరిరక్షణతో పాటు బాల్య వివాహాల నిర్మూలన కోసం భువన్ రిభు నేతృత్వంలో సాగుతున్న ఉద్యమం దేశవ్యాప్తంగా విస్తరించిందని అశ్రిత ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ ఉద్యమాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు చేసిన కృషికి భువన్ రిభు, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంస్థకు అశ్రిత తరఫున ప్రత్యేక ధన్యవాదాలు, హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అశ్రిత డైరెక్టర్ ఎస్. నాగరాజు మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలనకు కేవలం చట్టపరమైన చర్యలే కాకుండా విస్తృతమైన సామాజిక చైతన్యం కూడా అవసరమన్నారు. పాఠశాలలు, పంచాయతీలు, గ్రామాల స్థాయిలో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ బాలికల విద్య కొనసాగింపునకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్ జిల్లాలో అశ్రిత ఆధ్వర్యంలో ఇప్పటివరకు 242 బాల్య వివాహాలను అడ్డుకున్నట్లు ఆయన తెలిపారు. సమాజంలోని ప్రతి వర్గం బాలల హక్కుల పరిరక్షణలో భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందన్నారు. అశ్రిత ప్రోగ్రామ్ మేనేజర్ వి. పర్వతాలు మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టేందుకు గ్రామస్థాయి నుంచి విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి బాలికకు విద్య, రక్షణ, సమాన అవకాశాలు అందేలా సమాజంలోని అన్ని వర్గాలు సమష్టిగా కృషి చేయాలని కోరారు. అశ్రిత కోఆర్డినేటర్ మాధవి రెడ్డి మాట్లాడుతూ బాల్య వివాహాలను కేవలం ఒక సామాజిక సమస్యగా కాకుండా బాలల హక్కుల ఉల్లంఘనగా చూడాల్సిన అవసరం ఉందన్నారు. బాల్య వివాహాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడంతో పాటు పిల్లల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భువన్ రిభు, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంస్థకు అశ్రిత తరఫున ప్రత్యేక ధన్యవాదాలు, అభినందనలు తెలియజేశారు. బాలల న్యాయమైన హక్కుల కోసం సాగుతున్న ఈ ఉద్యమం మరింత బలోపేతం కావాలని, బాల్య వివాహాలు లేని సమాజ నిర్మాణం కోసం ఈ కృషి మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.

# ధర్మవరంలో రెండు రోజుల పర్యటనకు మంత్రి సత్యకుమార్

## మెగా జాబ్ మేళా, యోగా సెంటర్ ప్రారంభం.. ఓబీసీ సమావేశంలో పాల్గొననున్న మంత్రి



ధర్మవరం, సెప్టెంబర్ 6; (అరుణ ప్రభ న్యూస్) : మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ సెప్టెంబర్ 8, 9 తేదీల్లో ధర్మవరం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.

**సెప్టెంబర్ 8న జాబ్ మేళా**

సంస్కృతి సేవా సమితి, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 10 గంటలకు సీఎన్‌బీ కళ్యాణ మండపంలో నిర్వహించే మెగా జాబ్ మేళాలో సత్యకుమార్ యాదవ్ పాల్గొంటారు. నిరుద్యోగ యువతకు విద్యార్హతలు, నైపుణ్యాలకు అనుగుణంగా ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు.

**సెప్టెంబర్ 9న యోగా సెంటర్ ప్రారంభం**

బుధవారం ఉదయం 9 గంటలకు కళాజ్యోతి సర్కిల్‌లోని మున్సిపల్ కాంప్లెక్స్‌పై ఏర్పాటు చేసిన యోగా సెంటర్‌ను మంత్రి ప్రారంభిస్తారు. అనంతరం ఉదయం 10 గంటలకు ధర్మవరం రూరల్ మండలం గొట్లూరులో నిర్వహించే ఓబీసీ జిల్లా కార్యవర్గ సమావేశంలో పాల్గొంటారు. ఓబీసీ సంక్షేమం, ప్రభుత్వ పథకాలు, సామాజిక, ఆర్థిక అభివృద్ధి అంశాలపై సమావేశంలో చర్చించనున్నారు.



# పార్టీ బలోపేతానికి విద్యార్థులే కీలకపాత్ర

## జిల్లా పార్టీ అధ్యక్షులు మంచి రెడ్డి కిషన్ రెడ్డి

అరుణ ప్రభ ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ మంచిరెడ్డి కిషన్ రెడ్డి గారు, రాష్ట్ర నాయకులు శ్రీ క్యామ మల్లేష్ గారు, శ్రీ మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి(బంటి). ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి విద్యార్థి విభాగం నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.. రాను నున్న రోజు లో విద్యార్థి నాయకులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలి అని మళ్ళీ ఎన్నికల్లో దీ=ా పార్టీ విజయం సాధిస్తుంది అని వారు దిమ్మ వ్యక్తం చేశారు. నూతన పార్టీ కార్యాలయం ప్రారంభ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపిన వారు లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్, మున్సిపాలిటీ అధ్యక్షులు మడుపు శివ సాయి, మండల్ అధ్యక్షులు ఆంబోతు ప్రవీణ్ (బొట్టు) నాయక్, నియోజకవర్గం నాయకులు సర్పంచ్ రాఘవేంద్ర గౌడ్, పి శివ కుమార్,కొత్త గణేష్ గౌడ్ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.





# కేశాఖండన మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

నారాయణఖేడ్ నియోజకవర్గం : నిజాంపేట్ మండల పరిధిలోని బాచేపల్లి గ్రామ ఆప్తులు పత్రీ నరేష్ ముదిరాజ్ గారి కుమార్తె యొక్క కేశాఖండన మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న చిన్నారినీ ఆశీర్వదించిన గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు శ్రీకాంత్ గ్రామ సర్పంచ్, పెంటయ్య ఉప సర్పంచ్,దుర్గా రెడ్డి, బాబ్య నాయక్,శివకుమార్,హనుమశీడ్లు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ మండల కార్యదర్శిగా కాపవరపు రవి

## మండల ఉపాధ్యక్షులుగా నేవూరి శ్రీనివాస్ రెడ్డి

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 6 (అరుణప్రభ న్యూస్): భారతీయ జనతా పార్టీ ఎల్లారెడ్డిపేట మండల కార్యదర్శిగా కాపవరపు రవి, మండల ఉపాధ్యక్షులుగా నేవూరి శ్రీనివాస్ రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు రేపాక రామచంద్రారెడ్డి వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన నాయకులను పార్టీ నాయకులు అభినందించారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధర్మవరం మున్సిపల్ ఎన్నికలు.. ప్రజల అజెండా

## గెలిచేది ఎవరో కాదు.. గెలవాల్సింది ధర్మవరం!

## కొత్త పాలకవర్గం ముందున్న ప్రజల అభివృద్ధి అజెండా





ధర్మవరం, సెప్టెంబరు 6 (అరుణ ప్రభ న్యూస్): మున్సిపల్ ఎన్నికల్లో ఎవరు గెలుస్తారు? ఏ పార్టీ అధికారంలోకి వస్తుంది? ఏ అభ్యర్థికి ప్రజల మద్దతు లభిస్తుంది? అనే చర్చ సహజమే. కానీ ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాతే అసలు పరీక్ష మొదలవుతుంది.

**ఎన్నికల్లో గెలుపు ఒక రోజు.. పాలన మాత్రం ఐదేళ్లు.**

ఆ ఐదేళ్లలో ధర్మవరం పట్టణం ఏ దిశగా ప్రయాణిస్తుంది? ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు ఎంతవరకు మెరుగుపడతాయి? మున్సిపల్ నిధులు ఏ విధంగా వినియోగిస్తారు? పనుల్లో నాణ్యత ఎలా ఉంటుంది? ప్రజల ఫిర్యాదులకు ఎంత వేగంగా స్పందిస్తారు? పాలనలో ఎంత పారదర్శకత ఉంటుంది? అన్నదే కొత్త పాలకవర్గం పనితీరుకు అసలు కొలమానం. ఈ నేపథ్యంలో ఎన్నికల వేళ రాజకీయ హామీలకే పరిమితం కాకుండా.. ధర్మవరం అభివృద్ధికి ప్రజల అజెండా ఏమిటన్న దానిపై చర్చ జరగాల్సిన అవసరం ఉంది.

**ప్రజల ముందున్న 15 అంశాల అభివృద్ధి అజెండా**

**1. ఐదేళ్ల సమగ్ర పట్టణ అభివృద్ధి ప్రణాళిక**

తాత్కాలిక పనులకు కాకుండా వచ్చే ఐదేళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని సమగ్ర ప్రణాళిక రూపొందించాలి.

**2. శాశ్వత తాగునీటి పరిష్కారం**

తాగునీటి సరఫరాలో అంతరాయాలు, నీటి కొరతకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా చర్యలు చేపట్టాలి.

**3. సమగ్ర డ్రైనేజీ వ్యవస్థ**

పట్టణంలోని ప్రధాన, అంతర్గత ప్రాంతాల్లో డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి.

**4. నాణ్యమైన రహదారులు**

రోడ్లు నిర్మించి వదిలేయకుండా వాటి నాణ్యత, నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి.

**5. శాస్త్రీయ చెత్త నిర్వహణ**

చెత్త సేకరణ, తరలింపు, వేరు చేయడం, వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణకు సమర్థవంతమైన వ్యవస్థ అవసరం.

**6. వీధిలైట్ల సమర్థ నిర్వహణ**

వీధిలైట్ల మరమ్మతులకు స్పష్టమైన వ్యవస్థ, ఫిర్యాదుల పరిష్కారానికి కాలపరిమితి ఉండాలి.

**7. మున్సిపల్ ఆదాయాన్ని పెంచే ప్రణాళిక**

పట్టణ అభివృద్ధికి అవసరమైన ఆదాయ వనరులను పెంచే మార్గాలను మున్సిపాలిటీ అన్వేషించాలి.

**8. మున్సిపల్ ఆస్తుల పరిరక్షణ**

మున్సిపల్ భూములు, ఆస్తుల వివరాలను భద్రపరచి, వాటి పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి.

**9. పారదర్శక భవన అనుమతుల వ్యవస్థ**

భవన నిర్మాణ అనుమతుల ప్రక్రియలో స్పష్టత, పారదర్శకత ఉండాలి.

**10. మున్సిపల్ పనుల పూర్తి సమాచారం ప్రజలకు**

ఏ పని? ఎంత వ్యయం? ఎవరి ఆధ్వర్యంలో? ఎప్పుడు ప్రారంభం? ఎప్పుడు పూర్తి? వంటి వివరాలు ప్రజలకు అందుబాటులో ఉండాలి.

**11. పనుల నాణ్యతపై జవాబుదారీతనం**

ప్రజా నిధులతో చేపట్టే ప్రతి పనిలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలి. నాణ్యత లోపిస్తే బాధ్యత ఎవరిదో స్పష్టంగా ఉండాలి.

**12. వార్డుల వారీగా అభివృద్ధి ప్రాధాన్యతలు**

ప్రతి వార్డులోని సమస్యలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టాలి.

**13. ప్రజా ఫిర్యాదులకు కాలపరిమితి**

ప్రజలు ఇచ్చే ఫిర్యాదులకు రశీదు, పరిష్కార స్థితి, నిర్ణీత కాలపరిమితి ఉండే విధానం అవసరం.

**14. ప్రతి ఏడాది మున్సిపల్ పనితీరుపై శ్వేతపత్రం**

ఏడాదిలో ఎంత నిధులు వచ్చాయి? ఎంత ఖర్చు చేశారు? ఏ పనులు పూర్తయ్యాయి? ఏవి పెండింగ్‌లో ఉన్నాయి? అనే వివరాలను ప్రజల ముందుంచాలి.

**15. వార్షిక ప్రజా సమీక్ష**

పాలకవర్గం పనితీరుపై ప్రతి ఏడాది ప్రజలతో బహిరంగ సమీక్ష నిర్వహించడం ద్వారా జవాబుదారీతనాన్ని పెంచాలి.

**డ్రైనేజీ, తాగునీటికి శాశ్వత పరిష్కారం.. ప్రజల ప్రధాన డిమాండ్**

ధర్మవరం పట్టణ అభివృద్ధిలో తాగునీరు, డ్రైనేజీ వంటి మౌలిక వసతులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది. సమస్య వచ్చినప్పుడు తాత్కాలిక చర్యలు చేపట్టడం కాకుండా, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని శాశ్వత పరిష్కారాలపై దృష్టి పెట్టాలి.

**పరిశుభ్రమైన ధర్మవరం..**
**శాస్త్రీయ చెత్త నిర్వహణే లక్ష్యం**

పట్టణ పారిశుధ్యం కేవలం మున్సిపల్ సిబ్బంది బాధ్యత మాత్రమే కాదు. ప్రజల భాగస్వామ్యంతో పాటు చెత్త సేకరణ, తరలింపు, వ్యర్థాల నిర్వహణకు సమర్థవంతమైన వ్యవస్థ అవసరం. పరిశుభ్రమైన ధర్మవరం కోసం మున్సిపాలిటీతో పాటు ప్రజలు కూడా భాగస్వాములు కావాలి.

**పారదర్శకతే ప్రజల హక్కు**

మున్సిపల్ పాలనలో పారదర్శకతకు మరింత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది. ప్రజా నిధులతో చేపట్టే పనులు, వాటి అంచనా వ్యయం, పురోగతి, పూర్తిస్థితి వంటి సమాచారాన్ని ప్రజలకు సులభంగా అందుబాటులో ఉంచితే పాలనపై నమ్మకం మరింత పెరుగుతుంది. అధికారిక వెబ్‌సైట్, ప్రజా సమాచార వ్యవస్థల ద్వారా అందుబాటులో ఉంచగల సమాచారాన్ని ప్రజలకు సులభంగా లభించేలా చేయడం కూడా పారదర్శక పాలనలో భాగమే.

**ఎన్నికల తర్వాతే అసలు బాధ్యత**

ఎన్నికల సమయంలో అభ్యర్థులు తమ ప్రణాళికలను ప్రజలకు వివరిస్తారు. అయితే ఎన్నికలు పూర్తయ్యాక ఆ హామీలు, ప్రణాళికలు ఎంతవరకు అమలయ్యాయో ప్రజలు ప్రశ్నించే హక్కు కలిగి ఉంటారు.

తమ వార్డులో గతంలో జరిగిన అభివృద్ధి పనులు ఏమిటి? ఇంకా పరిష్కారం కాని సమస్యలు ఏమిటి? రాబోయే ఐదేళ్లలో ఏం చేయాలి? అనే అంశాలపై అభ్యర్థుల నుంచి స్పష్టత కోరడం ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుంది.

**అరుణ ప్రభ ముగింపు విశ్లేషణ**

పార్టీలు మారవచ్చు.. పాలకులు మారవచ్చు.. అధికారులు మారవచ్చు. కానీ ధర్మవరం ప్రజల అవసరాలు మాత్రం మారవు.

అందుకే ఈ ఎన్నికల్లో “ఎవరు గెలుస్తారు?” అనే ప్రశ్నతో పాటు..

“ఎవరు గెలిచినా ధర్మవరం కోసం ఏం చేయాలి?” అనే ప్రశ్న కూడా ప్రజా చర్చలో ఉండాలి.

ఎన్నికల ఫలితం ఒక పార్టీకి లేదా ఒక అభ్యర్థికి విజయం కావచ్చు. కానీ ఐదేళ్ల పాలనలో ప్రజల జీవితాల్లో కనిపించే మార్పే నిజమైన విజయం.

**కుర్చీ ఎవరిదైనా.. మున్సిపాలిటీ ప్రజలదే.**

పదవి ఎవరికైనా.. జవాబుదారీతనం తప్పనిసరి.
పార్టీ ఏదైనా.. ధర్మవరం అభివృద్ధే ప్రజల అజెండా.

**- అరుణ ప్రభ న్యూస్**

### ప్రజల ప్రశ్న.. పాలకుల బాధ్యత

**ప్రజల పన్నులతో ప్రభుత్వ వ్యవస్థ నడుస్తోంది.. ప్రజల ఓట్లతో ప్రజా ప్రతినిధులు అధికారంలోకి వస్తున్నారు.**

**అందుకే ప్రభుత్వ ఉద్యోగుల నుంచి ప్రజలు ఆశించేది ఒక్కటే -నిజాయితీగా విధులు నిర్వర్తించి, ప్రజలకు అందాల్సిన సేవలను బాధ్యతగా అందించాలి.**

**ప్రజల ఓట్లతో అధికారం చేపట్టిన ప్రజా ప్రతినిధుల నుంచి కూడా ప్రజలు ఆశించేది ఒక్కటే - ప్రజలు అప్పగించిన అధికారాన్ని దుర్వినియోగం చేయకుండా, వారి అవసరాలు, సంక్షేమం, పట్టణ అభివృద్ధి కోసం వినియోగించాలి.**

**అధికారం ఒక హోదా కాదు.. ప్రజలు అప్పగించిన బాధ్యత.**

**ఉద్యోగం కేవలం విధి కాదు.. ప్రజలకు అందించాల్సిన సేవ.**

**ప్రజల డబ్బు..**
**ప్రజల ఓట్లు.. ప్రజల కోసమే పాలన**

# భోగాపురంలో దారుణం: డబ్బులివ్వలేదని యువకుడికి తాళ్లు కట్టి, బైక్‌తో లాక్కెళ్లిన మెకానిక్

**బైక్ రిపేర్ డబ్బుల కోసం యువకుడిపై దారుణ దాడి**

**మెడకు, చేతులకు తాళ్లు కట్టి రోడ్డుపై ఈడ్చుకెళ్లిన మెకానిక్**

**విజయనగరం జిల్లా భోగాపురంలో జరిగిన అమానుష ఘటన**

**ప్రధాన నిందితుడు మహేశ్‌తో పాటు**
**ఐదుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు**

**నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు**



జిల్లాలోని భోగాపురంలో అమానుష ఘటన చోటుచేసుకుంది. చిన్నపాటి నగదు బాకీ కోసం ఓ యువకుడి మెడకు, చేతులకు తాళ్లు కట్టి, నడిరోడ్డుపై ఈడ్చుకెళ్లిన దారుణం స్థానికంగా కలకలం రేపింది. బాధితుడి ఫిర్యాదుతో తీవ్రంగా స్పందించిన పోలీసులు, ఈ ఘటనకు పాల్పడిన ప్రధాన నిందితుడు మహేశ్‌తో సహా మొత్తం ఐదుగురిని అరెస్ట్ చేసి కఠిన సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం, రామచంద్రరాజుపేటకు చెందిన రాజేశ్ అనే యువకుడు, భోగాపురంలోని మహేశ్ అనే మెకానిక్ వద్ద ఓ బైక్‌ను ట్రయల్ రన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు ఓ కారును ఢీకొట్టాడు. దానికి అయిన మరమ్మతుల ఖర్చును మహేశ్ సోదరుడు చెల్లించగా, ఆ డబ్బును రాజేశ్ తిరిగి ఇవ్వడంలో ఆలస్యం చేశాడు. ఈ క్రమంలో శనివారం రాత్రి మహేశ్, తన స్నేహితులతో కలిసి రాజేశ్ ను అడ్డగించి, బలవంతంగా ఓ మెకానిక్ షెడ్‌కు తీసుకెళ్లారు. రాత్రంతా అక్కడే నిర్బంధించి, చితకబాది, రూ. 30,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతటితో ఆగకుండా, ఆదివారం ఉదయం రాజేశ్ చొక్కా విప్పించి, చేతులకు, మెడకు తాళ్లు బిగించి భోగాపురం వీధుల్లో బైక్‌కు కట్టి ఈడ్చుకెళ్లారు. ఈ అమానుష దృశ్యాన్ని చూసి చలించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ హుటాహుటిన భోగాపురం చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. గంటల వ్యవధిలోనే నిందితులు ఐదుగురినీ అదుపులోకి తీసుకున్నామని ఆయన తెలిపారు. నిందితులపై హత్యాయత్నం (అటెంప్ట్ మర్డర్), ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంతో పాటు ఇతర నాన్-బెయిలబుల్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ స్పష్టం చేశారు. నిందితులకు కఠిన శిక్ష పడేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రస్తుతం నిందితులందరినీ అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఘటనపై తదుపరి విచారణ కొనసాగుతోంది.

## కళ్లదానంతో మరో ఇద్దరి జీవితాల్లో వెలుగు



ధర్మవరం, సెప్టెంబర్ 6; (అరుణ ప్రభ న్యూస్) పట్టణంలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన పీటర్ అలియాస్ రమేష్ (36) అనారోగ్యంతో మృతి చెందారు. గత ఐదు నెలలుగా రెండు కిడ్నీలు విఫలమై చికిత్స పొందుతున్న ఆయన శనివారం రాత్రి ఆరోగ్యం విషమించడంతో కుటుంబ సభ్యులు కర్నూలులోని ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. తీవ్ర విషాదంలోనూ రమేష్ కుటుంబ సభ్యులు మానవత్వాన్ని చాటుకున్నారు. ఆయన భార్య హేమలత, కుమార్తెలు షారోన్, సలోమి, కుమారుడు జస్వంత్ ఆయన రెండు కళ్లను దానం చేసేందుకు ముందుకొచ్చారు. దీంతో రమేష్ మరణానంతరం మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపనున్నారు. రమేష్ మృతితో ఇందిరమ్మ కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యుల కళ్లదాన నిర్ణయాన్ని పలువురు అభినందించారు.ం



## రాష్ట్ర అవార్డుతో బాధ్యత మరింత పెరిగింది

ధర్మవరం, సెప్టెంబర్ 6; (అరుణ ప్రభ న్యూస్) రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని ధర్మవరం ప్రభుత్వ మోడల్ ఇంటర్మీడియట్ కళాశాల ఫిజిక్స్ అధ్యాపకురాలు, రాష్ట్ర అవార్డు గ్రహీత పీవీ శ్రావణి తెలిపారు. సెప్టెంబర్ 5న గురుపూజోత్సవం సందర్భంగా విజయవాడలోని ఏవన్ కన్వెన్షన్ హాల్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా పురస్కార పత్రం, బంగారు పతకం, రూ.20 వేల నగదు చెక్కును అందుకున్నారు. 2013లో పుట్టపర్తి మోడల్ కళాశాలలో ఉద్యోగంలో చేరిన ఆమె 2022 నుంచి ధర్మవరం కళాశాలలో విధులు నిర్వహిస్తున్నారు. తొలిసారిగా రాష్ట్రస్థాయి అవార్డు రావడం ఎంతో ఆనందంగా ఉందని, భవిష్యత్తులో విద్యార్థులకు మరింత ఉత్తమ బోధన అందించేందుకు కృషి చేస్తానని శ్రావణి తెలిపారు. అవార్డు రావడంపై ప్రిన్సిపాల్ పద్మశ్రీ, అధ్యాపక, బోధనేతర సిబ్బంది ఆమెను అభినందించారు.



## ఉచిత దంత వైద్య శిబిరానికి విశేష స్పందన

ధర్మవరం, సెప్టెంబర్ 6; (అరుణ ప్రభ న్యూస్) శ్రీ రాఘవేంద్ర మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాల సహకారంతో రెడ్‌క్రాస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మేడాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉచిత దంత, ఫిజియోథెరపీ వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. క్యాంపు కోఆర్డినేటర్ చౌడయ్య మాట్లాడుతూ సుమారు 100 మందికి వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. రెడ్‌క్రాస్ లైఫ్ మెంబర్ సత్య నిర్ధారణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దంత, ఫిజియోథెరపీ సేవలతో పాటు భవిష్యత్ శిబిరాల్లో రక్తగ్రూపింగ్, రక్తంలో చక్కెర పరీక్షలు కూడా నిర్వహించాలని ఆయన సూచించారు. సేవలకు సహకరించిన బయన్న, అస్వర్థ నారాయణ, చౌడయ్య, డాక్టర్ రాఘవేంద్ర, మల్లికార్జున తదితరులను గ్రామ పెద్దలు సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ నాగార్జున, ఆరోగ్య కార్యకర్తలు హారిక, సుశీల, ఏ. కొండారెడ్డి, ఎల్ఐసీ ఏజెంట్ రాజా తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యమకారుల హామీల అమలుకు రిలే నిరాహార దీక్షలు

హైదరాబాద్: ప్రొఫెసర్ జయశంకర్ గారి అమరవీరుల దీక్షా శిబిరం వద్ద తెలంగాణ ఉద్యమకారుల అఖిలపక్ష సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 17వ తేదీ నుంచి రిలే నిరాహార దీక్షలు చేపట్టాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని సమావేశంలో నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయించారు. అదేవిధంగా అల్వాల్ సర్కిల్ ఉద్యమకారుల సహాయ నిధిని ఏర్పాటు చేయాలని సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాటం కొనసాగించాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పటోళ్ల సురేందర్ రెడ్డి, పుట్నాల కృష్ణ, డోలి సుధీర్, అనంతుల సంతోష్, బీజేపీ మల్లేష్, ముత్యాలు మహేష్, జామా మహేందర్ తదితర తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.

# డా. పెరుక రాజుకు 'సర్వేపల్లి రాధాకృష్ణ సాహితీ అనువాద పురస్కారం--2026'



### సైనికుడిగా దేశసేవ... సాహితీవేత్తగా భాషల మధ్య భావవారధి

### రవీంద్రభారతిలో ఘనంగా పురస్కార ప్రదానం

హైదరాబాద్, సెప్టెంబర్ 6: భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని కళా సాంస్కృతిక ఫౌండేషన్, మన సినిమా చాంబర్ తెలంగాణ, నవభారత్ సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఆదివారం పురస్కార ప్రదానోత్సవం, సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ జాతీయ కవి, రచయిత, విమర్శకుడు, అనువాదకుడు, బహుభాషావేత్త డా. పెరుక రాజుకు ప్రతిష్ఠాత్మక 'సర్వేపల్లి రాధాకృష్ణ సాహితీ అనువాద పురస్కారం--2026'ను ప్రదానం చేశారు. భారతీయ భాషల మధ్య సాహిత్య భావాలను, సంస్కృతులను అనుసంధానిస్తూ ఆయన చేస్తున్న విశిష్ట అనువాద సేవలకు, సామాజిక స్పృహతో కూడిన సాహిత్య కృషికి గుర్తింపుగా ఈ పురస్కారంతో సత్కరించారు. కూలీ--రైతు కుటుంబ నేపథ్యం నుంచి ఎదిగిన డా. పెరుక రాజు ప్రస్తుతం భారత సైన్యంలో జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్‌గా దేశానికి సేవలందిస్తున్నారు. సైనిక బాధ్యతలను నిర్వర్తిస్తూనే కవి, రచయిత, విమర్శకుడు, అనువాదకుడిగా సాహిత్య రంగంలో తనదైన ముద్ర వేస్తున్నారు. ఇప్పటికే 13 సాహితీ సంపుటాలను వెలువరించిన ఆయన, తెలుగు, ఆంగ్లంతో పాటు పలు భారతీయ భాషల సాహిత్యాన్ని పరస్పరం పరిచయం చేస్తూ భాషల మధ్య భావవారధిగా నిలుస్తున్నారు. ఆయన రచనల్లో దేశభక్తి, మానవత్వం, సామాజిక బాధ్యత, శ్రమజీవుల జీవన వాస్తవికత, సాంస్కృతిక ఐక్యత ప్రతిఫలిస్తాయి. సాహిత్యంతో పాటు సామాజిక సేవలోనూ డా. రాజు తనదైన సేవలను కొనసాగిస్తున్నారు. 'ప్రోత్సాహమే గొప్ప బహుమతి' అనే ఆశయంతో 'మై గిఫ్ట్' స్వచ్ఛంద సంస్థను స్థాపించి, ప్రతిభావంతులను ప్రోత్సహించడంతో పాటు పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ ఏడాదిలోనే డా. పెరుక రాజు పలు సాహితీ పురస్కారాలు, గౌరవాలను అందుకున్నారు. ఇటీవల ఇంటర్నేషనల్ అకాడమీ ఆఫ్ ఎథిక్స్ జీవితకాల సభ్యత్వం కూడా ఆయనకు లభించింది. ఆంగ్ల పత్రికల్లో సాహిత్య వ్యాసాలు, పుస్తక సమీక్షలు, కాలమ్స్ రాస్తూ తన సాహిత్య చింతనను విస్తృత పాఠకలోకానికి చేరువ చేస్తున్నారు. పురస్కారం అందుకున్న అనంతరం డా. పెరుక రాజు మాట్లాడుతూ, "ఈ గౌరవం నాది మాత్రమే కాదు. భాషల మధ్య గోడలు కాకుండా వారధులు నిర్మిస్తూ, మానవత్వాన్ని నమ్మి అక్షరాన్ని సృజించే ప్రతి సాహితీవేత్తకు ఈ పురస్కారాన్ని అంకితం చేస్తున్నాను. అనువాదం అంటే కేవలం పదాలను మరో భాషలోకి తీసుకెళ్లడం కాదు; ఒక హృదయాన్ని మరో హృదయానికి చేరవేయడం" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు డా. పెరుక రాజును పుష్పగుచ్ఛంతో స్వాగతించి, సన్మాన పత్రం, శాలువాతో ఘనంగా సత్కరించి లి'సర్వేపల్లి రాధాకృష్ణ సాహితీ అనువాద పురస్కారం--2026'లిను అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ రంజిత్, రాజేందర్, సినీ రచయిత రమేశ్, మన సినిమా ప్రతినిధులతో పాటు చలనచిత్ర దర్శకులు, సినీ ప్రముఖులు, రచయితలు, సాహితీవేత్తలు, విద్యావేత్తలు, కళాకారులు, విద్యార్థులు, యువత తదితరులు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. డా. పెరుక రాజుకు ఈ పురస్కారం లభించిన సందర్భంగా సాహితీ మిత్రులు, అభిమానులు, 'మై గిఫ్ట్' సభ్యులు, పుట్టినూరు ప్రజలు, సైనిక మిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఇదిలా ఉండగా, డా. పెరుక రాజు రచించిన 'జవాన్' తెలుగు కవితా సంపుటి, 'ూశ్రీశ్రీ ×ం ఔవశ్రీశ్రీ' ఆంగ్ల కవితా సంపుటి త్వరలో పాఠకుల ముందుకు రానున్నాయి. సైనిక జీవితం, సమాజం, మానవత్వం, జీవనానుభవాలను అక్షరబద్ధం చేసిన ఈ రచనలు ఆయన సాహిత్య ప్రస్థానంలో మరో రెండు మైలురాళ్లుగా నిలవనున్నాయి

# మంత్రి శ్రీధర్‌బాబుతో నీతి ఆయోగ్ సభ్యుడు డా. వీకే సారస్వత్ భేటీ

### 'తెలంగాణ సిలికాన్ ఫోటోనిక్స్ మిషన్'కు వ్యూహాత్మక రోడ్‌మ్యాప్‌ను రూపొందించడంపై చర్చ

నీతి ఆయోగ్ సభ్యుడు డా. వీకే సారస్వత్ ఆదివారం డా. బీఆర్ అంబేడ్కర్ తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. సిలికాన్ ఫోటోనిక్స్ రంగంలో ఉన్న అవకాశాలను తెలంగాణ అందిపుచ్చుకునేలా 'తెలంగాణ సిలికాన్ ఫోటోనిక్స్ మిషన్'కు దశలవారీ వ్యూహాత్మక రోడ్‌మ్యాప్‌ను రూపొందించడంపై ప్రధానంగా చర్చించారు. ఫోటోనిక్స్ వ్యాలీ కార్పొరేషన్ భవిష్యత్ కార్యాచరణ, ఇండియా సెమీకండక్టర్ మిషన్--2.0తో 'తెలంగాణ సిలికాన్ ఫోటోనిక్స్ మిషన్'ను అనుసంధానించేందుకు గల అవకాశాలపై సమీక్షించారు. రాష్ట్రంలో పరిశోధన నుంచి వాణిజ్య స్థాయి తయారీ వరకు సమగ్ర సిలికాన్ ఫోటోనిక్స్ ఎకోసిస్టమ్ అభివృద్ధి చేయడం, డిజైన్, పరిశోధన, తయారీ, ప్యాకేజింగ్, టెస్టింగ్, సరఫరా వ్యవస్థలను అనుసంధానించడంపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. పరిశోధన ఫలితాలను వాణిజ్యపరమైన సాంకేతిక పరిష్కారాలు, ఉత్పత్తులుగా మలిచేలా పరిశ్రమలు, విద్యాసంస్థలు, పరిశోధనా సంస్థల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. రాబోయే రోజుల్లో అధునాతన ఫోటోనిక్ ప్యాకేజింగ్, కో-ప్యాకేజ్డ్ ఆప్టిక్స్ లాంటి తదుపరి తరం సాంకేతికతల్లో తెలంగాణను కీలక కేంద్రంగా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. అందుకు అనుగుణంగా నిపుణులు, పరిశోధనా సంస్థలు, పరిశ్రమలతో కలిసి సమగ్ర కార్యచరణ ప్రణాళికను రూపొందించడంపై ఇప్పటి నుంచే దృష్టి సారించామన్నారు. త్వరలో ఏర్పాటు చేయనున్న 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ క్వాంటం కంప్యూటింగ్'లో రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని డా. వీకే సారస్వత్‌ను మంత్రి శ్రీధర్‌బాబు



ఆహ్వానించారు. ఫోటోనిక్స్, క్వాంటం కంప్యూటింగ్‌పై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే అడ్వైజరీ కౌన్సిల్‌కు నేతృత్వం వహించాలని కూడా కోరారు. ఫోటోనిక్స్, క్వాంటం కంప్యూటింగ్ లాంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాల్లో తెలంగాణతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నానని డా.వీకే సారస్వత్ పేర్కొన్నారు. ఈ రంగాల్లో పరిశోధన, ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు తనవంతు సహకారాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి అందిస్తానన్నారు. సమావేశంలో ఐటీఈడసీ సంయుక్త కార్యదర్శి అనుదీప్ దురిశెట్టి, ఫోటోనిక్స్ వ్యాలీ కార్పొరేషన్ సీఈవో ఏఎస్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రతినిధుల హామీ మేరకు 8న రెడ్ల నిరసన దీక్ష వాయిదా

### రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంధి తిరుపతి రెడ్డి



హైదరాబాద్, సెప్టెంబర్ 5(అరుణ ప్రభ ప్రతినిధి) మనమంతా అనుకున్న ప్రకారం సెప్టెంబర్ 8వ తేదీన చేపట్టాల్సిన రెడ్ల నిరసన దీక్షను ప్రభుత్వం ప్రతినిధుల హామీ మేరకు వాయిదా వేయడం జరిగిందని రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంధి తిరుపతి రెడ్డి ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. సెప్టెంబర్ 7వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో రాజకీయంగా సున్నితమైన పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉంది. ఈ సమయంలో వివిధ రాజకీయ, విద్యార్థి మరియు ఇతర సంఘాలు తమ సమస్యలపై ఆందోళనలు చేపట్టే అవకాశం ఉంది. ఇలాంటి సమయంలో మనం కూడా నిరసన కార్యక్రమం చేపడితే, మన రెడ్డి సమాజానికి సంబంధించిన న్యాయమైన డిమాండ్లు రాజకీయ పరిణామాల మధ్య మరుగునపడే అవకాశం ఉందని ప్రభుత్వం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి సుదర్శన్ రెడ్డి పెద్దలు మన రెడ్డి నాయకులతో చర్చించారు. మన రెడ్ల డిమాండ్ల విషయంలో మనమంతా ఐక్యంగా ఉండాలి. ఐక్యతే మన బలం. ప్రత్యేకంగా రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు మరియు రెడ్డి సమాజానికి సంబంధించిన ఇతర సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని మన రెడ్డి సంఘాల రాష్ట్ర నాయకులు పెద్దలు తెలియజేస్తున్నారు. తాత్కాలిక వాయిదా అంటే మన పోరాటం ఆగిపోయిందని కాదు. మన సమస్యల పరిష్కారం కోసం మన ఐక్యతతో, సమన్వయంతో ముందుకు సాగుదాం. తెలంగాణ రెడ్డి బంధువులు అర్థం చేసుకోవాలని 8న వాయిదా వేస్తున్నట్లు సంధి తిరుపతి రెడ్డి తెలిపారు.

# గురువులను సత్కరించడం అందరి బాధ్యత



అరుణప్రభ 6 సెప్టెంబర్ మహబూబాబాద్ గురుపూజోత్సవం ( టీచర్స్ డే) సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని 19వ వార్డులోని హైమ గార్డెన్లో నివాసం ఉంటున్న గురువులందరికీ హైమా గార్డెన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలోఘనంగా సన్మానం చేయడం జరిగింది ప్రతి సంవత్సరం హైమా గార్డెన్ లో ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొని ఉపాధ్యాయులందరికీ ప్రశంసా పత్రం మరియు శాలువలతో సన్మానం చేయడం జరిగింది . ఈ కార్యక్రమాన్ని గార్డెన్ వెల్ఫేర్ సొసైటీ కమిటీ అధ్యక్షులు ముదిగొండ విశ్వనాథం ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించడం జరిగింది . ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన విశ్వనాథం గారు మాట్లాడుతూ మంచి గురువు వివరిస్తాడు ఉన్నత గురువు చేసి చూపిస్తాడు కానీ మహోన్నత గురువు మాత్రమే శిష్యులలోని అంతర్గత ప్రతిభను తట్టి లేపి తన జీవితాన్ని తానే స్వయంగా మలుచుకునేలా చేస్తాడు ఒక గురువు ఎంతోమంది విద్యావంతులను చేసి కలెక్టర్లను లాయర్లను జడ్జిలను పోలీసులను ఎన్నో ఉన్నతమైన పదవులలో కూర్చోబెట్టే ఉపాధ్యాయుడు తాను మాత్రం ఎప్పటికీ అక్కడే ఉంటాడు ఉపాధ్యాయుడు అంటే విజ్ఞాన గని. దేనికైనా శుభం ఉంటుంది కానీ విజ్ఞానానికి ఉండదు అని ఎంత నేర్చుకుంటే అంత విజ్ఞానం ఉంటుందని ప్రతి పౌరుని ప్రతి విద్యార్థిని సన్మార్గంలో నిలబెట్టే బాధ్యత ఉపాధ్యాయుడు చేతిలోనే ఉంటుందని తల్లిదండ్రుల తర్వాత విద్యార్థులకు భవిష్యత్తు చూపెట్టేది ఉపాధ్యాయులైనని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది గార్డెన్లో నివాసం ఉంటున్న 30 మంది ఉపాధ్యాయులకు ప్రొఫెసర్స్ కు ఈ సందర్భంగా కమిటీ వారు ఘనంగా సన్మానం చేయడం జరిగింది . ఇంకా ఈ కార్యక్రమంలో హైమా గార్డెన్ వెల్ఫేర్ సొసైటీ గౌరవ అధ్యక్షులు జంగిలి రాఘవేంద్రరావు ఆర్గనైజింగ్ సెక్రటరీ వంకాయలపాటి లెనిన్ బాబు ప్రధాన కార్యదర్శి జయప్రకాష్ లోయ మాజీ అధ్యక్షులు పల్లా జనార్దన్ రెడ్డి కోశాధికారులు బాలగోని శ్రీధర్ భానోత్ విజయ్ మరియు ఆళ్ల వెంకటేశ్వర్లు చెల్లగుల్ల రాజేష్ కే అశోక్ నాగినేని శ్రీనివాస్ జి రాధాకృష్ణ ఎస్ వెంకటేశ్వర్లు వి రవీందర్ ఆయిల్ వెంకన్న వేణుగోపాల్ లోయ రాజశేఖర్ రెడ్డి గార్డెన్ కుటుంబ సభ్యులు మహిళలు పిల్లలు ఉపాధ్యాయులు అత్యధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# వ్యాయామ ఉపాధ్యాయుడికి గ్లోబల్ ఎక్సలెన్స్ ఐకాన్ 2026 మార్షల్ ఆర్ట్స్ నంది అవార్డు



అరుణ ప్రభ పాలకుర్తి సెప్టెంబర్ 6 పాలకుర్తి మండలం హైదరాబాద్ కింగ్ కోటి లోని బొగుల్ కుంట తిలక్ రోడ్ లో గల తెలంగాణ సరస్వత పరిషత్ భవనంలో అమెచ్యూర్ స్పోర్ట్స్ అండ్ కల్చర్ అసోసియేషన్ సభ్యులు అమర్ సింగ్ మరియు కేశవ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన గ్లోబల్ ఎక్సలెన్స్ ఐకాన్ అవార్డు (2026) ప్రధానోత్సవములో భాగంగా పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన సిద్ధార్థ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు మరియు కుంగ్ ఫూ మాస్టర్ గూడూరు గ్రామానికి చెందిన న్యూ స్టార్ చైనీస్ కుంగ్ ఫూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాస్టర్ గుగ్గిళ్ళ దేవేందర్ కు గ్లోబల్ ఎక్సలెన్స్ ఐకాన్ మార్షల్ ఆర్ట్స్ ప్రతిష్టాత్మక నంది అవార్డు లభించింది . గత 20 సంవత్సరాలుగా కరాటే రంగంలో మాస్టర్ దేవేందర్ అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు లభించింది ఎంతోమంది విద్యార్థులను రాష్ట్ర ,జాతీయ స్థాయిలలో ఉత్తమ కరాటే క్రీడాకారులుగా తీర్చిదిద్దడంలో ఆయన చూపిన నైపుణ్యానికి గాను ఈ గౌరవం దక్కినట్లు నిర్వాహకులు తెలిపారు .ఈ అవార్డును ప్రముఖ అంతర్జాతీయ ఇంద్రజాల ప్రదర్శకులు, గ్రాండ్ మాస్టర్ పూసపాటి మురళీకృష్ణం రాజు, మూవీ ఆర్టిస్ట్ శివం, సంజయ్, చైల్డ్ ఆర్టిస్ట్ సుహాని చేతుల మీదుగా నిర్వాహకులు అందజేశారు. ఈ సందర్భంగా కుంగ్ ఫూ మాస్టర్ గుగ్గిళ్ళ దేవేందర్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మక మార్షల్ ఆర్ట్స్ నంది అవార్డు అందుకోవడం నా జీవితంలో మరువలేని అనుభూతి అని ,నాపై నమ్మకంతో ఈ అవార్డుని ఎంపిక చేసిన కమిటీ సభ్యులకు, నాకు విద్య నేర్పిన మా గురువు గ్రాండ్ మాస్టర్ మహమ్మద్ సలీం పాషా , మా సిద్ధార్థ పాఠశాలలో మార్షల్ ఆర్ట్స్ ని నేర్పించడానికి అవకాశం ఇస్తూ సహకరిస్తున్న మా పాఠశాల ప్రిన్సిపాల్ జక్కుల రవీందర్ ,అలాగే నాకు సహకరిస్తున్నా ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ రాబోయే రోజుల్లో ఇంకా ఎక్కువ మంది విద్యార్థులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పాల్గొనే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఈ అవార్డు సాధించిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడుని ప్రిన్సిపాల్ జక్కుల రవీందర్ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# ఓఆర్ఆర్‌పై రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం

### ఓఆర్ఆర్‌పై వాహనాలను నిలపవద్దు, పార్కింగ్ చేయవద్దు:

### ఎస్‌హెచ్ఓ, ట్రాఫిక్ ఆర్‌జీఐఏ ప్రమోద్ కుమార్




అరుణ ప్రభ -- శంషాబాద్ జోన్, సెప్టెంబర్ 06: శంషాబాద్ జోన్ పరిధిలోని ఓఆర్ఆర్ ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ల వద్ద ఆదివారం ట్రాఫిక్ పోలీసులు, ఐఆర్‌బీ అధికారులు సంయుక్తంగా రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సాధారణ ప్రజలు, వాహనదారులకు "ఓఆర్ఆర్‌పై వాహనాలను నిలపవద్దు లేదా పార్కింగ్ చేయవద్దు అనే ముఖ్యమైన భద్రతా సూచనలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. వాహనదారులకు సురక్షితమైన డ్రైవింగ్ విధానాలు, ట్రాఫిక్ నిబంధనల పాటింపు, ఓఆర్ఆర్‌పై అనవసరంగా వాహనాలను నిలపకుండా ఉండటం వంటి అంశాలపై అధికారులు అవగాహన కల్పించారు ఓఆర్ఆర్‌పై ట్రాఫిక్ రాకపోకలు సజావుగా, సురక్షితంగా సాగేందుకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని అధికారులు సూచించారు ఈ కార్యక్రమంలో లిలి పాటు ట్రాఫిక్ ఎస్సై అనిల్ గౌడ్ పోలీసు సిబ్బంది, ఐఆర్‌బీ అధికారులు పాల్గొన్నారు.

# మెట్రో రైల్ సేవలు, ప్రయాణికుల సౌకర్యాలపై సీఎస్ సంజయ్ జాజు తనిఖీ

హైదరాబాద్, సెప్టెంబర్ 6: రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు ఆదివారం హైదరాబాద్ మెట్రో రైల్‌లో ప్రయాణిస్తూ మెట్రో రైల్ సేవలు, స్టేషన్లలోని ప్రయాణికుల సౌకర్యాలు, నిర్వహణ మరియు ఇతర కార్యకలాపాలను పరిశీలించారు. బేగంపేట్ మెట్రో స్టేషన్ నుంచి ప్యారడైజ్ మెట్రో స్టేషన్ వరకు ఆయన మెట్రో రైల్‌లో ప్రయాణించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ శ్రీ సర్ఫరాజ్ అహ్మద్, అడిషనల్ ఎండీ శ్రీ అజిత్ రెడ్డి సీఎస్ వెంట ఉన్నారు ప్రయాణ సమయంలో మెట్రో రైల్ కార్యకలాపాలు, ప్రయాణికుల రద్దీ, స్టేషన్లలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, రైళ్ల నిర్వహణ, ప్రయాణికులకు అందుతున్న సేవలను సీఎస్ పరిశీలించారు. ప్రయాణికులకు మెరుగైన, సౌకర్యవంతమైన, సురక్షితమైన ప్రజా రవాణా సేవలు అందించేందుకు తీసుకుంటున్న చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. హైదరాబాద్ నగరంలో పెరుగుతున్న రవాణా అవసరాలకు అనుగుణంగా మెట్రో రైల్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా వినియోగించుకోవడం, ప్రజలకు మెరుగైన కనెక్టివిటీ కల్పించడం, ప్రయాణికుల సౌకర్యాలను మరింత మెరుగుపరచడం వంటి అంశాలపై ఈ సందర్భంగా అధికారులతో చర్చించారు. నగర ప్రజలకు వేగవంతమైన, సురక్షితమైన మరియు పర్యావరణహిత ప్రజా రవాణా అందించడంలో హైదరాబాద్ మెట్రో రైల్ కీలక పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో, సేవల నాణ్యతను నిరంతరం మెరుగుపరచాలని సీఎస్ అధికారులకు సూచించారు. మెట్రో రైల్ సేవలను ప్రత్యక్షంగా పరిశీలించడంతో పాటు సాధారణ ప్రయాణికుడిగా ప్రయాణించడం ద్వారా ప్రయాణికుల అనుభవాన్ని తెలుసుకోవడం, వారి అవసరాలు మరియు ఎదుర్కొంటున్న సమస్యలను అర్థం చేసుకోవడమే ఈ పర్యటన ప్రధాన ఉద్దేశ్యంగా ఉంది.



# సర్పంచ్‌పై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు

## సీసీ రోడ్డును ధ్వంసం చేశారంటూ నవీన్‌రెడ్డి ఫిర్యాదు

## స్పందించిన కలెక్టర్.. క్షేత్రస్థాయి విచారణకు ఆదేశాలు


Gmail
Fwd: Urgent complaint regarding demolition of recently constructed CC public road and planning to encroach upon the road for house construction at Yellareddypet



ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 6 (అరుణప్రభ): ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎలగందుల నర్సింలు గ్రామపంచాయతీ చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపిస్తూ కామారెడ్డి నవీన్‌రెడ్డి జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్‌కు మెయిల్ ద్వారా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఫిర్యాదుపై స్పందించిన జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి నివేదిక సమర్పించాలని ఆదేశాలు జారీ చేసినట్లు నవీన్‌రెడ్డి వెల్లడించారు. నవీన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్లారెడ్డిపేటలోని రెండో బైపాస్ రోడ్డులో తన ఇంటి నుంచి రెండో బైపాస్ రోడ్డు వరకు సీసీ రోడ్డు నిర్మాణం సుమారు ఐదు నెలల క్రితం పూర్తయింది. అయితే గత నెల 2వ తేదీన ఆదివారం సెలవు రోజున సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో సర్పంచ్ ఎలగందుల నర్సింలు ఎలాంటి సిబ్బందిని వెంట తీసుకురాకుండా జేసీబీ యంత్రం సహాయంతో నిర్మించిన సీసీ రోడ్డును ధ్వంసం చేశారని ఆరోపించారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజాధనంతో నిర్మించిన సీసీ రోడ్డును ధ్వంసం చేయడం సమంజసం కాదని నవీన్‌రెడ్డి ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. గ్రామపంచాయతీ నిధులతో నిర్మించిన రహదారి ప్రజల ఆస్తి అని, దానిని నిబంధనలకు విరుద్ధంగా ధ్వంసం చేసి ఉంటే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరినట్లు చెప్పారు. విచారణకు అధికారులకు ఆదేశాలు ఫిర్యాదుపై జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ స్పందించి క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు నవీన్‌రెడ్డి తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పరిషత్ అధికారి, గ్రామపంచాయతీ కార్యదర్శి తదితరులకు విచారణ బాధ్యతలు అప్పగించినట్లు పేర్కొన్నారు. సీసీ రోడ్డు నిర్మాణం, దాని ధ్వంసానికి గల కారణాలు, సంబంధిత అనుమతులు, నిబంధనల అమలు తదితర అంశాలపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవాలను నిర్ధారించాల్సి ఉంది. విచారణ అనంతరం అధికారులు సమర్పించే నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు ఉండే అవకాశం ఉంది. గ్రామ అభివృద్ధి కోసం వినియోగించాల్సిన ప్రజాధనం దుర్వినియోగం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, సీసీ రోడ్డును ధ్వంసం చేసిన ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి బాధ్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని నవీన్‌రెడ్డి జిల్లా కలెక్టర్‌ను కోరారు.

# డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించిన సర్పంచ్ కొండ రమేష్ గౌడ్

## నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులు త్వరగా పూర్తి చేయాలి



ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 6 (అరుణప్రభ): రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి గ్రామంలో డ్రైనేజీ నిర్మాణ పనులను సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ ఆదివారం పరిశీలించారు. గ్రామంలోని 12వ వార్డులో కొనసాగుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించి పనుల పురోగతిని సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. గ్రామంలో మురుగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తున్నట్లు తెలిపారు. నిర్మాణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, నిర్మాణంలో ఎలాంటి లోపాలకు తావివ్వకూడదని సంబంధిత వారికి సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను వేగవంతంగా పూర్తి చేయడంతో పాటు, నిర్మాణం పూర్తయిన తర్వాత డ్రైనేజీ సక్రమంగా పనిచేసేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో వార్డు సభ్యులు పాశం హరీష్, నాయకులు పొన్నాల వెంకటేష్ రెడ్డి, కొండ ఆంజనేయులు గౌడ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

## రైతుల విద్యుత్ సమస్యకు పరిష్కారం చూపిన సర్పంచ్ బాలరాజు నర్సాగౌడ్

## సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపిన రైతులు



ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 6 (అరుణప్రభ): ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లి గ్రామంలో రైతుల విద్యుత్ సమస్యకు పరిష్కారం లభించింది. రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ ఇబ్బందులను గ్రామ సర్పంచ్ బాలరాజు నర్సాగౌడ్ దృష్టికి తీసుకురావడంతో ఆయన వెంటనే స్పందించి సంబంధిత విద్యుత్ శాఖ ఏఈతో మాట్లాడి నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయించారు. గ్రామంలోని ఎస్ఎస్-59 రూరల్ పరిధిలో నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆదివారం ప్రారంభించారు. దీంతో పొలాలకు విద్యుత్ సరఫరాలో గత కొంతకాలంగా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగనున్నాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బాలరాజు నర్సాగౌడ్ మాట్లాడుతూ గ్రామ రైతులకు విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. రైతుల సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడంతో వ్యవసాయానికి విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడుతుందని రైతులు పేర్కొన్నారు. తమ సమస్యను వెంటనే పరిష్కరించేందుకు చొరవ చూపిన సర్పంచ్ బాలరాజు నర్సాగౌడ్‌కు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొడ్డు రాజు, వార్డు సభ్యులు కొత్తపెల్లి వజ్ర నర్సింలు, కొడుముంజ మనుషా రాజు, మార్పు బాలచందర్, బొడ్డు మహేష్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎల్లా గౌడ్, శివాలయ కమిటీ చైర్మన్ నర్రా అంజిరెడ్డి, నాయకులు రమేష్ గౌడ్, సాయి గౌడ్, మాచర్ల బాలకృష్ణ, కానికే మల్లయ్య, ఎలసాని పాపిరెడ్డి, చింతకుల దేవయ్య, కొడుముంజ దేవయ్య, కొండే రాజిరెడ్డి, మాచర్ల దేవరాజు, సాగర్, క్రాంతి, ఎన్‌పీడీసీఎల్ సిబ్బంది హెల్పర్ నవీన్, బొడ్డు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణఖేడ్ జర్నలిస్టుల సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

### జర్నలిస్టులకు క్రమశిక్షణ చాలా అవసరం

### రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఏకే పైసల్- జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి





నారాయణఖేడ్, ( అరుణ ప్రభ న్యూస్) : నారాయణఖేడ్ నియోజకవర్గ కేంద్రంలో జర్నలిస్టుల సంక్షేమం, ఐక్యతను కాపాడే లక్ష్యంతో జర్నలిస్టుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు ఈ సమావేశానికి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు సయ్యద్ ఆసిఫ్ అధ్యక్షతన కొనసాగింది. నియోజకవర్గంలోని అన్ని మండలాల జర్నలిస్టులు సమావేశమై నూతన ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎంఏకే పైసల్, జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి మాట్లాడుతూ.. జర్నలిస్టులకు వృత్తిలో క్రమశిక్షణ చాలా అవసరమని, ప్రజా సమస్యలపై బాధ్యతాయుతంగా వార్తలు రాయాలని సూచించారు.

**నారాయణఖేడ్ నియోజకవర్గ జర్నలిస్టుల సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక**

కాగా నియోజకవర్గ కేంద్రంలో జర్నలిస్టుల సంక్షేమం, ఐక్యతను కాపాడే లక్ష్యంతో జర్నలిస్టుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు నియోజకవర్గంలోని అన్ని మండలాల జర్నలిస్టులు సమావేశమై నూతన కార్యవర్గానికి ఎంపిక చేయడం జరిగింది. నూతన కమిటీ సభ్యులు జర్నలిస్టుల సమస్యలపై పోరాడి సమస్యలు పరిష్కరించే విధంగా పనిచేయాలని సూచించారు. ఈ నూతన కార్యవర్గంలో గౌరవ అధ్యక్షులుగా ఎం.ఎ. అలీమ్, అధ్యక్షులు గా జి. సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా కె. భూమయ్య బాధ్యతలు స్వీకరించారు. ఉపాధ్యక్షులుగా సంగారెడ్డి (నారాయణఖేడ్), బి. సంగప్ప (మన్నూర్), నుకాల రాజేశ్వర్ (కంగ్టి), రమేష్ గౌడ్ (.కల్హేర్ ), రామ్ రెడ్డి . జి. విట్టల్ ఎన్నికయ్యారు.

**కోశాధికారిగా ఎం.ఎ. నాతిక్ బాధ్యతలు చేపట్టారు.**

అలాగే సహాయ కార్యదర్శులుగా లింగాపురం అంజయ్య, రషీద్, జైపాల్ రెడ్డి, ఎండీ ఫహీమ్; సంస్థ కార్యదర్శులుగా కె.సంతోష్ చారి , వీరారెడ్డి ఎంపిక కాగా; కార్యవర్గ సభ్యులుగా ఎం.ఎ. సత్తార్, శరణప్ప, శంకర్ లు ఎన్నికయ్యారు. అలాగే ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులుగా బి. రాములు ప్రధాన కార్యదర్శిగా వీ ూా జావిద్. ఉపాధ్యక్షులుగా వీ. అశోక్ కుమార్. నిసార్. కోశాధికారి గా రవీందర్. జాయింట్ సెక్రటరీ గా అంబదాస్. మాణిక్. ఎన్నికయ్యారు..సమావేశంలో జిల్లా, నియోజకవర్గ నాయకులు, ప్రెస్‌క్లబ్ ప్రతినిధులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొని స్థానిక సమస్యలను వివరించారు. రాష్ట్ర ప్రతినిధి బాసిత్, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు సిద్ధన్న పాటిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి రు మాండ్ల అనిల్, ఉపాధ్యక్షులు శ్రీనాథ్ మతీన్,ఆర్ సత్యనారాయణ రెడ్డి, మల్లేశం, జాయింట్ సెక్రటరీలు ఉల్లిగడ్డల శివకుమార్ , శ్రీనివాసరెడ్డి ,,ఎంఏ రవూఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీలు విలాస్ విల్సన్ ,జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు ఆసిఫ్, ప్రధాన కార్యదర్శి బసవేశ్వర్, కోశాధికారి శ్రీధర్ జైన్, చిన్న , మధ్య తరహా పత్రికల సంఘం ప్రధాన కార్యదర్శి చవాన్ ఈశ్వర్, కోశాధికారిగా లక్ష్మణ్ , ఉపాధ్యక్షుడు నజీర్, సదాశివపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు హాజీ జహీరాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మీనాజ్ తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే పేర్ల మీద అవార్డులు ప్రకటించాలి

**ఉత్తమ పౌరులుగా ఎదగడానికి గురువుల పాత్ర కీలకం**

**బోడుప్పల్లో 394వ వారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు జ్ఞానమాల**

**డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణకు ఘన నివాళులు**

**గురువులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు**

**అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, నత్తి మైసయ్య**




సెప్టెంబర్ 6, అరుణ ప్రభ... మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 394వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా జరిగింది. అదేవిధంగా మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఆయనకు ప్రత్యేకంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి తల్లిదండ్రుల తర్వాత గురువు అతి ముఖ్యమని, జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగడంలో గురువు పాత్ర కీలకమని, సాధారణ ఉపాధ్యాయుడు స్థాయి నుండి రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, కృషిచేసి స్త్రీ విద్యా వికాసానికి పునాది వేసిన జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే ఆదర్శ దంపతుల జీవితాన్ని యువత స్ఫూర్తిగా తీసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉత్తమ ఉపాధ్యాయులకు వారి పేరు మీద అవార్డులను ప్రకటించే ఉపాధ్యాయులను ప్రోత్సహించాలని నత్తి మైసయ్య అన్నారు. అదేవిధంగా గురువులందరికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య, బోడుప్పల్ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు ఎంకిరాల లక్ష్మీ నరసయ్య, రాపోలు వెంకటేష్, గరుగుల యాకయ్య, యేసు రాజు, గుంజి శ్రీనివాస్, జడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు కేతిరెడ్డి ఆధ్వర్యంలో గుడ్ మార్నింగ్ కార్యక్రమం



ధర్మవరం, సెప్టెంబర్ 6; (అరుణ ప్రభ న్యూస్) ధర్మవరం పట్టణంలో సోమవారం ఉదయం 6 గంటలకు కేతిరెడ్డి ఆధ్వర్యంలో గుడ్ మార్నింగ్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు కార్యాలయ వర్గాలు తెలిపారు. 8వ వార్డు కేశవనగర్‌లోని సి.పి.ఐ. కొట్టాల వద్ద నుంచి కార్యక్రమం ప్రారంభమవుతుంది. ఈ కార్యక్రమానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాల నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## దేవేందర్ నగర్ కాలనీలో గణపతి మండపం కర్ర పూజా



సెప్టెంబర్ 6, అరుణ ప్రభ... మేడిపల్లి సెప్టెంబర్ 06 బోడుప్పల్ సర్కిల్ దేవేందర్ నగర్ కాలనీలో రాక్ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం వినాయక చవితి ఉత్సవాల ఏర్పాట్లలో భాగంగా వినాయక మండపం నిర్మాణానికి సంబంధించిన కర్ర పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.మండపం నిర్వాహకులు, భక్తులు కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి విఘ్నేశ్వరుని ఆశీస్సులు కోరుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో,ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో మరాటి మత్స్యగిరి,బండ బిరప్ప,జోగు మల్లయ్య, కుక్కల చంద్రయ్య, రాక్ స్టార్ యూత్ అసోసియేషన్ సభ్యులు బండ మహేందర్, జోగు నరేష్,మైల మల్లేష్, తుప్పతి నరేష్, హనుమంతుల రాజు, దయ్యాల క్రాంతి కుమార్, బండ రవీందర్,మరాటి చంద్రప్రసాద్,మరాటి సాయితేజ,భక్తులు, యువత,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## హిందూపురం, కర్నూలు స్థానిక ఎన్నికల సమన్వయకర్తగా చిలకం



ధర్మవరం, సెప్టెంబర్ 6; (అరుణ ప్రభ న్యూస్) రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డిని హిందూపురం, కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గాల స్థానిక సంస్థల ఎన్నికల సమన్వయకర్తగా నియమించింది. ఎన్నికల సమన్వయం కోసం 20 మంది సభ్యులతో ప్రత్యేక కోఆర్డినేషన్ టీమ్‌ను ఏర్పాటు చేసింది. ఈ బృందం ఆయా పార్లమెంట్ పరిధిలోని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాలు, గ్రామ స్థాయిలో నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేస్తూ అభ్యర్థుల ఎంపిక, క్షేత్రస్థాయి పరిస్థితులపై సమాచారం సేకరణ, ఎన్నికల నిర్వహణ తదితర అంశాల్లో పనిచేయనుంది.

# మేక్ ఇన్ ఇండియాలో మరో కొత్త అడుగు...
# మార్కెట్లోకి వాయు ఎయిర్ కంప్రెసర్లు




భారత్‌లో తయారీ రంగం కోసం కొత్త ఎయిర్ కంప్రెసర్ బ్రాండ్ 'వాయు' మార్కెట్లోకి వచ్చింది. ఇది 5-45 కిలోవాట్ సామర్థ్యంతో ఫిక్స్‌డ్, వేరియబుల్ స్పీడ్ మోడల్స్‌లో లభిస్తుంది. భారత్‌లో తయారీ రంగం వేగంగా విస్తరిస్తున్న వేళ, చిన్న, మధ్యతరహా తయారీ సంస్థలకు ఉపయోగపడేలా కొత్త ఎయిర్ కంప్రెసర్ బ్రాండ్ 'వాయు' మార్కెట్లోకి వచ్చింది. ఇండియాలోనే తయారు చేసిన ఈ కంప్రెసర్లలో 5 నుంచి 45 కిలోవాట్ సామర్థ్యంతో ఫిక్స్‌డ్ స్పీడ్, వేరియబుల్ స్పీడ్ మోడల్స్ అందుబాటులో ఉన్నాయి. వారంటీతో పాటు దేశవ్యాప్తంగా సర్వీస్ సపోర్ట్ కూడా ఉంటుందని కంపెనీ తెలిపింది. వాయు కొత్త ఎయిర్ కంప్రెసర్ బ్రాండ్‌గా భారత్‌లో తన కార్యకలాపాలను ప్రారంభించింది. భారత్ ఆర్థిక వ్యవస్థలో ఎంఎస్ఎంఈల పాత్ర రోజురోజుకూ పెరుగుతోంది. ఎకనామిక్ సర్వే 2025-26 ప్రకారం, దేశ తయారీ ఉత్పత్తిలో ఎంఎస్ఎంఈల వాటా సుమారు 35.4 శాతం. దేశ ఎగుమతుల్లో వాటా 48.58 శాతం కాగా, జీడీపీలో 31.1 శాతం వాటా ఉంది. దీంతో భారత ఆర్థిక వ్యవస్థలో ఈ రంగం ఎంత ముఖ్యమో అర్థమవుతోంది. భారత్‌లో తయారు చేసి, ఇక్కడి తయారీ సంస్థలు ఎదుర్కొనే వాస్తవ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని వాయు కంప్రెసర్లను రూపొందించారు. చిన్న వ్యాపారం నుంచి పెద్ద తయారీ సంస్థగా ఎదుగుతున్న కంపెనీలకు తోడుగా ఉండేలా ఈ బ్రాండ్‌ను అభివృద్ధి చేశారు. భారత తయారీ సంస్థల వాస్తవ అవసరాలకు తగ్గట్టు పనిచేసేలా కంప్రెసర్లను రూపొందించామని కంపెనీ తెలిపింది. సులభంగా ఉపయోగించుకోవడం, నిర్వహణ, త్వరగా అందే సర్వీస్ సపోర్ట్‌పై కూడా దృష్టి పెట్టినట్టు చెప్పింది. "భారతదేశంలో వ్యాపారవేత్తలు తమ వ్యాపారాల్లో పెట్టుబడులు పెడుతూ, సామర్థ్యాలను పెంచుతూ, ఉద్యోగాలు కల్పిస్తూ దేశ అభివృద్ధికి వారు తోడ్పడుతున్నారు. దశాబ్దాలుగా మేము ఈ వ్యాపారాలతో కలిసి పనిచేస్తున్నాం. వాయు ఈ ప్రయాణంలో మరో ముందడుగు. భారత తయారీ రంగ వాస్తవ పరిస్థితులకు తగ్గట్టు ఇండియాలోనే తయారు చేసిన నమ్మకమైన స్క్రూ కంప్రెసర్ టెక్నాలజీని మరిన్ని వ్యాపారాలకు అందించడమే దీని లక్ష్యం. భారత్‌లోని తయారీ సంస్థలతో కలిసి వాయును కూడా అభివృద్ధి చేయాలని, భవిష్యత్తులో ప్రపంచ మార్కెట్లకు తీసుకెళ్లాలని మా లక్ష్యం" అని ఎల్జీ ఎక్విప్‌మెంట్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అన్వర్ జే వరదరాజ్ చెప్పారు. న్యూస్18 తెలుగుతో మాట్లాడుతూ తమ లక్ష్యం కేవలం ఉత్పత్తుల్ని అమ్మడమే కాదని, తమ ప్రొడక్ట్స్ కొన్న వారికి పదేళ్ల పాటు సర్వీస్‌లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడటంపైనే ప్రధానంగా దృష్టి పెడుతున్నామని, తమ ఈ ప్రయాణానికి హైదరాబాద్ నుంచి అడుగు పడటం సంతోషంగా ఉందని అన్నారు. విశాఖ ఘటనపై మంత్రి లోకేష్ తీవ్ర దిగ్భ్రాంతి.. ప్రణయ్ తేజ్ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా! ఎల్జీ ఎన్నో ఏళ్లుగా రెసిప్రొకేటింగ్ కంప్రెసర్ ఉత్పత్తుల ద్వారా దేశంలోని తయారీ సంస్థలకు సేవలు అందిస్తోంది. ఈ సమయంలో కస్టమర్లతో దీర్ఘకాలిక సంబంధాలు ఏర్పడ్డాయి. వ్యాపారాలు పెరిగేకొద్దీ వాటి కంప్రెస్డ్ ఎయిర్ అవసరాలు కూడా మారాయి. ఇప్పుడు వాయు ద్వారా స్క్రూ కంప్రెసర్ టెక్నాలజీని మరింత విస్తృత స్థాయిలో తయారీ సంస్థలకు అందించాలని ఎల్జీ భావిస్తోంది. ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోవడంతో పాటు కొత్త టెక్నాలజీలను ఉపయోగిస్తున్న తయారీ సంస్థలకు అవసరమైన కంప్రెస్డ్ ఎయిర్ సొల్యూషన్స్ అందించడమే వాయు లక్ష్యం. ఎల్జీ ఎక్విప్‌మెంట్స్ ఇండియా, సౌత్ ఏషియా, ఆఫ్రికా, మిడిల్ ఈస్ట్, సౌత్ ఈస్ట్ ఏషియా విభాగాల ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ భావేష్ కారియా మాట్లాడుతూ, "తయారీ వ్యాపారవేత్తకు కంప్రెస్డ్ ఎయిర్ అనేది కేవలం ఒక యుటిలిటీ కాదు. ఉత్పత్తి కొనసాగుతుందనే నమ్మకం, కస్టమర్లకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడం, వ్యాపారాన్ని మరింత పెంచుకోవడం ఇందులో భాగమే. రోజువారీ వ్యాపార పరిస్థితులను దృష్టిలో పెట్టుకునే వాయును అభివృద్ధి చేశాం. నమ్మకమైన పనితీరు, సులభమైన ఆపరేషన్, అందుబాటులో ఉండే సర్వీస్ సపోర్ట్ అందించడంపైనే మా దృష్టి. దీంతో కస్టమర్లు కంప్రెస్డ్ ఎయిర్ గురించి ఆలోచిస్తూ సమయం గడపకుండా, తమ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవడంపై ఎక్కువ దృష్టి పెట్టగలరు" అని చెప్పారు. ఆటోమొబైల్, ఆటో కాంపోనెంట్స్, జనరల్ ఇంజినీరింగ్, ఫ్యాబ్రికేషన్, మెటల్ వర్కింగ్, టెక్స్‌టైల్స్, ఫుడ్ అండ్ బెవరేజెస్, ప్లాస్టిక్స్, ప్యాకేజింగ్, ఫార్మాస్యూటికల్స్, ఎలక్ట్రానిక్స్, వుడ్ అండ్ ఫర్నిచర్ వంటి పలు తయారీ రంగాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని వాయు సొల్యూషన్స్ రూపొందించింది. వాయు పోర్ట్‌ఫోలియో 5 నుంచి 45 కిలోవాట్ వరకు ఉంటుంది. భిన్నమైన ఉత్పత్తి అవసరాలు, ఆపరేటింగ్ పరిస్థితులకు తగ్గట్టు వ్యాపారాలు తమకు సరిపోయే కంప్రెసర్‌ను ఎంచుకోవచ్చు. ఫిక్స్‌డ్ స్పీడ్, వేరియబుల్ స్పీడ్ మోడల్స్‌లో ఆప్షన్లు ఉన్నాయి. 7 నుంచి 12.5 బార్ వరకు ఆపరేటింగ్ ప్రెజర్ అందుబాటులో ఉంటుంది. దీంతో తమకు అవసరమైన కంప్రెస్డ్ ఎయిర్ సామర్థ్యానికి, అప్లికేషన్‌కు సరిపోయే మోడల్‌ను కంపెనీలు ఎంచుకోవచ్చు. కంప్రెసర్లతో పాటు సపోర్టింగ్ యాక్సెసరీస్, ఒరిజినల్ స్పేర్ పార్ట్స్ కూడా అందుబాటులో ఉంటాయి.

# క్రెడిట్ కార్డుపై వార్షిక ఫీజు కట్టడం నిజంగా లాభమేనా?
# ఇలా లెక్కేస్తే అసలు విషయం తెలిసిపోతుంది

క్రెడిట్ కార్డుకు ఏడాదికి రూ.500, రూ.2,000 లేదా రూ.10,000 ఫీజు చెల్లిస్తున్నారా? అయితే మీరు నష్టపోతున్నారో.. లేక ఫీజు కంటే ఎక్కువ ప్రయోజనం పొందుతున్నారో ఒక చిన్న లెక్కతో తెలుసుకోవచ్చు. క్రెడిట్ కార్డుకు ఏడాదికి రూ.500, రూ.2,000 లేదా ఏకంగా రూ.10,000 వరకు వార్షిక ఫీజు చెల్లించాల్సి వస్తే చాలామందికి అది అనవసర ఖర్చులా అనిపిస్తుంది. మార్కెట్‌లో వార్షిక ఫీజు లేని కార్డులు కూడా ఎన్నో ఉన్నాయి. అయితే ఫ్రీ క్రెడిట్ కార్డే ఎప్పుడూ బెస్ట్ ఆప్షన్ అని చెప్పలేం. మీరు చెల్లించే ఫీజుతో పోలిస్తే కార్డు ద్వారా నిజంగా పొందుతున్న ప్రయోజనాలు ఎంత విలువైనవో చూడటం ముఖ్యం. ముందుగా కార్డు ఫీజును పూర్తిగా పరిశీలించాలి. కేవలం జాయినింగ్ ఫీజును మాత్రమే చూడకుండా, వార్షిక లేదా రిన్యూవల్ ఫీజు, వర్తించే పన్నులు, ఫీజు మాఫీకి అవసరమైన వార్షిక ఖర్చు వంటి వివరాలను తెలుసుకోవాలి. నిబంధనల ప్రకారం క్రెడిట్ కార్డు జారీ చేసే సంస్థలు వార్షిక మెంబర్‌షిప్ ఫీజుతో పాటు ఇతర ఛార్జీలను స్పష్టంగా వెల్లడించాలి. కార్డు ద్వారా లభించే రివార్డ్ పాయింట్లు, క్యాష్‌బ్యాక్, ఎయిర్‌పోర్ట్ లాంజ్ యాక్సెస్, హోటల్ ప్రయోజనాలు, ఫ్యూయల్ సేవింగ్స్, డైనింగ్ లేదా షాపింగ్ డిస్కౌంట్లు వంటి వాటిని పరిశీలించాలి. అయితే మీకు అవసరం లేని ప్రయోజనాల కోసం ఎక్కువ ఫీజు చెల్లించడం వల్ల ఉపయోగం ఉండదు. ఉదాహరణకు ఏడాదికి రూ.5,000 ఫీజు చెల్లించే ట్రావెల్ కార్డు తీసుకుని మీరు అరుదుగా మాత్రమే ప్రయాణిస్తే అది సరైన నిర్ణయం కాకపోవచ్చు. 94 ఏళ్ల రికార్డు సమం చేసిన మానవ్ సుథార్.. లంక గడ్డపై సరికొత్త రికార్డు రివార్డ్ పాయింట్ల విషయంలో ప్రకటనల్లో కనిపించే శాతం మాత్రమే చూసి నిర్ణయం తీసుకోకూడదు. ఎన్ని పాయింట్లు వస్తాయి? వాటిని ఎక్కడ ఉపయోగించవచ్చు? వాటికి గడువు ఉందా? రిడెంప్షన్ ఫీజు లేదా కనీస రిడెంప్షన్ పరిమితి ఉందా? కొన్ని లావాదేవీలకు రివార్డులు వర్తించవా? వంటి అంశాలను




పరిశీలించాలి. చాలా క్రెడిట్ కార్డులు ఏడాదిలో నిర్దిష్ట మొత్తాన్ని ఖర్చు చేస్తే రిన్యూవల్ ఫీజును మాఫీ చేస్తాయి. మీరు సాధారణంగా చేసే ఇంటి ఖర్చుల ద్వారానే ఆ పరిమితిని చేరుకుంటే ఫీజు తప్పించుకోవచ్చు. కానీ కేవలం ఫీజు మాఫీ కోసం అదనంగా ఖర్చు చేయకూడదు. రూ.2,000 ఫీజు తప్పించుకోవడానికి అవసరం లేకపోయినా రూ.1 లక్ష ఖర్చు చేయడం నిజమైన పొదుపు కాదు. ట్రావెల్ కార్డులకు మాత్రం లెక్క కొంత భిన్నంగా ఉంటుంది. తరచూ విమాన ప్రయాణాలు చేసే వారికి లాంజ్ యాక్సెస్, హోటల్ ప్రయోజనాలు, రివార్డ్ పాయింట్లు కలిపి ఫీజు కంటే ఎక్కువ విలువ ఇవ్వవచ్చు. అదే అరుదుగా ప్రయాణించే వారికి అంత ప్రయోజనం ఉండకపోవచ్చు.

# గోల్డ్ లోన్ బిజినెస్‌లోకి మరో కంపెనీ...
# 3 ఏళ్లలో 1,000 బ్రాంచ్‌ల లక్ష్యం

బంగారం ధరలు పెరుగుతున్న వేళ గోల్డ్ లోన్లకు డిమాండ్ కూడా భారీగా పెరుగుతోంది. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకునేందుకు ఆదిత్య బిర్లా క్యాపిటల్ గోల్డ్ లోన్ బిజినెస్‌లోకి అడుగుపెట్టింది. వచ్చే మూడేళ్లలో 1,000 బ్రాంచ్‌లు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. బంగారం ధరలు పెరగడంతో గోల్డ్ లోన్లకు డిమాండ్ భారీగా పెరుగుతోంది. ఈ అవకాశాన్ని దృష్టిలో పెట్టుకుని ఆదిత్య బిర్లా క్యాపిటల్ కూడా గోల్డ్ లోన్ బిజినెస్‌లోకి అడుగుపెట్టింది. వచ్చే మూడేళ్లలో దేశవ్యాప్తంగా 1,000 గోల్డ్ లోన్ బ్రాంచ్‌లు ఏర్పాటు చేయాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. గురువారం ఆదిత్య బిర్లా క్యాపిటల్ గోల్డ్ లోన్ రంగంలోకి ప్రవేశించింది. ఇప్పటికే ఈ బిజినెస్‌లో ఉన్న కొన్ని నాన్-బ్యాంకింగ్ లెండింగ్ సంస్థలు తమ కార్యకలాపాలను పెంచుతున్న సమయంలో ఈ కంపెనీ కూడా ఈ రంగంలోకి వచ్చింది. కొన్ని సంస్థలు ఇతర కంపెనీలను కొనుగోలు చేయడం ద్వారా గోల్డ్ లోన్ బిజినెస్‌లోకి వచ్చాయి. కానీ ఆదిత్య బిర్లా గ్రూప్‌కు చెందిన ఫైనాన్షియల్ సర్వీసెస్ విభాగం మాత్రం సొంతంగానే ఈ బిజినెస్‌ను నిర్మించుకోవడంపై దృష్టి పెట్టింది. మూడు ఏళ్లలో 1,000 గోల్డ్ లోన్ బ్రాంచ్‌లకు చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ముందుగా హై-పొటెన్షియల్ మార్కెట్లలో బ్రాంచ్‌లను ఏర్పాటు చేయనుంది. ఎఫ్‌వై27 ముగిసేలోపు 300 వరకు గోల్డ్ లోన్ బ్రాంచ్‌లు ప్రారంభించనున్నట్లు కంపెనీ అధికారిక ప్రకటనలో తెలిపింది. "భారత్‌లో గోల్డ్ లోన్లకు బలమైన వృద్ధి కనిపిస్తోంది. మా సెక్యూర్డ్ లెండింగ్ వ్యూహాన్ని మరింత విస్తరించడంలో భాగంగానే ఈ రంగంలోకి వస్తున్నాం" అని ఆదిత్య బిర్లా క్యాపిటల్ ఎన్‌బీఎఫ్‌సీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ రాకేష్ సింగ్ చెప్పారు. ఇటీవలి కాలంలో బంగారం ధరలు భారీగా పెరగడంతో బంగారంపై రుణాలు తీసుకునే వారి సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా ఎన్‌బీఎఫ్‌సీలు బంగారు ఆభరణాలపై ఇచ్చిన రుణాల్లో వేగవంతమైన వృద్ధి నమోదైంది. జూన్‌లో ఎన్‌బీఎఫ్‌సీలు బంగారు ఆభరణాలపై ఇచ్చిన మొత్తం బకాయి రుణాలు ఏడాది ప్రాతిపదికన 69.3 శాతం పెరిగాయి. ప్రధాన రుణ విభాగాలన్నింటిలో ఇదే అత్యంత వేగమైన వృద్ధి. జూన్ 2026 చివరి నాటికి బంగారు ఆభరణాలపై ఇచ్చిన మొత్తం పోర్ట్‌ఫోలియో రుణాలు రూ.3.42 లక్షల కోట్లకు చేరాయి. ఏడాది క్రితం ఇవి రూ.1.44 లక్షల కోట్లుగా ఉన్నాయి. అంటే ఏడాదిలో 69.3 శాతం పెరిగాయి. నిపుణుల ప్రకారం, బంగారం ధరలు ఎక్కువగా ఉండటం గోల్డ్ లోన్ల వృద్ధికి ఒక ప్రధాన కారణం. దీనికి తోడు బంగారంతో ప్రజలకు ఉన్న భావోద్వేగ అనుబంధం కూడా కీలకంగా మారింది. అప్పు తీసుకున్నవారు తమ బంగారం తిరిగి పొందాలనే ఉద్దేశంతో రుణాన్ని చెల్లించేందుకు ఆసక్తి చూపుతుండటం కూడా గోల్డ్ లోన్ల పెరుగుదలకు కారణాల్లో ఒకటిగా నిపుణులు చెబుతున్నారు.



# హార్దిక్ పాండ్యా అవుట్..
# గావస్కర్ సూటి ప్రశ్నలు!




ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) తదుపరి సీజన్‌కు సంబంధించి ముంబయి ఇండియన్స్ కెప్టెన్, స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా భవితవ్యంపై క్రికెట్ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. ఐపీఎల్ 2027 సీజన్‌కు ముందు హార్దిక్‌ను వేరే ఫ్రాంచైజీకి ట్రేడ్ చేసేందుకు ముంబయి యాజమాన్యం సిద్ధమవుతోందంటూ పలు నివేదికలు పేర్కొంటున్నాయి. 2015లో ముంబయి ఇండియన్స్ తరఫున ఐపీఎల్ అరంగేట్రం చేసిన హార్దిక్, 2022 సీజన్‌కు ముందు ఆ జట్టును వీడి గుజరాత్ టైటాన్స్‌కు మారాడు. అరంగేట్రం చేసిన తొలి సీజన్ లోనే గుజరాత్ టైటాన్స్‌ను ఛాంపియన్‌గా నిలపడమే కాకుండా, తర్వాతి సీజన్‌లోనూ ఆ జట్టును ఫైనల్ చేర్చి కెప్టెన్‌గా తన ముద్ర వేశాడు. అనంతరం ట్రేడింగ్ విండో ద్వారా తిరిగి ముంబయి ఇండియన్స్‌లోకి వచ్చిన హార్దిక్.. ఏకంగా కెప్టెన్సీ పగ్గాలు చేపట్టాడు. అయితే, ముంబయి జట్టు ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది; ఐపీఎల్ 2024 సీజన్‌లో పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానంలో నిలవగా, ఆ తర్వాతి సీజన్‌లో క్వాలిఫైయర్-2 వరకు చేరుకుంది. తాజాగా ముగిసిన ఐపీఎల్ 2026 సీజన్‌లో ముంబయి జట్టు తొమ్మిదో స్థానంతో సరిపెట్టుకుంది. హార్దిక్ ట్రేడింగ్‌పై రూమర్లు వస్తున్న సమయంలోనే ముంబయి ఇండియన్స్ ఫ్రాంచైజీ సోషల్ మీడియాలో అతనికి సంబంధించిన కొన్ని ఫోటోలను పోస్ట్ చేయడం విశేషం. ఐపీఎల్‌లో జరిగే ప్లేయర్ల బదిలీలు, ట్రేడింగ్ వ్యవహారాలపై భారత మాజీ సారథి సునీల్ గావస్కర్ స్పందిస్తూ కీలక సూచనలు చేశారు. ఒక ఫ్రాంచైజీ నుంచి మరొక ఫ్రాంచైజీకి ఆటగాళ్లు మారడంపై మీడియాలో రకరకాల ఊహాగానాలు నడుస్తున్నాయని, ట్రేడింగ్ విండో ముగియడానికి ఇంకా సమయం ఉందని గావస్కర్ పేర్కొన్నారు. ఆటగాడి బదిలీ జరిగిన విషయం బహిరంగంగా తెలిసినప్పటికీ, ట్రేడింగ్ ఒప్పందంలో చేతులు మారే అసలైన ఆర్థిక లావాదేవీలు (మొత్తం) కేవలం సంబంధిత రెండు ఫ్రాంచైజీలు, సదరు ఆటగాడు మరియు బీసీసీఐకి మాత్రమే తెలుస్తాయని ఆయన వివరించారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రతి జట్టుకు ఉండే నిర్దేశిత 'శాలరీ క్యాప్' (ఝశ్రీఝతీఎ ఝజూ) నిబంధనలు సక్రమంగా అమలయ్యాయా లేక ఉల్లంఘించారా అనేది ఇతర ఫ్రాంచైజీలకు తెలిసే అవకాశం ఉండదని గావస్కర్ అభిప్రాయపడ్డారు. అందువల్ల పూర్తి పారదర్శకత కోసం ఆ ఆర్థిక వివరాలను కూడా బహిర్గతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రపంచంలోనే అత్యుత్తమ టీ20 లీగ్‌గా వెలుగొందుతున్న ఐపీఎల్ ప్రతిష్టను కాపాడటానికి, లీగ్‌పై అనవసర వేలెత్తి చూపే విమర్శలు రాకుండా ఉండటానికి పూర్తి పారదర్శకత అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు.

## చరిత్ర సృష్టించిన రిషబ్ పంత్.. టీమిండియా తరఫున ఒకే ఒక్కడిగా రికార్డు!

టీమ్ ఇండియా స్టార్ వికెట్ కీపర్-బ్యాటర్ రిషబ్ పంత్ టెస్టు క్రికెట్ చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించాడు. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ చరిత్రలో భారత్ తరఫున అత్యధిక పరుగులు సాధించిన బ్యాటర్‌గా రికార్డులకెక్కాడు. శ్రీలంకతో గాలే ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్ రెండో ఇన్నింగ్స్‌లో అద్భుత అర్ధ శతకంతో చెలరేగిన 28 ఏళ్ల ఢిల్లీ లెఫ్ట్ హ్యాండర్.. తన అద్భుత ప్రదర్శనతో సహచర ఆటగాడు శుభ్‌మన్ గిల్‌ను అధిగమించి అగ్రస్థానానికి చేరుకున్నాడు. ఈ మ్యాచ్‌లో శుభ్‌మన్ గిల్ రెండు ఇన్నింగ్స్‌లలోనూ (16, 8 పరుగులు) పెద్దగా రాణించలేకపోయాడు. గిల్ ఖాతాలో 41 డబ్ల్యూటీసీ టెస్టుల్లో కలిపి 2,867 పరుగులు ఉన్నాయి. మరోవైపు రిషబ్ పంత్ 41 డబ్ల్యూటీసీ మ్యాచ్‌ల్లోని 73 ఇన్నింగ్స్‌లలో కలిపి మొత్తం 2,885 పరుగులు సాధించి అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. గాలే టెస్ట్ మొదటి ఇన్నింగ్స్‌లో 62 బంతుల్లో 39 పరుగులు చేసిన పంత్, మంగళవారం (ఆగస్టు 18) జరిగిన రెండో ఇన్నింగ్స్‌లో ఐదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి కేవలం 69 బంతుల్లోనే 66 పరుగులతో మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. ప్రస్తుతం డబ్ల్యూటీసీలో భారత్ తరఫున అత్యధిక పరుగులు చేసిన వారి జాబితాలో పంత్, గిల్ తర్వాత రోహిత్ శర్మ, రవీంద్ర జడేజా, విరాట్ కోహ్లీ వరుసగా నిలిచారు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ చరిత్రలో ఓవరాల్‌గా అత్యధిక పరుగులు చేసిన ప్రపంచ రికార్డు ఇంగ్లాండ్ టెస్ట్ కెప్టెన్ జో రూట్ పేరిట ఉంది. రూట్ ఇప్పటివరకు 77 డబ్ల్యూటీసీ మ్యాచ్‌ల్లో 6,651 పరుగులు సాధించాడు. లీడ్స్‌లోని హెడ్డింగ్లే వేదికగా బుధవారం (ఆగస్టు 19) నుంచి పాకిస్థాన్‌తో ప్రారంభం కానున్న మూడు టెస్టుల సిరీస్‌లో డబ్ల్యూటీసీలో 7,000 పరుగుల మైలురాయిని అందుకున్న ప్రపంచంలోనే తొలి బ్యాటర్‌గా నిలవాలని రూట్ పట్టుదలతో ఉన్నాడు. ఇక ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ 4,679 పరుగులతో ఈ జాబితాలో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. డబ్ల్యూటీసీ టాప్ స్కోరర్‌గా నిలవడమే కాకుండా, టెస్టు క్రికెట్‌లో రిషబ్ పంత్ మరో అరుదైన ప్రపంచ రికార్డును నెలకొల్పాడు. టెస్టు ఫార్మాట్‌లో 100 సిక్సర్లు బాదిన తొలి భారతీయ క్రికెటర్‌గా, ప్రపంచవ్యాప్తంగా నాల్గవ ఆటగాడిగా పంత్ చరిత్ర సృష్టించాడు. పంత్ కేవలం 51 టెస్టుల్లోనే ఈ 100 సిక్సర్ల మైలురాయిని అత్యంత వేగంగా చేరుకుని సరికొత్త రికార్డు నమోదు చేశాడు. టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే అత్యంత వేగంగా 100 సిక్సర్లు కొట్టిన బ్యాటర్‌గా పంత్ ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. ప్రస్తుతం పంత్ ఆస్ట్రేలియా దిగ్గజం ఆడమ్ గిల్‌క్రిస్ట్ సరసన నిలిచాడు. రాబోయే రెండో టెస్టులో న్యూజిలాండ్ మాజీ సారథి బ్రెండన్ మెకల్లమ్‌ను అధిగమించే సువర్ణావకాశం పంత్‌కు ఉంది. పంత్ కేవలం 51 టెస్టుల్లోనే ఈ 100 సిక్సర్ల మైలురాయిని అత్యంత వేగంగా చేరుకుని సరికొత్త రికార్డు నమోదు చేశాడు. టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే అత్యంత వేగంగా 100 సిక్సర్లు కొట్టిన బ్యాటర్‌గా పంత్ ప్రపంచ రికార్డు నెలకొల్పాడు.



# సమ్మర్‌లో ఏసీ, కూలర్ లేకుండానే ఇంటిని కూల్‌గా ఉంచే చిట్కాలు!

భానుడి భగభగలు మొదలైతే చాలు ఏసీ బిల్లులు, ఎండ వేడి మనల్ని భయపెడుతుంటాయి. అయితే ఎండాకాలంలో భానుడి భగభగలకు ఏసీ, కూలర్లు మాత్రమే సమాధానం కాదు. సహజ సిద్ధమైన పద్ధతులతో సైతం ఇంటిని చల్లగా మార్చుకోవచ్చు. పర్యావరణహితమైన పద్ధతులు ఉష్ణోగ్రతను తగ్గించడమే కాకుండా అటు ఆరోగ్యానికి ఇటు విద్యుత్ ఆదాకు దోహదపడతాయి. ఇంకెందుకాలస్యం ఈ వేసవిలో శాస్త్రీయ, సహజమైన పద్ధతులతో కరెంట్ బిల్ ఆదా చేయడమే కాకుండా ఇంటిని ఎలా ఆహ్లాదకరంగా మార్చుకోవచ్చో తెలుసుకుందాం..వేసవి కాలం ప్రారంభమైంది. ఇప్పుడు ఎండలు మండిపోతున్నాయి. ఏప్రిల్ నాటికి ఎండలు ఇంకా పెరిగే అవకాశం ఉంది. అయితే వేసవి కాలం వస్తుందంటే చాలు ఏసీలు, కూలర్ల వైపు చూస్తాం. కొత్తవి కొనడానికి, పాతవి శుభ్రం చేసి రిపేర్లు ఉంటే చేయించడానికి సిద్ధమవుతాం. మరోవైపు ఎండాకాలం వస్తుందంటే చాలు ఏసీలు, కూలర్ల ధరలు ధరలు పెరుగుతున్నట్లు అర్థమవుతోంది. చచ్చీచెడి ఏసీ లేదా కూలర్ కొన్నా కరెంట్ బిల్ చూస్తే భయమేసిపోతుంది. ఈ క్రమంలో వేసవి తాపం నుంచి తప్పించుకోవడానికి ఏసీ, కూలర్ మాత్రమే మార్గం కాదు. పూర్వకాలం నుంచి మన పెద్దలు పాటించిన సహజ పద్ధతులు, ఆధునిక ఇంటీరియర్ చిట్కాలు కలిపి పాటిస్తే ఏసీ, కూలర్ లేకుండా లేదా తక్కువ వినియోగంతోనే ఇల్లు చల్లదనంగా ఉంటుంది. మరి ఆ పద్ధతులు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**ఉదయం 9 నుంచి కిటికీలు మూసి ఉంచాలి**

ఏసీలు, కూలర్లు లేకుండా ఇంటిని చల్లగా ఉంచడంలో కిటీకీల నిర్వహణ అనేది చాలా కీలకమైన, శాస్త్రీయమైన అంశం. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కిటికీలు మూసి ఉంచాలి. ఈ సమయంలో గాల్లో వేడి ఎక్కువగా ఉండటం వల్ల కిటికీలు తెరిచి ఉంచితే ఆ వేడి గాలి ఇంట్లోకి వచ్చి ఇల్లంతా వేడిగా ఉంటుంది. సాయంత్రం 6 గంటల తర్వాత కిటికీలు తెరిచి ఉంచితే రాత్రంతా చల్లని గాలి ఇంటి లోపల సర్క్యులేట్ అవుతుంది. అలాగే కిటికీల బయట వైపు వెదురు లేదా తాటి ఆకుల తడకలు లేదా వట్టివేళ్ల తడకలు కట్టడం వల్ల మధ్యాహ్నం ఎండ నేరుగా కిటికీ అద్దాలపై పడకుండా అడ్డుకుంటాయి. అలాగే కిటికీల దగ్గర మొక్కలు పెంచడం వల్ల ఎండ వేడి లోపలికి రాకుండా అడ్డుకుంటాయి.

**తెల్లటి లేదా లేత రంగు కర్టెన్లు వాడాలి**

వేసవిలో ఇంటిని చల్లగా ఉంచడంలో కర్టెన్లు కీలక పాత్ర పోషిస్తాయి. ముఖ్యంగా కీటికీల దగ్గర తెల్లటి లేదా లేత రంగు కర్టెన్లు ఉండేలా చూసుకోవాలి. ముదురు రంగు కర్టెన్లు ఉంటే అవి సూర్యరశ్మిని పీల్చుకోవడం వల్ల ఆ గాలి ఇంట్లోకి వేడిగా వస్తుంది. అదే లేత రంగు లేదా తెలుగు కర్టెన్లు సూర్యరశ్మిని గ్రహించవు. దీంతో వేడిగాలి ఇంట్లోకి రాదు. అంతే కాకుండా ముదురు రంగులు ఇంటిని చీకటిగా మార్చుతాయి.



# టేస్టీ టేస్టీ చికెన్ షమీ కబాబ్

నాన్ వెజ్ స్టార్టర్స్ లో చికెన్ షమీ కబాబ్ చాలా ఫేమస్. చికెన్ మరియు ఇతర స్పైసెస్ తో పాటు దీనిని తయారు చేస్తారు. ఒకవేళ కనుక మీరు శాకాహారులైతే మీరు చికెన్ కి బదులుగా అరటికాయని వేసుకొని చేసుకోవచ్చు. అది కూడా చాలా రుచిగా ఉంటుంది. అయితే మరి ఇప్పుడు చికెన్ షమీ కబాబ్ ని ఎలా తయారు చేసుకోవాలి, దానికి కావలసిన పదార్థాలు ఏమిటి అనేది తెలుసుకుందాం. ఒక కుక్కర్ తీసుకొని అందులో చికెన్ వేసి దానిలో చనా మసాలా, పచ్చి మిరపకాయలు, తురిమిన కొబ్బరి, ఉప్పు, ధనియాల పొడి, కారం, గరం మసాలా వేసి కొద్దిగా నీళ్ళు పోసి మూడు నుండి నాలుగు విజిల్స్ వచ్చే వరకూ ఉడికించుకోవాలి చికెన్ ఉడికిన తర్వాత చల్లారనివ్వాలి. ఇప్పుడు ఈ పదార్థాలన్నింటిని ఒక జార్లో వేసి అందులో గుడ్డు కూడా వేసుకుని మెత్తటి పేస్టులాగా చేసుకోవాలి. చిన్న చిన్న టిక్కీస్ లాగ వీటిని తయారు చేసుకుని పక్కన ఉంచుకోవాలి. ఇప్పుడు ఒక పాన్ తీసుకొని అందులో నూనె వేసి నూనె బాగా వేడెక్కిన తర్వాత వీటిని గోల్డెన్ బ్రౌన్ కలర్ లో వేయించుకోవాలి. అంతే ఎంతో ఈజీగా చికెన్ షమీ కబాబ్స్ ని మనం తయారు చేసుకోవచ్చు. ఈ రెసిపీ తింటే ఎవరైనా ఫిదా అయిపోతారు.






# కిడ్నీల్లో రాళ్లు ఉన్నాయో లక్షణాలు ఏంటో తెలుసుకోండి

కిడ్నీలో రాళ్ల సమస్య నేడు చిన్నా పెద్దా తేడా లేకుండా ప్రతి ఒక్కరినీ వేధిస్తోంది. ఆహారపు అలవాట్లు, నీరు తక్కువగా తాగడం వల్ల ఈ సమస్య తీవ్రమవుతోంది. అయితే దీనిని ప్రారంభ దశలోనే గుర్తించడం ఎలా? భరించలేని నొప్పితో పాటు శరీరం ఇచ్చే ఇతర హెచ్చరిక సంకేతాలు ఏంటి? ఈ విషయాలపై డాక్టర్ విష్ణుభోట్ల శశాంక, సీనియర్ కన్సల్టెంట్ యూరాలజీ, సిటిజన్స్ స్పెషాలిటీ హాస్పిటల్ పూర్తి వివరాలు అందించారు. నేటి ఆధునిక జీవనశైలిలో ఆహారపు అలవాట్లు మన ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా తక్కువగా నీరు తాగడం, అధికంగా ఉప్పు ఉన్న పదార్థాలు తీసుకోవడం వల్ల కిడ్నీ సంబంధిత సమస్యలు విపరీతంగా పెరుగుతున్నాయి. వీటిలో కిడ్నీలో రాళ్లు సమస్య అత్యంత ప్రధానమైనది. అయితే ఈ సమస్య తీవ్రం కాకముందే మన శరీరం కొన్ని హెచ్చరిక సంకేతాలను ఇస్తుంది. ప్రముఖ డాక్టర్ విష్ణుభోట్ల శశాంక, సీనియర్ కన్సల్టెంట్ యూరాలజీ, సిటిజన్స్ స్పెషాలిటీ హాస్పిటల్ పూర్తి వివరాలు అందించారు. కిడ్నీలో రాళ్లను ప్రాథమిక దశలోనే ఎలా గుర్తించాలో తెలిపారు. ఆ వివరాలు ఇప్పుడు చూద్దాం. డాక్టర్ ఏం చెప్పారు? " కిడ్నీలో రాళ్లు సాధారణంగా 30 నుంచి 50 ఏళ్ల మధ్య వయసు ఉన్నవారిలో ఇవి ఎక్కువగా కనిపిస్తాయి. అయితే, మారుతున్న జీవనశైలి వల్ల ప్రస్తుతం యువతలో కూడా ఈ సమస్య పెరుగుతుంది. గతంలో పురుషుల్లో ఇవి ఎక్కువగా కనిపించేవి. కానీ ఇటీవల కాలంలో మహిళల్లో కూడా ఈ సమస్య పెరగడం వల్ల ఆ వ్యత్యాసం తగ్గుతుంది. పిల్లల్లో ఇవి తక్కువగా ఉన్నప్పటికీ.. జన్యుపరమైన కారణాలు, జీవక్రియ లోపాలు, డీహైడ్రేషన్ అంటే నీరు తక్కువ తాగడం వల్ల వచ్చే అవకాశం ఉంది."తెలిపారు. నొప్పి తీవ్రత రాళ్ల పరిమాణంపై కాకుండా, అవి కిడ్నీలో ఎక్కడ ఉన్నాయి, కదులుతున్నాయా అనే దానిపై ఆధారపడి ఉంటుంది.

# నోరూరించే రెస్టారెంట్ స్టైల్ దమ్ వెజ్ బిర్యానీ,



చాలా మందికి ఇంట్లో రెస్టారెంట్ స్టైల్ వెజ్ దమ్ బిర్యానీ చేసుకోవాల్సిన ఉంటుంది. అయితే, వెజ్ పలావ్‌లాగా మారిపోతుంటుంది. దీంతో, నిరాశ చెందుతారు. అయితే, ఇలాంటి వారి కోసం మాస్టర్ చెఫ్ పంకజ్ బధోరియా కొన్ని చిట్కాలు చెప్పారు. ఈ చిట్కాలు ఫాలో అయితే రెస్టారెంట్ వెజ్ దమ్ బిర్యానీని ఇంట్లోనే చేసుకోవచ్చు. ఏదైనా వేడుకలు లేదా పండగల సమయంలో నోరూరించే బిర్యానీని తినడం చాలా మందికి ఎంతో ఇష్టం. చాలా మంది రెస్టారెంట్ స్టైల్ బిర్యానీని తినాలని ఉత్సాహపడుతుంటారు. అయితే, ఇంట్లో ఆ స్టైల్‌లో బిర్యానీ చేయడం కష్టం. చేసినా ఒక్కోసారి ఫెయిల్ అవుతూ ఉంటుంది. ఇంట్లో ఆ స్టైల్ బిర్యానీ చేస్తే చివరికి పలావ్ అవుతుంది. మీరు ఇంట్లో రెస్టారెంట్ స్టైల్ వెజ్ దమ్ బిర్యానీని పదే పదే తయారు చేయడంలో విఫలమవుతుంటే, మాస్టర్ చెఫ్ పంకజ్ బదోరియా చిట్కాలు మీకు ఉపయోగపడుతుంటాయి. ఇటీవల మాస్టర్ చెఫ్ తన యూట్యూబ్ ఛానెల్‌లో పర్ఫెక్ట్ వెజిటేరియన్ దమ్ బిర్యానీ తయారీకి సంబంధించిన పూర్తి గైడ్‌ను షేర్ చేశారు. ఈ ఒక్క వీడియోతో మీరు అన్ని రకాల బిర్యానీలను తయారు చేయడంలో నిపుణుడిగా మారవచ్చని చెఫ్ పేర్కొన్నారు. బిర్యానీ తయారీకి ప్రాథమిక నియమాలు.. అవి నాన్ వెజ్ లేదా శాఖాహారమైనా ఒకటే. ఇంట్లోనే రెస్టారెంట్ స్టైల్ వెజ్ దమ్ బిర్యానీ ఎలా తయారు చేసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం.

# కరివేపాకు , కొత్తిమీర, పుదీనా, తాజాగా

రకరకాల ఆకుకూరల్ని మనం మార్కెట్ నుంచి తీసుకువస్తుంటాం. అయితే, వీటిని స్టోర్ చేయడం కష్టంతో కూడుకున్న పని. వీటిని సరిగ్గా నిల్వ చేయకపోతే రెండు, మూడు రోజులకే పాడైపోతుంటాయి. అయితే, ఇప్పుడు చెప్పే ఓ సింపుల్ చిట్కా ట్రై చేస్తే ఆకుకూరల్ని ఎక్కువ కాలం తాజాగా ఉంచవచ్చు. ఇంతకీ ఆ చిట్కా ఏంటి, ఆకుకూరల్ని ఎలా స్టోర్ చేయాలో ఇప్పుడు చుద్దాం.

మన ఇళ్లల్లో ఆహారం అనేది ఒక ఎమోషన్. ఈ రోజుల్లో ఇంట్లోనే వండుకుని తినడానికి చాలా మంది ఆసక్తి చూపుతున్నారు. బయటి ఫుడ్‌పై ఎక్కువ ఇంట్రెస్ట్ చూపించడం లేదు. ఇక చాలా మంది ఆకుకూరల్ని తినడానికి ఆసక్తి చూపుతున్నారు. పాలకూర, తోటకూర, కొత్తిమీర, పుదీనా, కరివేపాకు లాంటి ఆకుకూరల్ని ఎక్కువగా వంటల్లోకి ఉపయోగిస్తుంటారు. ఆకుకూరలు తినడానికి రుచిగా ఉండటమే కాకుండా ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి.అయితే, వాటిని ఎక్కువ కాలం తాజాగా ఉంచడం చాలా కష్టం. మార్కెట్ నుంచి తీసుకువచ్చిన కొన్ని రోజుల్లోనే ఆకుకూరలు వాడిపోవడం లేదా కుళ్లిపోవడం జరుగుతుంది. లేదంటే ఆకులు పసుపు రంగులోకి మారడం లేదా దుర్వాసన రావడం ప్రారంభిస్తాయి. దీనివల్ల చాలా మంది వాటిని పారేస్తుంటారు. సరిగ్గా నిల్వచేయకపోవడం, అధిక తేమ ఆకుకూరలు త్వరగా చెడిపోవడానికి ప్రధాన కారణాలు. సరిగ్గా నిల్వ చేస్తే ఈ ఆకుకూరలు చాలా రోజులు తాజాగా, పోషకాలతో నిండి ఉంటాయి. అలాంటి ఓ సింపుల్ చిట్కాను కంటెంట్ క్రియేటర్, హోస్ వైఫ్ శోభా తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేశారు. ఆ చిట్కా గురించి ఇప్పుడు తెలుసుకుందాం.



# 53 శాతం మంది భార్యాభర్తలు రాత్రిపూట వేర్వేరుగా నిద్రపోతున్నారట!



నిద్ర అనేది కేవలం విశ్రాంతి మాత్రమే కాదు.. శారీరక, మానసిక ఆరోగ్యానికి పునాది అనే విషయం మనందరికీ తెలిసిన విషయమే. అయితే మారుతున్న పరిస్థితుల్లో చాలా మంది నిద్రలేమితో బాధపడుతుంటారనే విషయంలో సందేహం లేదు. ఈ నేపథ్యంలో నాణ్యమైన నిద్ర కోసం స్లీప్ డైవర్స్ అనే కొత్త ట్రెండ్ మొదలైంది. ఇది భార్యాభర్తల మధ్య బంధాన్ని విడదీయడానికి కాకుండా నిద్రలేమి వల్ల కలిగే చిరాకును తగ్గించి బంధాలను, అనుబంధాలను బలోపేతం చేయడం కోసమే. ఇటీవల ప్రపంచవ్యాప్తంగా స్లీప్ డైవర్స్ (ాశ్రీవవజూ ణఱఙశీతీషవ) అనే కొత్త రిలేషన్‌షిప్ ట్రెండ్ గురించి బాగా చర్చ జరుగుతోంది. ఇక్కడ ఆసక్తికరమైన విషయం ఏమిటంటే ఈ సరికొత్త కొత్త రిలేషన్‌షిప్ ట్రెండ్‌లో భారతదేశం ముందంజలో ఉందని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. తాజా సర్వేల ప్రకారం మనదేశంలోని దంపతుల్లో సగానికి పైగా అంటే సుమారు 53 శాతం మంది వేర్వేరుగా నిద్రపోతున్నారని, మిగిలిన 43 శాతం మంది దంపతులు మాత్రమే ఒకే బెడ్‌పై నిద్రపోతున్నారని నివేదికలు పేర్కొంటున్నాయి. అయితే దీనికి అనేక కారణాలు ఉన్నాయని కూడా నిపుణులు తెలియజేస్తున్నారు. ఈ నేపథ్యంలో స్లీప్ డైవర్స్ అంటే ఏమిటి? దీనికి కారణాలు ఏంటి? ఉపయోగాలు ఏంటి? వంటి విషయాలను తెలుసుకుందాం..

**స్లీప్ డైవర్స్‌కి కారణాలు అనేకం**

తాజా అధ్యయనాల ప్రకారం స్లీప్ డైవర్స్‌కి అనేక కారణాలు ఉన్నాయి. వాటిలో ప్రధానమైనవి గురక, నిద్రలో కదలడం, వేర్వేరు స్లీపింగ్ టైమ్స్, ఉద్యోగ ఒత్తిడి, జీవనశైలిలో మార్పులు, దీర్ఘకాలిక నిద్రలేమి సమస్య, స్క్రీన్ వినియోగం, ఉదయం త్వరగా లేవాల్సి రావడం వంటి కారణాల వల్ల వేర్వేరుగా నిద్రపోవడానికి ప్రాధన్యమిస్తున్నారని తెలుస్తోంది. అయితే ఈ స్లీప్ డైవర్స్ అనే పదం వినగానే భయపెట్టేలా అనిపించినా దీని అర్థం మాత్రం వైవాహిక బంధం చెడిపోవడం కాదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

**క్వాలిటీ నిద్ర కోసమే**

మంచి నాణ్యమైన నిద్ర కోసం ఉద్దేశపూర్వకంగానే వేర్వేరు బెడ్‌రూమ్స్‌లో నిద్రపోతారు ఇది శాశ్వతం కాదు. కొందరు వర్క్ డేస్‌లో వేరు వేరుగా నిద్రపోయినా వీకెండ్స్‌లో మాత్రం కలిసి నిద్రపోతారని ఆరోగ్యానికి నిద్ర ఎంత ముఖ్యమో అవగాహన పెరుగుతున్న కొద్దీ ఈ స్లీప్ డైవర్స్ విధానం సాధారణం అయిపోయిందని నిపుణులు చెబుతున్నారు.

**స్లీప్ డైవర్స్ వల్ల ఉపయోగాలు**

నిపుణులు అభిప్రాయం ప్రకారం స్లీప్ డైవర్స్ వల్ల మెరుగైన ఆరోగ్యం సొంతమవుతుంది. మంచిగా నిద్రపోతే గుండె జబ్బులు, రక్తపోటు, ఊబకాయం, మానసిక ఒత్తిడి వంటి సమస్యలు తగ్గుతాయి. అంతే కాకుండా నిద్ర సరిగా లేకపోవడం వల్ల మరుసటి రోజు చిరాకుగా ఉండటం, ఆ చిరాకును ఆఫీసులో, భాగస్వామిపై పదర్శించడం, పని దృష్టిపెట్టలేకపోవడం వంటివి కలిగే అవకాశం ఉంటుంది. కాబట్టి విడిగా పడికోవడం వల్ల ప్రశాంతంగా నిద్రపోవచ్చు. అనారోగ్య సమస్యల నుంచి కూడా తప్పించుకోవచ్చు.

**నిద్రతో పాటు అనుబంధాలు కూడా ముఖ్యబిమే**

ఈ స్లీప్ డైవర్స్ మంచిదే అయినప్పటికీ ఈ విధానం అందరికీ సరిపోదని కూడా నిపుణులు సూచిస్తున్నారు. వేర్వేరుగా నిద్రపోవడం వల్ల తెలియకుండానే కొందరిలో ఒంటరితనం పెరుగుతుందని హెచ్చరిస్తున్నారు. మరికొందరిలో భావోద్వేగ సమస్యలు వచ్చే అవకాశం ఉందట. పడుకునే సమయంలో కౌగిలించుకోవడం, మాట్లాడుకోవడం వంటి విషయాలు దంపతుల మధ్య అనుబంధాన్ని పెంచుతాయి. కాబట్టి స్లీప్ డైవర్స్ పెరుగుతున్న ట్రెండ్ అయినప్పటికీ చివరికి నాణ్యమైన నిద్రతో పాటు ఆరోగ్యకరమైన బంధాలు కూడా ముఖ్యమనే విషయాన్ని గుర్తుంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. స్లీప్ డైవర్స్ అనేది అందరికీ అవసరం కాకపోవచ్చు. అయితే నిద్రలేమి సమస్య వల్ల అనారోగ్య సమస్యలు రావడం, వైవాహిక బంధంలో చిరాకులు కలుగుతుంటే ఈ అంశంపై భాగస్వామితో చర్చించి నిర్ణయం తీసుకోవచ్చు. ఇది ఒకరికొకరు దూరమవ్వడం కాదు.. ఆరోగ్యం, తాత్కాలికంగా పాటించే చిన్న ప్రక్రియ మాత్రమే.



# సెప్టెంబర్ 7 నుంచి హైదరాబాద్‌లో

మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు బాబీ కొల్లి కాంబినేషన్‌లో మోస్ట్ అవైటెడ్ మూవీ కాకా. వెంకట్ కే నారాయణ కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. సెప్టెంబర్ 7 నుంచి హైదరాబాద్‌లో 'కాకా' నెక్స్ట్ భారీ షెడ్యూల్ ప్రారంభం కానుంది. ఈ లెన్తీ షెడ్యూల్‌లో కీలకమైన సన్నివేశాలు చిత్రీకరించనున్నారు. ఈ చిత్రంలో అనస్వర రాజన్ కీలక పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమాకు థమన్ ఎస్. సంగీతం అందిస్తున్నారు. 2027 జనవరి 13న సంక్రాంతి సందర్భంగా ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

# ఎపిక్ చిత్రం గొప్ప విజయం సాధించాలి: రష్మిక




ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య జంటగా డెబ్యూ డైరెక్టర్ ఆదిత్య హాసన్ దర్శకత్వం వహిస్తున్న 'ఎపిక్ -- ఫస్ట్ సెమిస్టర్' చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. ఈ సినిమాని సెప్టెంబర్ 11న రిలీజ్ చేయబోతోన్నారు. ఈ క్రమంలో ట్రైలర్‌ను విడుదల చేశారు. 'నా పేరు ఆనంద్.. సారీ సారీ.. ఆదిత్య.. నాకు డైరెక్టర్ అవ్వాలని ఉంది.. సినిమాలో ఓ మ్యాజిక్ ఉంది.. ఓ మంచి సినిమా, మన సినిమా తీయాలని ఉంది' అంటూ సాగే ఈ ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకునేలా ఉంది. ఆ తర్వాత విదేశాలకు హీరో వెళ్లడం, అక్కడ జరిగే సన్నివేశాలు యూత్‌ని కట్టి పడేసేలా ఉన్నాయి. హీరో, హీరోయిన్ల సన్నివేశాలు, లవ్ ట్రాక్ ఇవన్నీ కూడా రీఫ్రెషింగ్‌గా కనిపిస్తున్నాయి. ఇక ఈ ట్రైలర్‌లో కళ్యాణ్ శంకర్ కనిపించిన సీన్, ఆయన చెప్పిన డైలాగ్ యూత్‌కి బాగా కనెక్ట్ అయ్యేలా ఉంది.ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కి నేషనల్ క్రష్ రష్మిక మందన్నా, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ శివ నిర్వాణ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో..

రష్మిక మందన్నా మాట్లాడుతూ .. "ఎపిక్' ట్రైలర్ నాకు నచ్చింది. ఆనంద్ ఎప్పుడూ సినిమా గురించే ఆలోచిస్తుంటాడు. సినిమా కోసమే కష్టపడుతుంటాడు. కడలి పాత్ర గొప్పగా ఉంటుందని చెప్పారు. ఈ చిత్రంతో వైష్ణవికి గొప్ప పేరు వస్తుంది. ఆదిత్యను చూస్తే గర్వంగా అనిపిస్తుంటుంది. '90స్' తర్వాత ఆయనపై బాధ్యత పెరిగిపోయింది. హేషమ్ గారి మ్యూజిక్ ఎప్పుడూ గొప్పగానే ఉంటుంది. శివాజీ గారిని ఇక్కడ చూడటం, కలవడం ఆనందంగా ఉంది. సెప్టెంబర్ 11న 'ఎపిక్' రాబోతోంది. సెప్టెంబర్ 10న ప్రీమియర్లు వేస్తున్నారు. టీంతో కలిసి నేను సినిమాని చూస్తాను. 'ఎపిక్' చిత్రం గొప్ప విజయం సాధించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

ఆనంద్ దేవరకొండ మాట్లాడుతూ'ఎపిక్' అనే టైటిల్ పెట్టడానికి కారణం ఉంది. మన జీవితంలో ఎన్నో ఎపిక్ మూమెంట్స్ ఉంటాయి. మనం బాధల్లో ఉంటే భాగస్వామి వచ్చి పట్టుకున్నా, నుదుటి మీద ముద్దు పెట్టుకున్నా ఎపిక్ మూమెంట్ అవుతుంది. ట్రైలర్ అందరికీ నచ్చే ఉంటుందని భావిస్తున్నాను అన్నారు.వైష్ణవి చైతన్య మాట్లాడుతూలి .. 'మా 'ఎపిక్' కోసం వచ్చిన రష్మిక గారికి, శివ నిర్వాణ గారికి థాంక్స్. సితార బ్యానర్‌లో నేను సినిమాలు చేస్తూనే వస్తున్నాను. ఇప్పుడు ఈ బ్యానర్‌లో 'ఎపిక్'ని చేయడం ఆనందంగా ఉంది. ముమ్ముందు మరిన్ని మంచి చిత్రాల్ని చేయాలని కోరుకుంటున్నాను అన్నారు.ఆదిత్య హాసన్ మాట్లాడుతూలి .. "ఎపిక్' ట్రైలర్ చూసి అందరికీ కల్చరల్ షాక్ కలిగే ఉంటుంది. 90స్ వరల్డ్ నుంచి వస్తున్నా కూడా కొంత షాకింగ్‌గా ఉంటుంది. ఇది కేవలం అట్రాక్షన్ కోసం చేసింది కాదు. ఇందులో మంచి ఎమోషనల్ డెప్త్ ఉంటుంది. ఆ విషయం సినిమా చూసిన తర్వాత అందరికీ అర్థం అవుతుంది. అందరికీ 'ఎపిక్' సినిమా నచ్చుతుంది అన్నారు.

# ప్రోగ్రెసివ్ ప్యానెల్ మేనిఫెస్టో విడుదల

తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ఎలక్షన్స్ ఈ నెల 6న జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ప్రోగ్రెసివ్ ప్యానెల్ తమ మేనిఫెస్టోను ప్రకటిస్తూ ప్రెస్ మీట్ నిర్వహించింది. ఈ సందర్భంగా ప్యానెల్ సభ్యులు తమ మేనిఫెస్టోలోని ముఖ్య అంశాలను వివరించారు.

నిర్మాత కేఎల్ దామోదర ప్రసాద్ మాట్లాడుతూ ఎలక్షన్స్‌లో రెండు వర్గాలు ఉండటం మామూలే. ఇక్కడ అందరం సభ్యులమే. అవసరంలో ఉన్న నిర్మాతలకు వైద్య సహాయం, అత్యవసర సహాయం అందించడంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నాం. ప్రతి అర్హత కలిగిన సభ్యుడికి రూ.5 లక్షల క్యాష్‌లెస్ వైద్య సదుపాయం కల్పించేలా ఒక సిస్టమ్ క్రియేట్ చేస్తాం. గతంలో ఈ విషయంలో కొంత పారదర్శకత లోపించింది. ఈసారి క్యాష్‌లెస్ కార్డుతో ఒక సిస్టమ్ ఏర్పాటు చేసి, ఆ కార్డును ఉపయోగించుకునే విధంగా చేస్తాం.

అలాగే అత్యవసర పరిస్థితుల్లో ఉన్న నిర్మాతల కోసం రూ.50 లక్షల ఎమర్జెన్సీ ఫండ్ ఏర్పాటు చేస్తాం. ఎవరికైనా అత్యవసర పరిస్థితి వచ్చినప్పుడు ఆ ఫండ్ ద్వారా వారికి సహాయం అందేలా చర్యలు తీసుకుంటాం. మనకు అన్యువల్ మెంబర్స్‌గా దాదాపు 300 మంది ఉన్నారు. వారందరికీ వన్‌టైమ్ మినిమం ఫీజు నిర్ణయించి, వారిని రెగ్యులర్ మెంబర్స్‌గా చేస్తాం. మహిళా భద్రతకు సంబంధించి ప్రొడక్షన్ హౌస్‌లలో పాటించాల్సిన నిబంధనలను అమలు చేసే బాధ్యతను కూడా తీసుకుంటాం అన్నారు.

నిర్మాత రవిశంకర్ మాట్లాడుతూ గత మూడు నెలలు సినిమాలు సూపర్ డూపర్ హిట్ అవుతున్నాయి. అద్భుతంగా ఆడుతున్నాయి. మరోసారి నిర్మాతలకు మంచి రోజులు వచ్చాయనే నమ్మకం వచ్చింది. ఇది ఇండస్ట్రీకి చాలా మంచి ప్రోత్సాహం. మా ప్యానెల్ నుంచి నిర్మాతలందరికీ ఒక సపోర్ట్ సిస్టమ్ ఉంటుంది. మేము నైజాంలో 18 సినిమాలు డిస్ట్రిబ్యూట్ చేశాము. అందులో చాలా సినిమాలు చిన్న సినిమాలే. రిలీజ్ చేసుకోలేని పరిస్థితిలో ఉన్న సినిమాలు దాదాపు వంద వరకు ఉన్నాయి. మేము చిన్న నిర్మాతల వైపు నిలబడతాం. సినిమాను రిలీజ్ చేసుకునే భరోసా మేము ఇప్పించగలం నిర్మాతలకు అవసరమైన సపోర్ట్ అందించడానికి మేము సిద్ధంగా ఉన్నాం" అని అన్నారు.




నిర్మాత అశోక్ కుమార్ మాట్లాడుతూ.. "ఎలక్షన్స్ విషయంలో కొందరు నన్ను అడ్డుకోవాలని చూశారు. నా నామినేషన్ విషయంలో కూడా అనేక పరిణామాలు జరిగాయి. చివరకు న్యాయపరంగా పోరాడాల్సివచ్చింది. పారదర్శకత, నిజాయితీ, నమ్మకం, సమానమైన హక్కులు ఉండాలనేది మా ఉద్దేశం. నిర్మాతల కౌన్సిల్ అందరిదీ. చిన్న నిర్మాత అయినా, పెద్ద నిర్మాత అయినా అందరికీ సమానమైన గౌరవం, హక్కులు ఉండాలి. అదే మా ప్రోగ్రెసివ్ ప్యానెల్ లక్ష్యం" అన్నారు. ఈ ప్రెస్ మీట్ లో ప్రోగ్రెసివ్ ప్యానెల్ నిర్మాతలు అందరూ పాల్గొన్నారు.



# మహిళా ప్రొడక్షన్ వర్కర్స్ యూనియన్‌లో అంతర్గత విభేదాలు

తెలుగు సినీ అండ్ టీవీ ప్రొడక్షన్ మహిళా వర్కర్స్ యూనియన్‌లో అంతర్గత విభేదాలు తీవ్రరూపం దాల్చాయి. యూనియన్ అధ్యక్షురాలు లలిత వ్యవహారశైలిపై పలువురు సభ్యులు తీవ్ర ఆరోపణలు చేశారు. యూనియన్ ఆర్థిక వ్యవహారాలపై లెక్కలు అడిగిన సభ్యులను అవమానిస్తున్నారని, బెదిరింపులకు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు. ఈ మేరకు బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన అనంతరం హైదరాబాద్‌లో అత్యవసరంగా మీడియా సమావేశం నిర్వహించి తమ వాదనను వెల్లడించారు. ప్రొడక్షన్ యూనియన్ సభ్యులు రేణుక, శైలజ, భారతమ్మ, ఆదిలక్ష్మి, అరుణ తదితరులు మాట్లాడుతూ అధ్యక్షురాలిపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఓట్లతో అధ్యక్షురాలిగా ఎన్నికైన తర్వాత తమ పట్ల గౌరవం లేకుండా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. సమావేశాల్లో, ఇతర సందర్భాల్లో ప్రశ్నించినప్పుడు మీడియా ముందే చెప్పలేని విధంగా అసభ్య పదజాలంతో దూషిస్తున్నారని పేర్కొన్నారు. యూనియన్‌లోని సభ్యులందరికీ సమాన గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత అధ్యక్షురాలిపై ఉందని, అయితే తమను కించపరిచేలా మాట్లాడటం బాధాకరంగా ఉందని అన్నారు. కారణం లేకుండా తనకు నచ్చని సభ్యులను అనవసరంగా సస్పెండ్ చేయడం ఎంతవరకు న్యాయం ? యూనియన్‌లో కమిటీతో కూర్చొని మాట్లాడిన తర్వాత తప్పు అయితే వారికి శిక్ష విధించవచ్చు. ప్రెసిడెంట్ ఇష్టానుసారంగా ఏకపక్షంగా సస్పెండ్ చేయడం ఎంతవరకు న్యాయం? అని ప్రశ్నించారు. యూనియన్ కి సంబంధించిన ప్రాపర్టీ ఏదైనా అడిగినప్పుడు దానికి సరైన సమాధానంగా మా ప్రెసిడెంట్ లెక్కలు చూపించాలని డిమాండ్ చేశారు. యూనియన్‌లో ఆర్థిక వ్యవహారాలపై పూర్తి పారదర్శకత ఉండాలని, గత పదేళ్లుగా జరిగిన ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన లెక్కలు, ఆదాయ-వ్యయ వివరాలు సభ్యులకు వెల్లడించాలని కోరారు. అధ్యక్షురాలు ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. కమిటీ ఆమోదం లేకుండానే ప్రశ్నించిన సభ్యులపై సస్పెన్షన్ చర్యలు తీసుకుంటున్నారని వారు పేర్కొన్నారు. తమను ప్రశ్నించినందుకు కొంతమంది ప్రొడక్షన్ మేనేజర్లు, ప్రొడక్షన్ చీఫ్‌లకు ఫోన్లు చేసి సంబంధిత సభ్యులకు పనులు ఇవ్వవద్దని ఒత్తిడి తెస్తున్నారని వారు ఆరోపించారు. యూనియన్‌లో నెలకొన్న వివాదాన్ని వెంటనే పరిష్కరించేందుకు తెలుగు ఫిలిం ఛాంబర్, ఫిలిం ఫెడరేషన్, చిత్ర పరిశ్రమకు చెందిన పెద్దలు జోక్యం చేసుకోవాలని సభ్యులు కోరారు.

# 'రాళ్లపాటి బ్రదర్స్ పిక్చర్స్' ప్రొడక్షన్ నెం.1 షూటింగ్ పూర్తి

రాళ్లపాటి బ్రదర్స్ పిక్చర్స్ పతాకంపై రూపొందుతున్న 'ప్రొడక్షన్ నంబర్ 1'. యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్లు, వినోదాత్మక చిత్రాలను ఆదరించడంలో తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ముందుంటారు. అదే బాటలో, అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీ, కామెడీ, రొమాంటిక్ ఎలిమెంట్స్‌తో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతోంది. రాళ్లపాటి చిన్న మస్తాన్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి ధీరావత్ భాస్కర్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ మొత్తాన్ని అత్యంత గ్రాండ్‌గా పూర్తి చేసుకున్న ఈ చిత్రం, ప్రస్తుతం తుది విడత పోస్ట్ ప్రొడక్షన్ పనులను వేగవంతంగా జరుపుకుంటోంది. ఈ సందర్భంగా త్వరలోనే గ్రాండ్ లెవెల్ లో సినిమా 'టైటిల్ లాంచ్' చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ కాలం కుర్రాళ్లు పెళ్లి విషయంలో తొందరపడి చేసిన ఒక చిన్న తప్పు ఎలాంటి విచిత్రమైన పరిణామాలకు దారితీసింది? దానివల్ల ఎదురైన సమస్యల నుంచి ఎలా బయటపడ్డారనే పాయింట్‌ను నవ్వుల పూదోటలా తెరకెక్కించారు దర్శకుడు. పూర్తి స్థాయి రొమాంటిక్ కామెడీ డ్రామాగా రూపొందిన ఈ చిత్రం థియేటర్లలో రెండు గంటల పాటు ప్రేక్షకులకు నాన్‌స్టాప్ ఎంటర్‌టైన్‌మెంట్‌ను, సరికొత్త అనుభూతిని అందించడం ఖాయం. ఈ చిత్రంలో నవీన్, మౌనిక, రేఖ, ఆశిష్, చేతన్, సన్నీ ముఖ్య పాత్రల్లో నటించారు. ప్రతీ ఒక్కరి పాత్ర చాలా డిఫరెంట్‌గా, నవ్వులు పూయించేలా ఉంటుంది. విజువల్స్, వినోదం మరియు యూత్ కూల్ ఎలిమెంట్స్ పుష్కలంగా ఉన్న ఈ సినిమా కచ్చితంగా బాక్సాఫీస్ వద్ద విజయం సాధిస్తుందని నిర్మాతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ



చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకుడు వినోద్ యాజమాన్య అద్భుతమైన స్వరాలను అందించారు. సినిమాలో మొత్తం నాలుగు పాటలు ఉండగా, ప్రతి పాట వినసొంపుగా, విజువల్‌గా కంటికి ఇంపుగా వచ్చాయి. ప్రమోషన్లలో ఈ పాటలు చార్ట్‌బస్టర్లుగా నిలుస్తాయని చిత్ర యూనిట్ పేర్కొంది.

CORPORATE OFFICE:SNEHALA MEDIA PUBLICATIONS LLP, PLOT NO. 267,HUDA SAI NAGAR COLONY, BESIDE COMMUNITY HALL, VANASTHALIPURAM, RR DIST, HYDERABAD 500070.TG. CELL. 9348313999/8885727777.

Edited, Printed, Published & Owned By GURRAM PAPI REDDY,# H.No.4-57, Thorrur Village, Abdullapurmet Mandal, Turkayamal Municipality, Ranga reddy District.501511. Telangana. Printedat:GARUDA PRINT- ERS,# H.No.2-86/1, PlotNo.23-SP, SyNo.417, Sagar Highway, Rangannaguda Village, Abdullapurmet Mandal, Turkayamjal Municipality, Ranga reddy District.501510.Telangana.Published at: # H.No.4-57, Thorrur Village,Abdullapurmet Mandal, TurkayamalMunicipality, Ranga reddy District. 501511. Telangana...www.arunaprabha.com..email.arunaprabhadaily@gmail.com, RNI NO. TELTEL/2023/89778, Cell No. 9700127889